Vol. VII
No· 1

12th March, 1975.
(Wednesday)
21 Phalgun, 1896 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Oral Answers to Questions. | .. | 1 |
| . No. 326 Postponed.) | | |
| Short Notice Questions and Answers. | .. | 26 |
| Matters under Rule 341: | | |
| re : Appointment of L.D.Cs. in the office of the Superintending Engineer (Operation) City Circle, Electricity Board, A.P. | .. | 36 |
| re : Suspension of Doctors at Kurnool. | .. | 40 |
| Calling Attention to Matters : | | |
| re : Shortage of cement in the State. | .. | 41 |
| re : need for increase of minimum wages for agricultural labourers. | .. | 43 |
| re : strike by Multiple Contractors' Workers Union of Mancherial Cement Factory. | .. | 44 |
| re: repairs to Fareed Market at Uppuguda carried out by the Hyderabad Municipal Corporation. | .. | 45 |

[ Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1977

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri R. Dasaratharama Reddy

**Deputy Speaker :** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Sri M. Yellappa
4. Dr. (Mrs.) Fathimunnisa Begum

**Secretary :** Sri G. Ramachandra Naidu.

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

CONTENTS—(Contd.)

Voting of Demands for grants for (1975-76): ... 47

Demand No. XXXIV - Agriculture.—Rs. 64,88,99,000

Demand No. XXXIX - Forests. — Rs. 7,91,08,000

Demand No. XXXIII - Co-operation — Rs. 10,10,14,000

Demand No. XXXVIII - Fisheries.—Rs. 2,02,57,000

Demand No. XXXVI-Animal Husbandry — Rs. 7,10,34,000

Demand No. XXXVII-Dairy Development — Rs. 1,42,71,000 —(Granted)

Demand No. XXI-Medical and Health Service—Rs. 41,51,41,600 —(Moved)

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Thirty-Fourth day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 12th March, 1975.

The House met at Three of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### House-Building Programmes of the Housing Board

321—

*5762 Q.—Sri M. Nagi Reddy (Gurajala) :—Will the Minister for Finance be pleased to state :

(a) whether the State Housing Board has sanctioned a scheme to take up house-building programmes at certain centres in the Staet at the cost of Rs. 6.15 crores;

(b) if so, the details of the scheme; and

(c) the centres where the said scheme will be implemented?

Finance Minister (Sri P. Ranga Reddy) :—(a) The Andhra Pradesh Housing Board has formulated housing programmes fos 1974-75 to be implemented at a cost of Rs. 600.40 lakhs.

(b) and (c) A statement showing the details of the programme is placed on the Table of the House.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

## STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

| Sl. No. | Name of the place were the scheme is to be executed. | Brief description of the scheme. | Estimated cost (Rs. in lakhs). | Expenditure likely to be incurred during 1974-75 Rs. in lakhs |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | HUDCO SCHEMES : | | | |
| (a) | Mukarrrmjahi Road. | Development of M. J. Road, construction of shops and flats financed by HUDCO. | 110-23 | 53-00 |
| (b) | Kukatpall. | Establishment of wood seasoning plant. | 10-60 | 10-00 |
| (c) | Santoshnagar S. R. Nagar and M. J. Road. | Construction of MIG, LIG and EWS houses at Santoshnagar, S. R. Nagar, along with commercial complex at M. J. Road. | 152-00 | 50-00 |
| (d) | Visakhapatnam Composite scheme. | Construction of LIG MIG EWS Houses along with commercial complex at Visakhapatnam. | 150-00 | 50-00 |
| (e) | Composite scheme in Rayalaseema Districts. | Construction of MIG, LIG and EWS Houses along with Commercial complex at Cuddapah and Kurnool. | 100-00 | 25-00 |
| (f) | Composite scheme in Telangana Districts. | Construction of LIG. MIG and EWS houses along with Commercial Complex at Warangal. | 100-00 | 25-00 |

| | | | |
|---|---|---|---|
| 2. Twin cities spill over works. | Completion of LIG, MIG and EWS houses already taken up in Saidabad Santoshnagar, Madannapet Gowlipura, Yakutputa, S R Nagar and P. S. Nagar etc., | 41-19 | 18-75 |
| 3. Twin cities(New Works.) | Construction of MIG LIC, EWS houses in different areas of the twin cities: | 400-00 | 100-00 |
| 4. District Schemes : | | | |
| (a) Telangana Districts. | Construction of MIG LIG and MWS houses in Karimnagar, Hyderabad, Nalgonda, Mahaboobnagar, Nizamabad, Sangareddi and Khammam Districts. | 40-00 | 30-00 |
| (b) Andhra Districts | Construction of MIG LIG and EWS houses in Ongole, Visakhapatnam. Nellore, Kurnool, Guntur, E. Godavari, W. Godavari, Krishna, Ananthapur, Cuddapah aad Chittoor Districts. | 82-70 | 53-70 |
| 5. PACKAGE SCHEMES (SPILL OVER) : | | | |
| (a) City. | Construction of LIG, MIG and EWS houses at Yousufguda. | 50 00 | 20-00 |
| (b) Visakhapatnam. | Construction of LIG, MIG and EWS houses at Maddilapalem Visakhapatnam | 23-00 | 13-00 |
| (c) Cuddapah | Consruction of LIG, MIG and EWS houses at Cuddapah | 10-00 | 4-50 |
| (d) Sangareddy | Construction of LIG. MIG and EWS houses at Sangareddy | 17-00 | 17-00 |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 6. | LAND ACQUISITION & DEVELOPMENT : | | | |
| (a) | Twin cities Land acquisition | Acquisition of land and development in Lingampally, Malakpet, Behlool khanguda, Ameerpet, Kandikal and Secunderbad. | | 60-00 |
| (b) | Twin cities land acquisition and development | | 137-35 | 30-00 |
| (c) | Districts Land acquisition, | Acquisition of land and devlopment in Warangal, Karimnagar Nalgonda, Mahboobnagar, Nizamabad, Hyderabad, Ongoie, Visakhapatnam, E Godavari, W Godavari Krishna, Ananthapur Cuddapah and Chitoor Districts· | | 60-00 |
| (d) | Districts land acquisition and Development. | | 60-00 | 10-00 |
| 7. | BOARD WORKS : | | | |
| (a) | Barkatpura spill over | Construction of shops and flats | 4-23 | 0-448 |
| (b) | In City at other places | Commercial complex and flats in twin cities | 50-00 | 10-00 |
| 8. | Cumulative-cum-Housing Deposit scheme : | | | |
| | Twin cities and districts | Cumulative-cum-housing scheme for Government servants in city and Districts, | 150-00 | 0-002 |
| | | Total | 1,688-30 | 600-40 |

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :-- ఇందులో ఈ సంవత్సరం ఎంత కేటాయించినారు ఎన్ని సంవత్సరాల పథకంగా యిది యున్నది ?

Sri P. Ranga Reddy :— I said that this Rs. 600.40 lakhs is for 1974-75

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు) :— హౌసింగ్ బోర్డ్ వారు ఎక్కడ బడితే అక్కడ స్థలాలు కొనుక్కొంటూ వచ్చారు, అక్విజిషన్ అయితేనేమి, ప్రైవేటు నెగోషియేషన్స్ అయితేనేమి. ఈ స్థలాలలో ఎప్పుడు యిళ్లు కట్టడం పూర్తి చేస్తారు ? దీనిని గురించి ప్లాన్ తయారు చేసుకొన్నారా ?

శ్రీ పి. రంగారెడ్డి :— ఉన్నది. It is subject to the availability of funds. 1974-75 లో తమకు అందజేసిన టేబిల్‌లోనే యున్నది. ఈ సంవత్సరానికి....

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—వారు మంత్రి అవుతూనే వారికి మనవి చేశాను. వీరు యాంబిషస్ ప్రోగ్రామ్ తయారు చేసుకొని, ఆ లాండ్ ఓనర్స్‌ను సంతృప్తి పెట్టడానికో ఎందుకో స్థలాలు కొనేశారు. ఆ స్థలాలను, రు. 6 కోట్ల 15 లక్షలతో, యిళ్లతో భర్తి చేయాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది ? వివరంగా చెప్పండి.

శ్రీ పి. రంగారెడ్డి :— కొని రెడీగా పెట్టుకొన్నంత మాత్రాన యాంబిషస్‌గా లేదనుకొంటాము. తీసుకోవాలి, ఎక్వయిర్ చేయాలి అని నోటిఫై చేసినది యాంబిషస్‌గా ఉంటే ఉండవచ్చు We get funds from HUDCO, L I C and sometimes from some banks, Subject to the avilability of funds, we will be drawing up the programme' Therefore it will be difficult for me to say by what particular date, we will be able to complete the houses on all the sites that are at the disposal of the Housing Board Even now while the plans are for Rs. 1688 30 lakhs, this year, we have taken Rs. 600.40 lakhs. The remaining is there. It all depends upon the funds that are at the disposal of the Housing Board for the completion of the houses on various sites.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఫండ్స్ పొజిషన్ తెలియకుండా యిళ్ళ స్థలాలు ఎందుకు కొనిపెట్టారు. ఫండ్స్ పొజిషన్‌ను బట్టి యిళ్లు కట్టలేదన్నప్పుడు ఫండ్స్ పరిస్థితిని బట్టి స్థలాలు సేకరించాలి గదా ? ఎందుకు ఎగాదిగా సేకరించి ఉన్నారు. వారి దగ్గర యిన్‌ఫర్మేషన్ లేకపోతే మళ్లీ యిన్‌ఫర్మేషన్ యివ్వమనండి.

శ్రీ పి. రంగారెడ్డి ;—ఒకప్పుడు ఆలస్యం చేయడంవల్ల కాస్ట్ పెరిగిపోతుంది. పెద్ద ప్లాట్ ఉంటే ఒక పోర్షన్‌లో కొంతమంది చేరడం జరుగుతుంది. అక్కడ సరైన లే అవుట్ వేయడం యిదంతా యిబ్బంది అవుతుంది. దానివల్ల ఒక్కొప్పుడు ఎక్వయిర్ చేయాలని ఉంటుంది. యాక్చుయల్‌గా ఎన్ని సైట్స్ ఎక్వయిర్ చేసి యింకా మొదలు పెట్టకుండా యున్నది అనే సమాచారం కావాలంటే ప్రత్యేకంగా అందజేస్తాను. ఇప్పుడు ఆ సమాచారం లేదు.

(శ్రీ) సి. వి. కె. రావు (కాకినాడ) :— ఇక్కడ యిచ్చిన నోట్ ప్రకారం హూడ్కొ స్కీమ్స్. లాండ్ అక్విజిషన్, పాకేజ్ స్కీమ్, బోర్డు వర్క్సు వగైరా వగైరా రు. 1688.3 లక్షలు అని ఇచ్చారు. లైక్లీ టు బి యిన్కర్డ్ డ్యూరింగ్ 1974-75-రు. 600.4 అని ఉన్నది. ఏమి జరిగింది అనే వివరం లేదు, మొత్తం రు. 1688 లక్షలు ఎంత కాలంలో వినియోగిస్తారు. అది కూడ వివరం లేదు. కనీసం లాండ్ ఎక్విజిషన్, డెవలప్ మెంట్ పూర్తి అయినదా? బోర్డు వర్క్సు ఎంతవరకు అయినాయి వివరం లేదు. ఈ పద్ధతిలో సమాచారం యిచ్చినట్లయితే ఏ విధంగా సంతృప్తికరంగా అవుతుంది? 1974-75 లో రు, 600.4 లక్షలు ఖర్చు లైక్లి టు బి యిన్కర్డ్ అంటున్నారు. ఈ రోజున ఖర్చు పెట్టినది ఎంత? పని ఏమాత్రం అయింది చెప్పగలరా?

(శ్రీ) పి. రంగారెడ్డి :— పని ఏ మాత్రం అయినది అంటే పని దగ్గరకు పోయి చూస్తే గాని తెలియదు. ఖర్చుకు సంబంధించినంతవరకు We have spent almost. May be a few thousands of rupees left. I cannot say to-day ; but they might have spent a little more. I can assure the House that by the end of March, Rs. 600.40 lakhs will be spent on all these works and the other works will be at a particular stage because they need much more money to complete and I cannot say that each work is at particular stage on to-day.

Sri C. V. K. Rao :— It is necessary that he must know at what particular stages are the works. No money has been spent on these works. It must be an estimate.

Mr. Speaker :—He says that the amount has been spent and the entire amount will be spent by the end of March.

Sri C. V. K. Rao :—Kindly lock into the statement, "Expenditure likely to be incurred during 1974-75." We are already in 1975 fag end of March. What is the amount that was spent and what are the werks that are to be completed ? I am surprised that the Ministry says that "unless I go and see the works, I caunot say." Who is there to go and see? The Minister in-charge should know the stage of the works.

Sri P. Ranga Reddy :—I will answer. Take for example the Mukharamzahi road works. This year we have spent Rs. 53 lakhs. We have spent more than Rs. 52 lakhs-few thousands more. ముఖరంజాహి రోడ్ వర్క్సు—మోర్ దాన్ రు. 52 లక్షలు. కొంత లెక్క స్తంభాలు లేచినవి. కొంత లెక్క యిటుకలతో గోడలు, 8 అడుగులు లేచినవి. కొంతవరకు 10 అడుగులు పెట్టారు. నాలుగు అడుగులు పెట్టారు. పూర్తి కాలేదు. ఇంకా కొంత డబ్బు పెడితే పూర్తి అవుతుంది. వర్ణన చేయమంటే చెపుతాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—కాకినాడ విషయం చెబుతాను. 74-75 లో ఏమి జరగలేదు. గోతులు పూడుస్తున్నారు. డైరెక్టరు గారు వచ్చారు. గోతులు పూడ్చడానికి ఎన్ని లక్షల రూపాయిలు ఖర్చు పెట్టారో తెలియదు.

Mr. Speaker :—Which is the item you are referring to? Details of amounts are given on individual item and the aggregate of which comes to Rs. 600.40 lakhs.

శ్రీ సి. వి. కె. రావు :—డిస్ట్రిక్టువైజ్ యిచ్చారు. ఆ విషయం చెపుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—ఈ లిస్టు యిప్పుడు యిచ్చారు. చూడడానికి కష్టంగా యున్నది. ముందుగా యిస్తే బాగా ఉండేది. అన్ని లక్షలలో వున్నది. ఎక్కడెక్కడో స్థలాలు కొన్నారు. బిల్డింగ్స్ అన్ని పూర్తి అయినాయా? రివైజ్‌డ్ ఎస్టిమేట్ యున్నదా ?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇప్పుడు ఖర్చు పెట్టినది రు. 600.40 లక్షలు. ఈ లిస్టులో ఉన్నాయి. రు, 1688.30, లక్షలు మొత్తం ఎస్టిమేట్. దానిలో రు. 600 లక్షలు ఖర్చుపెట్టాము. ఇంకా రు, 10 కోట్ల వరకు ఖర్చు పెట్టవలసి యున్నది. అది అయితేగాని పూర్తి కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఎల్. ఐ. సి. నుంచి బ్యాంక్స్ నుంచి డబ్బు తీసుకుంటున్నారు. ఇంతవరకు తీసుకున్న డబ్బు ఎంత? వడ్డీ ఎంత? ఇంతవరకు చెల్లించినట్లేనా ? ఇంకా పెరుగుతూనే యున్నదా ?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇంతవరకు పూర్తి అయిన వాటి లెక్క వేరేయున్నది తీసుకొన్నంతవరకు వాటికి సక్రమంగా వడ్డీ, యిన్‌స్టాల్‌మెంట్స్ కడుతున్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ఈ లిస్టు అంతా చూస్తే ఎక్కడా కింగ్‌కోఠి విషయం కనబడడంలేదు. గతమంత్రివర్గం యీ ఫ్లోర్‌లో ఎక్వయిర్ చేస్తామని ప్రామిస్ చేయడం జరిగింది. దీనిలో అదేమీ కనిపించడంలేదు, ఇంక, ఎక్విజిషన్ ప్రపోజల్స్‌కు సంబంధించి ఎలా చేసినది చాలా మీగర్ అమౌంట్, ఇది సముద్రంలో కాకిరెట్ట. ఇంకా ఎక్కువ ఎమౌంట్ ఎలాట్ చెయ్యడానికి, ఖర్చు పెట్టడానికి ప్లాను వుందా? ముఖ్యంగా, కింగ్‌కోఠిసైట్ పభుత్వం ఎందుకు తీసుకోలేదు ? కారణాలేమిటి ? 3-10 p m.

శ్రీ పి. రంగారెడ్డి :—ప్రశ్నలో-యీ సంవత్సరానికి ఏమి తీసుకున్నారు ? అని అంటే చెప్పాను. మాకు వున్న ప్రోగ్రాం--మీ తలలలో వుండే ఆశ కంటె అపరిమితంగానే వుంది. కింగ్‌కోఠివుంది; ఇంకో కోఠి వుంది. రాష్ట్రంలో అనేక ప్రదేశాలలో చేయాలని వుంది.

శ్రీ వంకాసత్యనారాయణ :—ప్రధానంగా కింగ్‌కోఠిలో- ట్విన్‌సిటీస్‌కు సంబంధించి-స్థలం వున్నది. దానిని కూడా తీసుకుంటామని కేటగారికల్‌గా ఎస్యూర్యెన్సు ఇచ్చారు. అందువల్ల కనీసం ఆ స్థలం తీసుకుంటారా, లేదా ? ఆది చాలా విలువైనది, చాలా హౌసెస్ కట్టడానికి వీలైనది, దానిని తీసుకున్నారా. లేదా ? రిప్లయ్ చెప్పాలి.

శ్రీ పి. రంగారెడ్డి :—నేను చెప్పాను, దానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ ప్రస్తుతం నావద్దలేదు. ఇఫ్ ది హౌస్ వాంట్స్.........

The question asked is: Whether the State Housing Board has sanctioned a Scheme to be taken up for house building programme at certain centres in the State, at a cost of Rs. 6.15 crores?

శ్రీ విజయశిఖామణి (తిరుపతి) :—స్కీమ్సు అన్నీ తీసుకుంటున్నారు. బాగానేవుంది. ఓల్డ్ ఎం. ఎల్. ఎస్ క్వార్టర్సు పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. దానిని యీ స్కీములో కలుపుతారా ?

మిస్టర్ స్పీకర్:—దటీజ్ ఎ సెపరేట్ క్వశ్చన్.

శ్రీ యం. నాగిరెడ్డి-ఈ టేబుల్ పైన పెట్టిన లిస్టులో ఆంధ్ర ఏరియా-ఇంత, తెలంగాణా ఏరియా-ఇంత అని చెప్పారు, ఏఏ టౌన్సుకు ఎంత ఎలాట్ మెంట్ జరిగిందో చెప్పలేదు, అది చెబుతారా ? రెండవది-ఇది కేవలం టౌన్సుకే పరిమితమౌతుందా ? రెండు మూడు లక్షల జనాభావున్న టౌన్స్ కే పరిమితమౌతుందా, లేక క్లాస్-1 పంచాయితీలకు కూడా వర్తిస్తుందా ? రెండవది-కింగ్ కోఠి విషయంలో కూడా మినిస్టర్ గారు స్పష్టంగా చెప్పలేదు. ఎన్నో కోట్లు విలువ అయినటువంటిది, శాసనసభలో తమరు స్పీకర్ గా వుండగా పెద్ద గొడవకూడా అయింది, ఈ విషయంలో ఇప్పటికయినా ఫైనలైజ్ అయిందా ?

శ్రీ జె. వెంగళరావు:—గొడవ జరిగింది కాబట్టి అప్పుడే మానివేశారు, నాకు గుర్తున్నంతవరకు, గొడవ జరిగింది కాబట్టి అప్పుడు మానుకున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ:—గొడవ జరిగింది-అంటే, మన డబ్బు పట్టుకెళ్లి నైజాం వారసులకు యివ్వడానికి వీల్లేదని, ఆ విషయమై ఆ నాడు హౌస్ లోకి తీసుకురావడం జరిగింది. ఆ సైట్ మనకు వచ్చిందా, లేదా ?

శ్రీ పి. రంగారెడ్డి :—మనకు ఇంకా రాలేదు, ఈ స్టేట్ మెంట్ లో-లాండ్ ఎక్విజిషన్ అండ్ డెవలప్ మెంట్ క్రింద చూపిన దానిలో యిది తీసుకున్నట్లులేదు. అది ఏ స్టేజ్ లో వుందో తెలియజేయమంటే తరువాత తెలియజేస్తాను. తరువాత, ట్విన్ సిటీస్ లో, డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో కూడా కొన్ని హౌసెస్ కట్టారుగాని, ఇప్పటికి మాత్రం—'ఇటీజ్ మోస్టలీ...

It is mostly confined to Twin Cities and District Headquarters in the State,

శ్రీ పి. శ్రీరామమూర్తి (నగరికటకం):—మంత్రిగారు టేబుల్ పైన పెట్టిన స్టేట్ మెంట్ లో—ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ప్రాంతాలకూ సంబంధించి వుందితప్ప శ్రీకాకుళం జిల్లా గురించి ఏమీలేదు. అ జిల్లాకు ఎలాట్ మెంట్ లేదా ? లేక అప్లికేషన్స్ రాలేదా ?

శ్రీ పి. రంగారెడ్డి:—శ్రీకాకుళం జిల్లా లేదంటూరా ! ఇప్పుడు మేము ఒకటి చేశాము—'అన్ని జిల్లాల కలెక్టర్సుకు మేము వ్రాశాము. హౌసెస్ కట్టడానికి ముందు స్థలం కావాలి' అది చాలా ముఖ్యం. ప్రాపర్ సైట్స్ పజెష్షు

చెయ్యమని అడిగాము. ఎక్కడక్కడ నుంచి వచ్చాయో అక్కడ లెటొట్స్ మొదలయినవి వెరిఫేర్ చెయ్యడం జరిగింది ఆ విధంగా ఇంతవరకూ జరిగినది మాత్రం ఇందులో ఇచ్చారు. బహుశా, ఫ్యూచర్ లో శ్రీకుళంలో కూడా అవసరముంటుంది. అక్కడ కూడా తీసుకుంటాము. దానిలో సందేహమేమీ లేదు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—టేబుల్ పైన పెట్టిన దానిలో,–కన్‌స్ట్రక్షన్ అఫ్ . .

Mr. Speaker:—Allotment is different,

Sri D. Venkatesam :— MIG Houses will be for those persons whose income will be Rs, 601/-, LIG for those who are getting an income of Rs, 350 to 60 /- Weaker sections income will be Rs, 350/-. అని అన్నారు. ఏ యార్డ్‌స్టిక్‌ను అనుసరించి కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు ?

శ్రీ పి. రంగారెడ్డి.—చెప్పాము. ఎల్.ఐ. జి. అంటే 350 రు. ల ఇన్‌కం వచ్చేవారికి సంబంధించి ఇళ్లు కట్టడం జరిగినది.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్) :—ఈ స్కీము విషయంలో, రాయలసీమ జిల్లాలు అన్నారు, అనంతపురం జిల్లా గురించి ఏమీ చెప్పలేదు. ముఖ్యంగా అనంతపురం టౌన్‌లో. మిగతా తాలూకాలలో స్థలాలుకూడా రెడీగా, పట్టాలు యిచ్చారు. స్థలాలు దండిగా ఉన్నాయి, ఈ స్కీము అక్కడ అమలు జరపడానికి వీలు ఉంటుందా ?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇది అన్ని జిల్లాలలో ప్రవేశపెట్టాలని. పట్టాలు అంటున్నారు, అది కోఆపరేటివ్ హౌసింగ్ క్రింద ఇచ్చి వుంటారు, హౌసింగు బోర్డుకు కాదు, ఎందుకంటే హౌసింగ్ బోర్డు అయా ప్రాంతాలలో పది ఇరవై ఎకరాల చొప్పున తీసుకొని దానిలో వేరియస్ టైపు అఫ్ హౌసెస్ కట్టడం జరుగుతుంది. పట్టాలు యివ్వడమంటే—కో ఆపరేటివ్ పద్ధతిపై కట్టడానికి యిచ్చి వుంటారనుకుంటున్నాను,

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—ఇక్కడ యిచ్చిన లిస్టులో ఆంధ్ర అంటే ఇంత అని, తెలంగాణా అంటే ఇంత అని యిచ్చారు. ఏ ఏ జిల్లాలకు ఎంత కేటాయించారు ? ఆ కేటాయించిన దానిలో ఎంతెంత ఖర్చు పెట్టారు ? ఇంకా ఎంత ఖర్చు చేయాలి ? ఖర్చు చేయకపోతే అందుకు కారణ మేమిటి ? చెబుతారా ?

శ్రీ పి. రంగారెడ్డి :—ఇది జిల్లాలవారీ కేటాయింపుగాని, లేక పంచాయితీ సమితులవారీ కేటాయింపుగానీ కాదు. అక్కడ వుండే అవసరం, అక్కడ లభించిన స్థలం, అక్కడ ఏ టైపు ఆఫ్ హౌసెస్ అవసర మున్నది, అక్కడ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని హౌసింగ్ బోర్డు నిర్మించటం జరుగుతూ ఉంటుంది. ఎక్కడ ఎన్ని హౌసెస్ నిర్మించడం జరిగిందనే ఇన్‌ఫర్మేషన్ ప్రస్తుతం నా వద్ద లేదు.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్-ఎస్. సి).— రెండు మూడేళ్ల క్రిందటనే యీ స్కీము తీసుకుని అమలు చేయడం మొదలు పెట్టారు. కొన్ని

బేస్‌మెంట్ వరకూ వచ్చి ఆగిపోయాయి. కొన్ని రూఫ్ వరకూవచ్చి ఆగిపోయాయి; చాలావరకు కూలిపోయే పరిస్థితి వుంది. వికారాబాదు తాలూకాలో దాదాపు 200 ఇళ్లు రూఫ్‌వరకు వచ్చి ఆగిపోయాయి. వాటిని పూర్తి చేస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :—రూఫ్ వేసి, సరిగా వుండేట్లుగా తప్పకుండా ప్రయత్నం చేస్తాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కింగ్ కోఠీ విషయం క్లియర్‌గా చెప్పలేదు. పి. వి. నరసింహారావుగారి మంత్రివర్గం వున్నప్పుడు యీ కింగ్ కోఠీ గవర్నమెంటుకు సంబంధించినది అన్నట్లు చెప్పారు. దీనిని ఎప్పుడు తీసుకోబోతున్నారు? లేక వదిలేస్తున్నారా? మాకు వచ్చిన వార్త అక్కడ ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని, అదెంతవరకు నిజం? ఎప్పుడు తీసుకుంటారు?

శ్రీ పి. రంగారెడ్డి :—ప్రస్తుతం దానికి సంబంధించిన సమాచారం నా వద్ద లేదని చెప్పాను.

శ్రీ సి. వి. కె. రావు :—దీనిపై అర్ధగంట చర్చకు అవకాశం యివ్వండి.

శ్రీ పి. రంగారెడ్డి :—అర్ధగంటకాదు, రెండు గంటలయినా డిస్కస్ చెయ్యాలి. అర్ధగంట ఎట్లా సరిపోతుంది?

Sri D. Venkatesham :—The hon. Minister was kind enough to inform the House that the yardstick will be the income of the person. Nearly hundred legislators requested the Government to provide them with houses on par with the employees. In this connection, has any decision been taken?

Sri P. Ranga Reddy :—As I already told, the idea is to reserve 5 per cent of the houses for the legislators. On that we will have to get the approval of the Government of India. The matter is still under correspondence and even there, there are two aspects of the matter about which, as I have said, I would discuss with the members. One is that the legislators should be under no disqualification. If Member, even under this 5 per cent quota, is to get a house, his income must be Rs. 601 or so. as I have earlier mentioned. Subject to the rules, if the members want houses, then within that 5 per cent quota, the houses will be available. The second is whether, irrespective of these conditions, if legislators want to take a house under the Housing Board scheme, it should be given to him or not. A decision has to be taken on that point in consultation with the Government of India.

3-20 p. m. శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—ఈ లిస్టులో శ్రీకాకుళం జిల్లా లేదు. మంత్రివర్గంలో మా జిల్లాకు సంబంధించిన యిద్దరు మంత్రులుండికూడా వారు యీ ఊసే మరిచిపోతున్నట్లున్నది. ఆర్థిక మంత్రిగారు అక్కడి అవసరాలనుబట్టి, స్థలం ఎవైలబిలిటీని బట్టి చేస్తున్నాము. అంటున్నారు. అక్కడ స్థలాలు కావాలంటే కావలసినన్ని చూపిస్తాము. వేగం చేస్తారా?

శ్రీ పి. రంగారెడ్డి :--ఇందులో రెండు విషయాలున్నాయి. ఇద్దరు మంత్రులున్నారు. యింకొక మంత్రినికూడా తీసుకోమంటే అది నా శక్తిలో లేని విషయం. రెండవది, అవసరాన్నిబట్టి యిళ్లు యిచ్చే విషయం తప్పకుండా చేస్తాము.

DEVELOPMENT OF COIR INDUSTRY IN THE STATE

322—

* 5651 Q.—Sri Nallapareddi Srinivasul Reddi :—Will the Minister for Industries be pleased to state :

(a) the steps being taken by the State Government to develop coir industry in the State :

(b) the foreign exchange being earned through the coir industries in Andhra Pradesh per year ; and

(c) the types of goods manufactured from the coir and the names of countries to which they are being exported ?

The Minister for Industries (Sri P. Basi Reddy) :—(a) There are already four pilot centres for coir industry set up by Government in Srikakulam, East Godavari and West Godavari Districts and also a training school attached to the unit in Srikakulam District. Two Coir retting Centres are also being set up, one in East Godavari District and the other in Srikakulam District. It is also proposed to extend financial assistance to the artisans and Coir Co-operative Societies for purchase of improved tools, for working capital and to undertake study tours. Besides, steps are being taken to organise industrial Coconut Coir complex Co-operative Societies in the Srikakulam District and to assist the existing Coir Co-operative Societies in the Srikakulam and East Godavari Districts.

(b) No foreign exchange is earned through Coir industry in this State as the Coir articles manufactured in the State are being consumed internally at present.

(c) The types of goods manufactured are; (i) Bristle and Mattress Fibre (ii) Coir ropes (iii) Coir mattings and mats; and (iv) Coir brooms. These goods are not exported to foreign countries, at present.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—గవర్నమెంటు తరపున కొన్ని పీచు పరిశ్రమలు పెట్టామన్నారు. ప్రయివేటు సెక్టారులోని ఎంట్రప్రెనర్సును ప్రోత్సహిస్తున్నారా ? వారు ఎక్కడెక్కడ పెడుతున్నారు ? వారు పెట్టకపోవడానికి ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడమే కారణమా ?

శ్రీ పి. బసిరెడ్డి :—ప్రోత్సాహం దండిగా వున్నది. సెల్ఫ ఎంప్లాయిమెంట్ స్కీముల క్రింద యిటీవలనే 7 పరిశ్రమలు స్థాపించబడినాయి. అవి యీ క్రింది విధంగా వున్నాయి.

1. Delight Industries, Amalapur.
2. Venkateswara Industries, Amalapur.

3. Laxmi Trading Company, Padapatnam Lanka.
4. Laxmi Industries, Rajolu.
5. Ratna Coir Fibre Madufactureing Company, Narasapur.
6. Integrated Cococut Complex Industrial Estate, Palacole.
7. Messrs. Coir Articles Manufacturing Company, Velpur.

ఇవి గాక మీడియం స్కేలులో రబ్బరైజ్‌డ్ కాయిర్స్ అని ప్రయివేటు ఇండస్ట్రి ఒకటున్నది. బాంబే భారత్ మోటార్స్ ఏజెంటు మదరాసు వారొకరు ఒకటి పెట్టదలచుకొన్నారు. దానిని గురించి చర్చలు జరుగుతున్నాయి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఈ పరిశ్రమలలో ఏయే పీచులు రా మెటీరియల్‌గా వుపయోగిస్తున్నారు ?

శ్రీ పి. బసిరెడ్డి :— ఇప్పటి వరకూ కొబ్బరిపీచునే వాడడం జరుగుతున్నది. For the information of the hon, Members, I may tell them that we are sending a study team on 18th to Kerala, Tamil nadu and Karnataka, consisting of 4? entrepreneurs 7 Officers and 2 Legislators to study the working of the coir industry there and see that we also promote that industry here with a view to getting foreign exchange.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—తాటిపీచుకు సంబంధించిన పరిశ్రమలు లేవా ?

శ్రీ పి. బసిరెడ్డి :—అన్నిటికి యీ మూడు జిల్లాల లోనూ కాయిర్ యిండస్ట్రి గురించి తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) :— కాయిర్ యిండస్ట్రిలో తాటి పీచుకు కూడా వస్తుంది కదా. ఇందులో రెండు జిల్లాలకే కేటాయించారు ? యీ పరిశ్రమను. కానీ తెలంగాణాలో కూడ తాటి పరిశ్రమ చాలా ఎక్కువగా వున్నది.

శ్రీ పి. బసిరెడ్డి :—తాటి పీచు గురించి యింకా ఏమీ జరగలేదు. ఆ మూడు జిల్లాలలో కొబ్బరి కాయలు ఎక్కువగా వున్నాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఆ స్టడీ టీంలో శ్రీనివాసులురెడ్డిగారి పేరు చేర్చారా ?

(జవాబు లేదు)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కాయర్ పరిశ్రమ విషయం కె. వి. నారాయణరెడ్డిగారు పరిశ్రమల మంత్రిగా ఉన్నప్పుడు కూడా తీసుకువచ్చాం. ఇంతవరకు ఇటువంటి పరిశ్రమలు ఎక్కడ ఉన్నాయి? ఎక్కడెక్కడ పెట్టబోతున్నారు ?

శ్రీ పి. బసిరెడ్డి :—ప్రస్తుతం ఇది మూడు జిల్లాలకు మాత్రమే పరిమితమై ఉంది. తాటి పీచు పరిశ్రమ విషయమై కూడా పరిశోధించి పెట్టడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ సి. వి. కె. రావు :—తాటి పీచు గురించి మంత్రిగారు చెప్పలేదు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోను కాకినాడలోను ఇది 150 సంవత్సరాలుగా ఉంది. హరిజనులువంటి బలహీన వర్గాలు ఈ పరిశ్రమలో ఉన్నారు. జపాన్,

యూరపియన్ దేశాలకు ఎగుమతి అవుతున్న సరుకు. విదేశ మారక ద్రవ్యం వస్తుంది దీనిని గురించి మంత్రిగారు సమాచారం లేకుండా ఎట్లా ఉన్నారు? కాకినాడవద్ద తాటి పీచు పరిశ్రమ విషయంలో ప్రత్యేక పరిశోధన జరిపించి ఈ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. బసిరెడ్డి :—కాకినాడలో తయారైన తాటి పీచు జపాన్, ఇతర యూరపియన్ దేశాలకు వంద సంవత్సరాలుగా వెడుతున్న విషయం నాకు స్వయముగా తెలుసు. అంతా ఇక్కడనే ఖర్చు అవుతోంది. 3-30 p. m.

శ్రీ సి. వి. కె. రావు :—స్టీమర్ల మీద విదేశాలకు వెడుతోంది.

శ్రీ జె. వెంగళరావు :—అడిగిన ప్రశ్న ఒకటి, సప్లమెంటరీ మరొకటి. పామైరా ఫైబర్ కాకినాడనుంచి ఎగుమతి అవుతున్నది. అది వేరే విషయం.

Sri C. V. K. Rao:—In that also the Minister may take some interest. That is what I am requesting.

Mr. Speaker:—This new Committee will take interest.

శ్రీ డి. వెంకటేశం :—ప్రణాళికా మంత్రిగారు ఇదివరలో విదేశాలు పర్యటించి ఈ పరిశ్రమల విషయంలో మార్కెటింగ్ సౌకర్యాలు గురించి విచారించారు. ఏ మాత్రం మార్కెటు సమకూరుతుందని వారు నివేదిక తయారు చేసారు.

శ్రీ పి. బసిరెడ్డి :—ఆ విషయమై నా వద్ద సమాచారం లేదు.

### Introduction of Casual Labour System

323—

* 5673 Q.—Sri Nallapareddi Srinivasul Reddy :—Will the Minister for Labour be pleased to state :

(a) whether the State Government have decided to introduce the casual labour system in the place of the Muster Employees in the State ;

(b) if so, the details of the same; and

(c) the benefits that will be derived from the same ?

* The Minister for Labour (Sri T. Anjaiah) :—(a) No such decision has been taken by the Government.

(b) & (c) Do not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రభుత్వ పరిశీలనలో వుందని అంజయ్యగారి ప్రకటన పత్రికలలో వచ్చింది. ఇంకా పరిశీలనలోనే వుందా? ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారు?

*శ్రీ టి. అంజయ్య :—క్యాజువల్ లేబరును పర్మనెంటు చేయాలని అంటున్నారా? అటువంటి వారు అన్ని రంగాలలోను వున్నారు. ఎన్. ఎమ్. ఆర్. నుంచి వర్క్ చార్జ్‌డ్‌గా చేయాలి అంటారా? వారి అభిప్రాయం ఏమిటో 3½ యర్‌గా కాలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—మంత్రిగారి ప్రకటన దిన పత్రికలలో వచ్చింది. మస్టర్ రోల్ పద్ధతి బదులు కాజియల్ లేబరు పద్ధతి ప్రవేశ పెడతామని. వర్క్ క్వాంటిటీని బట్టి చేసేది మస్టర్ పద్ధతి అనుకుంటాను. దిన కూలి వుండేవి కాజియల్ లేబరు అనుకుంటాను. ప్రభుత్వ పరిశీలనలో వున్నది ఏమిటి?

*శ్రీ టి. అంజయ్య :—ఎస్. ఎమ్. ఆర్. అన్నా కాజియల్ లేబరు అన్నా రెండూ ఒకటే. డెయిలీ వేజెస్ మీదనే పని చేస్తారు. ఈ పద్ధతి ఎబాలిష్ చేసి టెంపరరీ, పర్మనెంటు అని వుండాలని వుద్దేశ్యం. Muster roll employees and casual laboures-both are the same: There will be temporary employees and there will be permanent employees.

Mr. Speaker ;—The question is–"whether the State Government have decided to introduce the casual labour system in the place of the Muster employees in the State."

Sri T. Anjaiah :—Both are same.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నెల జీతం యిచ్చే ఏర్పాటు చేయబోతున్నారా? అటువంటి ప్రతిపాదన వుందా?

శ్రీ టి. అంజయ్య :—ఆలోచిస్తున్నాం.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఎన్. ఎమ్. ఆర్. కాని కాజియల్ లేబరు కాని సంవత్సరాల తరబడి అట్లాగే వుంచుతున్నారు, వర్క్ స్వభావం గురించి తెలుస్తుంది కనుక ఒక టయమ్ లిమిట్‌లో ఎబ్సార్బ్ చేసుకుంటారా?

*శ్రీ టి. అంజయ్య :—దానినే ఆలోచిస్తున్నామని చెప్పాను కదా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—దీనిని ఎబాలిష్ చేయాలి అన్నారు. ఎప్పుడు ఎబాలిష్ చేస్తారు? నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు?

*శ్రీ టి. అంజయ్య :—పి.డబ్ల్యు.డి. ఎలక్ట్రిసిటీవంటి డిపార్టుమెంటులతో చర్చించి నిర్ణయానికి వస్తాము. వారి అవసరాలు ఏమిటో చూడాలి. తరువాత మరల అడిగితే చెబుతాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—మన ప్రభుత్వం క్రింద కాజియల్ లేబరు, ఎన్. ఎమ్.ఆర్, వర్క్ చార్జ్డ్, టెంపరరీ, పర్మనెంటు అని నానా రకాలుగా కేటగరైజ్ చేశారు. దీనివల్ల ఎన్ఎమ్ఆర్, కాజియల్ లేబరును ఎప్పుడు కావాలంటే అప్పుడు తొలగించవచ్చును. ఒకే పని చేసేవారిమధ్య ఈ రకంగా వివిధములైన తేడాలు ఉంటున్నాయి. వీటిని రద్దుచేసి పర్మనెంటు, టెంపరరీ అని రెండు రకాలుగా చేస్తూ ప్రకటన చేస్తారా? లేదా, ఎప్పటిలోగా చేస్తారో ఖచ్చితంగా ప్రకటన చేస్తారా?

*శ్రీ టి. అంజయ్య :—నేను ఎబాలిష్ చేసేది కాదు. డిపార్టుమెంటులతో చర్చించాలి. ఇప్పటికే కొన్ని డిపార్టుమెంటులతో చెబితే ఒప్పుకున్నారు. పి.డబ్ల్యు.డి. సెక్రటరీగారు ఎన్ఎమ్ఆర్ అనేది బ్రిటిష్‌వారి కాలంలో వచ్చిందని, అది ఎబాలిష్ కావాలి అనుకుంటున్నాం. దానివల్ల ఎక్సెస్ స్టాఫ్ ఉంటుంది. నాగార్జునసాగరు నుంచి శ్రీశైలం తీసుకు వెడితే అక్కడ పని లేదు. రిట్రెంచ్ చేయాలనే కోరిక వారికి ఉంది. కాకూడదని నాకు కోరిక ఉంటుంది. నిర్ణయం తీసుకునేటప్పుడు అన్ని విషయాలు చూడవలసి ఉంటుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఎన్ఎమ్ ఆర్, కాజియల్ లేబరు సంవత్సరాలతరబడి ఆ విధంగానే ఉంటున్నారు కదా, వారిని వర్క్ చార్జిడ్‌గా కన్వర్టు చేస్తారా? అని అడిగాం. బ్రిటిషువారి కాలంలో వచ్చిందని వారే అన్నారు. 27 సంవత్సరాలుగా ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు?

*శ్రీ టి. అంజయ్య :—భారతదేశం అంతటా ఇవే పేర్లున్నాయి. మద్రాసులో కేరళలో కూడా ఎబాలిష్ చేయాలనే కోరిక ఉంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మిగతాచోట్ల ఉంటేనేమి? మనం ఐడియల్‌గా చేయవచ్చును కదా?

శ్రీ జె. వెంగళరావు :—తటాలున చెప్పడానికి ఎట్లా వీలుంటుంది? ఇరిగెషన్, ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ అన్నింటిలోనూ ఉన్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అందరూ ట్రెజరీ బెంచీలలోనే ఉన్నారు.

శ్రీ జె. వెంగళరావు :—కేవలం మాటలు చెప్పడం అంటే తేలికగానే ఉంటుంది. దీనిలో ఫైనాన్షియల్ కమిట్‌మెంటు చాలా ఉంది, 3-40 p.m.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—మంత్రిగారు వేరే అభిప్రాయం వచ్చేటట్లు చెప్పారు. సర్‌ప్లస్ అనేటటువంటి దానిని తెల్చుకోలేరని. అది కాదు. సర్‌ప్లస్ అంటే పని లేదన్నమాట. వర్క్‌చార్జిడ్ అంటేనే పని ఉందని అర్థం. There is a power to the Government, wherever there is no work, they can retrench.

శ్రీ జె. వెంగళరావు :—వర్కు లేకపోయినా రిట్రెంచి చేయకూడదని లాయబారాలకు వస్తుంటారు కదా.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఎన్. ఎమ్. ఆర్. అన్నా, వర్క్ చార్జిడ్ అన్నా పని ఉందనే అర్థం. వర్క్ చార్జిడ్ అనేది రద్దుచేసి వారికి పే స్కేల్సు తక్కిన అమెనిటీస్ యివ్వండి అంటే వర్కు ఉందో లేదో తేల్చుకోవాలంటారేమిటి?

శ్రీ జె. వెంగళరావు :—అది పొరపాటంటారా? తీసివేయమని చెబుతున్నారా?

శ్రీ వి. శ్రీకృష్ణ :—పని లేకపోతే ఊరికే జీతం యివ్వమని ఎవరు చెబుతారు? పని చూపించే అవకాశాలున్నవి. పని యివ్వండి. నామినల్ మస్టర్ రోలు క్రింద ఉండడం మార్చండి. అలా చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—నాగార్జునసాగర్‌లో పనిలేక రిట్రెంచి చేయబోతే వద్దని రిప్రజెంటు చేశారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వర్కు చూపించాము.

శ్రీ జె. వెంగళరావు :—హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్‌మీద రిట్రెంచ్ చేయలేదు.

POSTPONEMENT OF MUNICIPAL ELECTIONS

324—

*6023-Q.— Smt. J. Eshwari Bai :—Will the Minister for Municipal Administration be pleased to state:

the reasons for the postponement of the Municipal elections to the Hyderabad Municipal Corporation and other Municipalties even after June, 1975?

The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu): —

As far as the Municipalties are concerned, it is mandatory under the provisions of the Andhra Pradesh Municipalties Act, 1965 to adopt the Assembly Electoral Rolls. The Government have also decided to adopt the Revised Electoral Rolls for purpose of holding Municipal elections to the Municipal Corporation of Hyderabad. In view of the fact that as per the directions previously issued by the election Commission of India, the revision of Assembly Electoral Rolls had to be taken up from 1st January, 1975 and the final Revised Assembly Electoral Rolls published on 30-6-1975, the Government decided to postpone the Elections to the Municipal Corporation of Hyderabad and 80 municipalities, so as to enable the new Councils to come into Office on 1-11-1975 and 1-10-75 respectively.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఎలక్టరల్ రోల్సు రెడీ అయిపోయినవి కదా ఎలక్షన్సు జూనులో పెడుతున్నారా ? జనరల్ కాన్‌స్టిట్యుయెన్సీలు ఎన్ని ? రిజర్వుడు కాన్‌స్టిట్యూయెన్సీలు ఎన్ని ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఎలక్టోరల్ రోల్సును ఒరిజినలుగా జూన్ ఎండుకు పబ్లిష్ చేయాలనుకున్నారు. సబ్సిక్వెంటుగా మార్చిలో పబ్లిష్ చేద్దామని అన్నారు. పబ్లిష్ చేసినట్లయితే మేము డేట్సును సూటబుల్‌గా అడ్వాన్స్ చేయాలనుకుంటున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—జూనులో ఎన్నికలు పెడతారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఇంకా లిస్టులు పబ్లిష్ కాలేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—రిజర్వుడు సీట్సు ఎన్నో, జనరల్ సీట్సు ఎన్నో చెప్పలేదు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—అది సెపరేటు క్వశ్చన్.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా. అసలు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల గురించి మంత్రిగారు యిచ్చే సమాధానం పంచపాండవులు ఎందరంటే మంచంకోళ్ల మాదిరి అని సున్న చేసి చూపించే పరిస్థితి కనిపిస్తున్నది. జనవరిలో ఎలక్షన్ అన్నారు. జూన్ అయినది. నవంబరు పోతుంది ఈ పద్ధతిలో చూస్తే అసలు ఎలక్షన్స్ యిష్టం లేకపోతే యిష్టం లేదని చెప్పేయవచ్చునుకదా. జూన్‌లో ఎన్నికలు పెట్టడానికి ఏమిటి అడ్డు వస్తున్నది ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—లిస్టు పబ్లిష్ చేసిన తరువాత చట్టం ప్రకారం కొంత టయము పెట్టుకొని చేయాలని వుంది.

శ్రీ సిహెచ్. పరశురాంనాయుడు :—పబ్లిష్ చేయడానికి ఎలక్షన్స్ కమీషన్ డెఫినిట్ అండ్ సర్టన్ డేట్ ఫిక్సు చేసినది. దాని ప్రకారం టయమ్‌టేబిల్ ఫిక్సు చేయవచ్చు కదా. మునిసిపల్ ఎన్నికల యుద్ధశ్రేణి స్థంభించి వుంది. అందుచేత యిక ఆలస్యం చేయకుండా ఎన్నికలు పెడతారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—నేను అదే చెప్పాను. ఎలక్టోరల్ రోల్సు పబ్లిష్ చేస్తే విథిన్ ది మినిమం పీరియడ్ రిక్వయిర్డ్ అయిన తరువాత పెట్టాలి.

Sri C.V.K.Rao:-Whether the Government was not aware when it first announced that the election would be completed by January 1975 and that electroral rolls were incomplete? Why was the Government so blind? Who is responsible for this?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—మునిసిపల్ ఎలక్టొరల్ రోల్సు పబ్లిషు చేసి నట్లయితే సెప్టెంబరులోపల ఎలక్షను జరుపుతామని గౌరవసభ్యులకు చెబుతున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి:—అధ్యక్షా, ఇదే హౌస్‌లోపల ఇదే మంత్రి మంత్రిగారు చల్లా సుబ్బారాయుడుగారు డిసెంబర్‌లో ఎన్నికలు జరుపుతామని చాలా గట్టిగా హామీ యిచ్చారు. మళ్ళా కమిషన్ రిపోర్ట్ రావాలంటున్నారు. ఎన్నికలు జరుపుతామని అన్న తరువాత ఇన్ని సాకులు ఎందుకు?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—గవర్నమెంట్ రెడీగానే ఉంది. కార్పొరేషన్‌కు సంబంధించినంతవరకు 85 వేల అప్లికేషన్స్ వచ్చినవి. సెక్షన్ 12 ప్రకారం ఇవన్నీ రివైజు చేయాలి. టైములేని కారణంచేత, మునిసిపల్ కౌన్సిల్సులో వేల సంఖ్యలో అప్లికేషన్స్ వచ్చినందువల్ల పోస్టుపోను చేయడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ:— మునిసిపల్ ఎలక్షన్స్‌కి గ్రహణాలు పడుతున్నాయి. ఇంతకముందు చైర్మనుకు డైరెక్టు ఎన్నికలు పెడతామన్నారు. మళ్ళీ వార్డు ఎలక్షన్స్ అంటున్నారు. డైరెక్టు ఎలక్షన్స్ పెట్టడానికి ప్రభుత్వానికి ఏమి జంకు?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—జంకు ఏమీ లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ:—డైరెక్టు ఎన్నికలకు జంకు లేదని హామీ క్రింద తీసుకోవచ్చునా?

మిస్టర్ స్పీకర్:—నో, నో. జంకు లేదన్నారు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—ఎలక్షన్స్ పెడతాము.

శ్రీ వంకా సత్యనారాయణ:—డైరెక్టు ఎలక్షన్స్ మాటేమిటి?

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—డైరెక్టు ఎలక్షన్స్ ప్రసక్తి లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—ఎన్నికలను వాయిదా వేయడానికి ఎన్నికల కమిషన్ ఆదేశానికి సంబంధం ఏమిటి? పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నవని మునిసిపల్ ఎన్నికలు జరగవంటారా? ఖచ్చితంగా చెప్పండి.

శ్రీ చల్లా సుబ్బారాయుడు:—అది ఏమీ లేదు. మునిసిపల్ కౌన్సిల్స్‌కి సంబంధించినంతవరకు అసెంబ్లీ ఓటర్ల లిస్ట్ అడాప్టు చేస్తున్నాం. కార్పొరేషన్‌కి సంబంధించినంతవరకు సెక్షన్ 12 ప్రకారం ప్రతి సంవత్సరం లిస్టులు రివైజు చేయాలి. 1970 నుంచి యిన్‌టెన్సివ్ రివిజన్ జరగని కారణంవల్ల ఎన్నికలు జరపలేకుండా పోయారు. వేల సంఖ్యలో అప్లికేషన్స్ వచ్చిన కారణంచేత వాయిదా వేయడం జరిగింది.

### SETTING UP OF JUNIOR COLLEGES IN VISAKHAPATNAM AND KHAMMAM DISTRICTS

325—

*4992- Q.—Sri P.V. Ramana (Anakapalli):— Will the Minister for Education be pleased to state:

(a) whether there is any proposal to set up Junior Colleges at Aruku, Paderu, Chintapalle in Visakhapatnam district and Kothagudem, Bhadrachalam and Aswaraopeta in Khammam district; and

(b) if so, when will they be set up?

The Minister for Panchayatiraj (Sri L. Laksmanadass on behalf of the Minister for Education):—(a) & (b) It is the policy of Govt. to cover every taluk in the State with facilities for Intermediate Education. Paderu and Chintapalli taluks have not yet been coverd with the said facilities and it is programmed to start Govt. Junior Colleges in these taluks by the end of 1976-77 (III Year of the Fifth Five Year Plan). Araku or Pederu in Paderu taluk will be selected for opening a Govt Junior College depending upon the suitability and other facilities available in those places. There is no proposal to start Junior Colleges in Kothagudem, Bhadrachalam and Aswaraopet as Govt. Junior Colleges have already been opened at Kothagudem; Bhadrachalam and Sathupalli. Sathupalli taluk in which Aswaraopet is situated is thus already covered by facilities for Intermediate Education.

3-50 p.m.

శ్రీ చిట్టినాయుడు (పాడేరు—ఎస్. టి.):—అధ్యక్షా, ఇప్పటికే ప్రభుత్వము చాల చోట్ల జూనియర్ కాలేజీలు పెట్టినందుకు సంతోషము కాని గిరిజన ప్రాంతాలలో ఎక్కడా కూడ పెట్టలేదని అనుకొంటున్నాను. విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో ట్రైబల్ ఏరియా ఎక్కువగా వుంది. పాడేరు తాలూకాలో జూనియర్ కాలేజీ పెట్టాలనే విషయములో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు జనవరి నెలలోనే ప్రొపోజల్సని పంపించడము జరిగింది. పాడేరు ప్రాంతము ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతము. అందువల్ల అక్కడ జూనియర్ కాలేజీని పెట్టడానికి ఆలోచిస్తారా?

శ్రీ జలగం వెంగళరావు:—ట్రైబల్ ఏరియాలో జూనియర్ కాలేజీని పెట్టలేదనేది నిజము కాదు. ఈ సంవత్సరమే రంపచోడవరంలో పెట్టడము జరిగింది. మిగతా ట్రైబల్ ఏరియాస్ 2,3 సంవత్సరాలలో కవరు అవుతాయి.

శ్రీ యం. నాగిరెడ్డి:—ప్రతి తాలూకా కేంద్రములోను ఒక జూనియర్ కాలేజీని పెట్టడము ప్రభుత్వ ఆశయమైనట్లు చెబుతున్నారు. ఇప్పుడు మన రాష్ట్రములో ఎన్నో తాలూకా కేంద్రాలలో జూనియర్ కాలేజీలు లేవు. పల్నాడు తాలూకాలోను, గురజాల తాలూకా కేంద్రములోను వచ్చే సంవత్సరం ఇస్తామని ముఖ్యమంత్రిగారు, యం. వి. కృష్ణారావుగారు వాగ్దానము చేశారు. దాని కోసము 80,000 రూ.లు యిస్తామని కూడ మేము చెప్పాము. యీ సంవత్సరము అక్కడ తప్పకుండా ప్రారంభిస్తారా?

శ్రీ జె. వెంగళరావు:—నేను వాగ్దానము చేయలేదే. ఎక్కడ చేశాను? చూస్తాను అన్నాను అంతే.

శ్రీ యం. నాగిరెడ్డి:—షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వచ్చి వచ్చే సంవత్సరములో....

శ్రీ జె. వెంగళరావు:—ట్రైబల్ ఏరియాస్‌లో జూనియర్ కాలేజీలకు సంబంధించినది ప్రశ్న.

శ్రీ సి. లక్ష్మినారాయణ:—శ్రీకాకుళం జిల్లాలో కూడ మూడు గిరిజన ప్రాంతాలు వున్నాయి. ఏ ప్రాంతములో అయినా జూనియర్ కాలేజీ పెట్టడానికి ప్రొపోజల్ వున్నదా ?

శ్రీ యల్. లక్ష్మణదాసు:—గిరిజన ప్రాంతాలలో వచ్చే 2, 3 సం.లలో జూనియర్ కాలేజీలు పెడతామని ఇప్పుడే కదా ముఖ్యమంత్రిగారు చెప్పారు.

శ్రీ డి. వెంకటేశం :—అరకులోయ ప్రాంతములో జూనియర్ కాలేజిని పెట్టడానికి ప్రభుత్వము నిర్ణయించినట్లు చెప్పారు. దాని ప్రక్కనే మాచ్‌ఖండ్ ప్రాజక్ట్ వుంది. అక్కడ తెలుగు కుటుంబాలు 600 వరకు వున్నాయి. వారి పిల్లలు తెలుగులో చదువుకొనే అవకాశమును కలుగచేయడానికి ఒరిస్సా ప్రభుత్వము తిరస్కరిస్తున్నది. తెలుగు పిల్లలకు అక్కడ ఏమి రక్షణ కలుగచేయదలచుకొన్నారు?

శ్రీ జె. వెంగళరావు :—ప్రత్యేక ప్రశ్న అడగాలి. అయినా ఎలక్ట్రిసిటీ బోర్డు వారు చూస్తున్నారు. నేను కూడ అక్కడకు పోయి చూశాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—మన రాష్ట్రములో 27 తాలూకా కేంద్రాలలో జూనియర్ కాలేజీలు లేవు. ఈ సం.రం 7 యిస్తామని అన్నారు యిచ్చారా? మిగతా 20 ఎప్పటిలోగా యిస్తారు? స్త్రీ విద్యను ప్రోత్సహించాలంటున్నారు. 50,000 రూపాయలు కడతామని ముందుకు వచ్చిన చోట స్త్రీల కోసము జూనియర్ కాలేజీని యిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—7 నుంచి 10 వరకు పోయినవి. ఇంకా ఎక్కువ యిచ్చాము. ట్రైబల్ ఏరియాస్‌లో యిచ్చాము. రాబోయే 2 సం.లలో మిగతా తాలూకాలు కవర్ అవుతాయి. అంతర్జాతీయ మహిళా సంవత్సరములో గరల్స్ కాలేజీకి ప్రపోజలు వస్తే ప్రభుత్వము కన్సిడర్ చేస్తుంది.

Mr. Speaker:—Question No. 326 is postponed at the request of the Member,

### PUPILS SELECTED FOR SCHOLARSHIPS UNDER 'GOVERNMENT OF INDIA SCHEME OF SCHOLARSHIPS'

327—

*4477 Q.—Sri V. Srikrishna :—Will the Minister for Education bo pleased to state:

(a) the number of pupils selcted for scholarships under the Scheme 'Government of India Scheme of Scholarshship in Approved Residentail Secondary Schools, during 1973-74 in Andhra Pradesh ;

(b) the number of pupils selected for Scholarships under the above Scheme during the last five years;

(c) whether it is a fact that less than 40 pupils were selected for Scholarships under the scheme during 1973-74 ;

(d) if so, the reasons for the same ; and

(e) the steps the Government will, take for keeping the 8% of the total scholarships of 500, during he current year ?

The Minister for Panchayati Raj (Sri L. Lakshmana Dass deputising for the Minister for Education): —(a) During the year 1973-74 ten candidates have been selected under the seheme for the award of Government of India Merit scholarships in Residential schools in both the age groups 11+and 12+.

(b) The number of candidates selected under the scheme during the past five years is indicated below :

| Year of selection, | Number of the candinates selected. |
|---|---|
| 1969-70 | 1 |
| 1970-71 | 7 |
| 1971-72 | 2 |
| 1972-73 | 1 |
| 1973-74 | 10 |

(c) Yes Sir. Only 10 candidates have been selected.

(d) The candidates appearing for the examinations are of two age groups 11 + and 12 +. These age groups correspond to VII and VIII classes respectively. Usually the standard of question papers is higher than the standard of VII and VIII Classes of ordinary Upper Primary Schools and Secondary schools. The selection of the candidates is done purely on the basis of meritorious performance of the students in the competetive examinations and it is not incumbent on the part of the Government of India to select the candidates to complete the quota reserved for the State.

(e) Instructions were issued by the Director of Public Instruction for taking immediate steps for coaching the students who wanted to appear for the competitive examinations under the scheme. The concerned teachers and Headmasters for the schools where the children of age groups 9+ 10+ 11 (revised as age groups 11+ & 12+ during 1972-73) were studying, were requested to coach properly the students and take special care with regard to arithmatic in which the performance of our candidates was poor.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, 800 స్కాలర్‌షిప్స్‌లో పాప్యులేషను బేసిస్ మీద మనకు 8 శాతము రావాలి. గత 4 సంవత్సరాలుగా మనము మిజరబుల్‌గా ఫెయిల్ అవుతున్నాము. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన స్టాండర్డు సరిపోవడం లేదు. గత 4 సంవత్సరాలనుంచి మన స్టాండర్డు సరిపోకుండా రావలసిన కోటా రాకుండా వుంటే అప్పటి నుంచి ఆలోచించకుండా ఇప్పుడు ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము అంటున్నారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి మనకు వచ్చే సహాయమును పొందుటలో ఎందుకు ఫెయిల్ అవుతున్నారు ?

శ్రీ యల్. లక్ష్మణదాసు :—శ్రీకృష్ణగారు చెప్పినట్లు మన స్టేటుకు చాల అన్యాయము జరుగుతోంది. ఐ. ఎ. యస్. ఎగ్జామినేషన్స్ మాదిరి దీనిలో కూడ అన్యాయము జరిగింది. 45 శాతము వస్తే గాని సెలక్టు అయ్యేదానికి లేదు. మన కోటా 40. గత 4, 5 సంవత్సరాలలో కలిపి 23 వచ్చినవి. అందువల్ల యిప్పుడే డిపార్టుమెంటల్ ఆఫీసర్స్‌ని పిలిచి చెప్పాను. ఈ విషయములో గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో ఫైట్ చేయవలసిన అవసరము

ఎంతైనా వుంది వెంటనే గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాయాలని చెప్పాను. దీనిలో హరిజనులు, గిరిజనులు కూడ ఇన్‌క్లూడ్ అయి వున్నారు. 45 శాతము మార్కులు అనేటప్పటికి తెలివైన వారు కూడ వచ్చే అవకాశము వుండడము లేదు. గవర్నమెంటు ఆఫ ఇండయాతో మాట్లాడి మనకు రావలసిన 40 స్కాలర్‌షిప్స్ మనకు వచ్చే విధంగా చేయవలసిన అవసరము వుంది. గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాసి వెంటనే చర్య తీసుకోవాలని ఇప్పుడే ఆఫీసర్లకు చెప్పాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, మనము 200 స్కాలర్‌షిప్స్ తెచ్చుకోవలసింది 21 తెచ్చుకున్నాము. 200 డ్యూ. సెంట్రల్ గవర్నమెంటు నుండి వచ్చే స్కాలర్ షిప్స్‌ను పోగొట్టుకున్నాము. ఇక ముందు మార్కులకు మెరిట్‌కు సంబంధం లేకుండా రాష్ట్రకోటా యివ్వాలని వ్రాస్తారు. అది వేరు, యిక్కడ యింత సబ్-స్టాండర్డు ఎందుకు వుందో పరిశీలిచారా, ఎగ్జామినేషన్‌లో మ్యానిపులేషన్ వుందా యితర రాష్ట్రాలకు ఫేవర్ జరిగేట్లుగా—మన రాష్ట్రములు సబ్-స్టాండర్డు గురించి ఎందుకు పరిశీలించలేదు, నాలుగు సంవత్సరాలనుండి నిద్రపోతున్నారు. 4.00 p.m.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—గౌరవ సభ్యులు చెప్పిన విషయం అడిగాను. ఇతర రాష్ట్రాలవారు సీట్సు కోల్పోతున్నారా కనుక్కొమ్మన్నాను. సైనిక్ స్కూల్స్‌లాంటి వాటికి మోడల్ క్వశ్చన్స్ యిస్తున్నారు. దీనిలో ఏమి మోడల్ క్వశ్చన్స్ యివ్వడం లేదు. మన సిలబస్‌కు వారు అడిగేదానికి సంబంధం లేదు. దాని మీద గట్టి ఫైట్ యిచ్చి నిజంగా స్కాలర్‌షిప్స్ యివ్వదలచుకుంటే తప్పకుండా యివ్వాలని అడగడం జరుగుతుంది. ఇతర స్టేట్సు వారు ఏమి చేస్తున్నారో కనుగొనాలని యినస్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది.

## HANDING OVER OF HOUSES AWARDED TO GIRIJANS FROM NON-GIRIJANS IN ELEWINPETA ETC. VILLAGES

328—

*4793 (M)-Q.-Sri V. Narsimha Rao (Kothuru ST):— Will the Minister for Social Welfare and Technical Education be pleased to state ;

(a) whether it is fact that lands and houses awarded by the Special Deputy Collector in Elewinpeta, Bhadragiri villages of Parvatipuram taluk are not handed over to girijans from Non-girijans;

(b) whether the Govt. are aware that non-girijans are forcibly trespassing into the lands of Girijans in Bhadragiri areas; and

(c) if so. the action taken by the Government in the matter ?

The Minister for Social Welfare (Sri Bhattam Sriramamurthy):–

(a) All the lands in respect of which ejectment orders were passed against non-tribals by the Special Deputy Collector (Tribal Welfare), Elwinpeta were restored to the Tribals in whose favour orders for restoration were passed.

(b) & (c) Only one case came to the notice of the Collector where non-girijan trespassed into houses of a girijan. Enquiry revealed that the two houses were decreed in favour of the girijan and they were handed over to the girijan on 5—7—1972.

శ్రీ వి. నరసింహారావు :—అధ్యక్షా, గిరిజన ప్రాంతములో నక్సలైట్సు మూవ్ మెంట్ వచ్చిన లగాయతు యీ రోజు వరకు వారికి ఎటువంటి రక్షణ జరగలేదు. ఎందుకంటే గిరిజనులకు సంబంధించినంతవరకు ల్యాండు ట్రాన్సఫర్ యాక్టు సరిగా లేదు. దానివల్ల స్పెషల్ డిప్యూటి కలక్టరు చేతులు కట్టివేసినట్లు అయింది. ఎ.పి. షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండు ట్రాన్స్ఫర్ యాక్టు 1950 వున్నది. దీనిని రాజ్యాంగములోని 9 వ షెడ్యూల్ లో చేర్చడానికి ప్రభుత్వ వుద్దేశం వుందా? ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండు ట్రాన్స్ఫర్ అమెండు మెంటు యాక్టు 1970, వుంది. దీనికి 1950 నుండి రెట్రాస్ ప్కెక్టిఫ్ ఎఫెక్ట్ యిచ్చే ప్రతిపాదన వుందా అని అడుగుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—9 వ షెడ్యూల్డ్ లో ఎలా వస్తుంది? ట్రైబల్స్ క్రింద యింతవరకు వున్న భూములను నాన్ ట్రైబల్స్ ఆక్యుపై చేస్తే ఎజక్ట్ చేయాలి, ఆ రకంగా చేస్తున్నాం.

శ్రీ వి. నరసింహారావు :—మీరు యాక్టు చేసినా స్పెషల్ డిప్యూటి కలక్టరు ఏమి చేయలేకపోతున్నాడు, నాన్ ట్రైబల్స్ నుండి తీసుకుంటే హైకోర్టులో రిట్ వేస్తున్నారు, వారి అనుభవములో లేకుండా వుంది. ల్యాండు సీలింగు యాక్టును చేర్చినట్లే దీనిని కూడా 9 వ షెడ్యూల్ లో చేర్చడానికి ప్రయత్నం చేస్తారా? అమెండు మెంటు యాక్టుకు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ యిస్తారా? స్పెషల్ డిప్యూటి కలక్టరు నిస్సహాయ స్థితిలో వున్నాడు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—కోర్టుకు వెళ్ళకుండా నిరోధించడానికి ఏదైనా ఆలోచన వుందేమో చూడమని వారు చెప్పారు, దాని గురించి వివరంగా వారితో చర్చించి తెలుసుకొని ఏదైనా వుంటే ప్రయత్నం చేస్తాను. వారు ఏదో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అన్నారు, దాని గురించి కూడా వారితో మాట్లాడి తెలుసుకుంటాను. I will try to look into this aspect and do the needful.

## LOAN FACILITIES TO THE WOMEN IN THE RURAL AREAS

329—

*5675 Q.—Sri Nallapareddi Sreenivasulreddi:—Will the Minister for Women Welfare be pleased to state :

(a) whether the State Women Welfare Department has formulated any proposals to provide loan facilities to women in the rural areas of Andhra Pradesh to carry on professions like beedi-manufacturing, making baskets, stitching clothes etc;

(b) if so, the details of the same; and

(c) when the said proposals will be implemented ?

Smt. Laxmi Devi (Minister for Women):—(a) No, Sir.

b) & (c): Does not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్షా, ఉమెన్స్ వెల్‌ఫేర్ కార్పొరేషన్ గురించి మహిళా మంత్రిణిగారు ముఖ్య మంత్రిగారు బయట ప్రకటనలు చేస్తున్నారు. పెట్టబోయే కార్పొరేషన్ నుండి గ్రామీణ ప్రాంతాలలో వున్న స్త్రీలకు లోన్సు యివ్వడానికి నిర్ణయించుకున్నారా అనేది యీ ప్రశ్న యొక్క వుద్దేశం.

శ్రీమతి యం. లక్ష్మీదేవి :—ఇంకా ఆ స్కీమును గాదర్ చేయడం జరుగుతుంది కంక్లూజన్‌కు వచ్చిన తరువాత అన్ని అమలు చేయడం జరుగుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి;—బయట చెప్పిన విషయాలు లోపల చెప్పడానికి ఎందుకు జంకుతున్నారు? పది లక్షల పెట్టుబడితో ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రిణిగారు, ముఖ్య మంత్రిగారు బయట ప్రకటనలు చేస్తున్నారు. ఆ కార్పొరేషన్ వుద్దేశం ఏమిటో తెలియకుండానే ఎందుకు కార్పొరేషన్ యేర్పాటు చేస్తున్నారు? కార్పొరేషను యొక్క విధులు ఏమిటి? మేనేజింగు బాడీ ఏవిధంగా వుంటుంది? పెట్టుబడి ఎంత? ఈ కార్యక్రమాలు దానిలో పొందుపరుస్తారా?

శ్రీమతి యం. లక్ష్మీదేవి;—డిపార్టుమెంటు నుండి లోన్సు యివ్వడానికి ఏమైనా ప్రపోజల్స్ వున్నాయా అని అడిగారు. దాని గురించి నేను చెప్పేదేమంటే కార్పొరేషన్ ద్వారా లోన్సు యివ్వడం జరుగుతుంది. కాని దేనికి లోన్సు యివ్వడం అన్నది యింకా నిర్ణయం కాలేదు. స్కీము గాదర్ చేస్తున్నాము. గ్యాదర్ చేసిన తరువాత ఒక్కొక్క జిల్లాకు ఏ ఏ స్కీము అమలు చేయాలి, ఏ ఏ స్కీముకు ఎంత లోను యివ్వాలనేది తెలుపబడును.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి; —అధ్యక్షా, మీరు మా రెస్క్యూకు రావాలి. ముఖ్యమంత్రిగారు, మంత్రిణిగారు శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు ప్రకటనలు చేస్తూ పోతున్నారు; పది లక్షలతో కార్పొరేషన్ పెడుతున్నామని, ఇప్పుడు చెప్పడానికి ఎందుకు నిరాకరిస్తున్నారు? తమకు ప్రివిలేజ్ మోషన్ యిస్తే ఛాంబర్‌లోనే కొట్టేశారు. ఇక్కడకు తెచ్చి యిది న్యాయం గాదు మీరు ప్రకటన చేయాలని వారికి ఆదేశాలు యివ్వకుండా కొట్టివేశారు, వారు జవాబు చెప్పడానికి నిరాకరిస్తున్నారు: బయట చెప్పిన విషయాలు ఇక్కడ ఎందుకు చెప్పడం లేదు?

శ్రీమతి యం. లక్ష్మీదేవి:—కాల్ ఎటన్‌షన్ యిచ్చినపుడు స్టేటుమెంటు కూడా యివ్వడం జరిగింది, పది లక్షలతో కార్పొరేషన్ స్టార్టు చేయడం జరుగుతుంది. స్టాఫ్ లేకున్నా వున్నటువంటి డిపార్టుమెంటల్ స్టాఫ్‌తో స్కీము గ్యాదర్ చేసిన తరువాత లోన్స్ యివ్వడం జరుగుతుంది. కాని స్కీమ్సు లేకుండా లోన్స్ యివ్వడానికి సాధ్యం గాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఈ స్కీమ్సు గురించి లోన్స్ యివ్వడానికి పరిశీలన చేస్తున్నామని పత్రికలలో లక్ష్మీదేవిగారి ప్రకటన వచ్చింది, దాని మీదనే యీ ప్రశ్న పంపించాను. ఇప్పుడు కాదని నిరాకరిస్తున్నారు,

శ్రీమతి యం. లక్ష్మీదేవి :— కాదని నిరాకరించడం లేదు. ఇంకా కొన్ని స్కీమ్సు కావాలి తగినటువంటి స్కీమ్సు దొరకలేదు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క స్కీము పెట్టారు. అన్ని జిల్లాలలో ఒకే రకమైన స్కీమ్సు పెట్టడం కష్టం. అందులో ఆడవారి కార్యక్రమాలు గాబట్టి చేపట్టిన కార్యక్రమాలు క్షుణ్ణంగా జరగాలి. ఆ స్కీము తయారు గాకుండా చేస్తే మధ్యలో ఫేల్యూరు కావడం యిష్టం లేదు. ప్రతి జిల్లాకు అన్వయించే స్కీము గ్యాదర్ చేసేదానిలో వున్నాం గ్యాదర్ చేసిన తరువాత ప్రతి జిల్లాలో అమలు చేయడానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ నాగిరెడ్డి :—పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. ఆడవారి స్కీమ్సు గాబట్టి తప్పకుండా జరగాలి అంటున్నారు, మగవారి స్కీమ్సు అయితే అమలు జరగకున్నా పర్వా లేదా ?

owners have shifted to another place known as Badi Chowdi. Similarly the Sultan Bazar area. What I mean to say is that huge amount is being utilised for the repair purposes for a private market. And this is happening at a time when the Corporation itself is facing deficit. Before spending the amount on such markets, the property should first be acquired for public purpose. I request the Hon. Minister to make a statement on this. Another thing is the Minister should state that before acquiring the property for public purpose, amount would not be invested on such markets. Immediate stay should be given not to invest any amount by way of repairs for the market.

(శ్రీ) చల్లా సుబ్బారాయుడు :—అధ్యక్షా. గౌరవసభ్యులు కార్పొరేషను రన్ చేసే మార్కెట్లు చాలా ఉన్నాయి; వాటిని ప్రాపర్‌గా మెయిన్‌టెయిన్ చేయకుండా ప్రయివేటు మార్కెట్లును పెద్ద ఖర్చుతో అభివృద్ధిపరచవలసిన అవసరం గురించి చెప్పారు. ఈ సందర్భంలో ఒకటి మనవిచేయదలచుకున్నాను. గవర్నమెంట్ ఆఫ్ యిండియా కోటి రూపాయలు స్టేటు డెవలప్‌మెంటు కోసము యిస్తున్నారు. ఇంకా 30 లక్షలు రిలీజు చేశాము. మునిసిపల్ మార్కెట్సు కోసం ఖర్చుపెట్టడానికి యింకా అవసరం వచ్చినచోట క్రొత్త వాటిని నిర్మాణం చేయడానికి ఈ సంవత్సరం ప్లాను చేశాము. ఫరీద్ మార్కెట్టుకి సంబంధించినంత వరకు అక్వయిరు చేయకుండా చెందకుండా ఖర్చుపెట్టడం జరగదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఆ లొకాలిటీని అక్వయిర్ చేసిన తరువాతనే ఖర్చుపెట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ఇదిగాకుండా ఐ.సి.డి బ్లాక్సు గూర్చి మనవిచేస్తున్నాను. ఇదివరకు 3 బ్లాక్సు వున్నాయి, 410 సెంటర్సులో. అదేగాక, పోయిన సంవత్సరం 4 సెంటర్సు పెట్టాము, దానిలో 325 సబ్-సెంటర్సు వస్తున్నాయి. ఈమధ్యనే ఢిల్లీలో డెయిరీకి సంబంధించి ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్సు జరిగింది. అందులో అంతా దీని గురించి అంగీకరించారనే సంతోషకరమైన వార్త సభ దృష్టికి తీసుకు వస్తున్నాము.

Sai N. Laxminarayana (Maharajgunj) :—The tenders have been called for repairs to this Fareed Market. How is it being done without acqiring the property for the market. Another thing is, whether the amounts from the Government of India have been received under the six point formula under which our Minister is going to take up some of the projects. Without the amounts being received how is he taking up the schemes ? I want clarification from the Minister.

(శ్రీ) చల్లా సుబ్బారాయుడు :—అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి యింకా డబ్బు రాలేదు. In anticipation the State Government

has agreed to release Rs. 30 lakhs. టెండర్సు కాల్ ఫర్ చేశారని చెబుతున్నారు. ఎస్టిమేటు చేస్తున్నారు. Work will not be started without acquiring the property.

Mr. Speaker :—His question is "why tenders have been called for when the site has not been acquired".

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఎస్టిమేట్సు డిజైన్సుకోసం చేశారని నాకు వచ్చిన భోగట్టా. టెండర్సు కాల్ ఫర్ చేసినా It will not be proceeded further.

Sri N Lakshminarayana ;—Construction is different.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మంత్రిగారు యిప్పుడే శలవిచ్చారు మార్కెట్సు పెడతామని. సికిందరాబాద్ మైలారు గడ్డ మార్కెట్టు ఎప్పుడు తీసుకుంటారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—చింకలగూడ మార్కెట్టు, మారేడ్‌పల్లి కూడా ఆలోచనలో ఉంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మైలార్‌గడ్డ మార్కెట్టుకి గవర్నమెంటు లాండు ఉంది. ఎప్పుడు టేకప్ చేస్తున్నారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఈ సంవత్సరమే టేకప్ చేయాలని అనుకుంటున్నాము.

Smt. B. Sarojini Pulla Reddy (Malakpet) :—It is almost about ten years since the Municipal Corporation has promised to acquire a land in Saidabad, in my constituency for constructing a market. I would like to know what is stopping the Corporation all these ten years from doing this ? They have taken up new schemes which were inspected couple of months back.

Sri Ch. Subbarayudu :—The hon. Member should know it better and also more details about the market in her constituency. Not only that, she had been Mayor. I can only assure that we are paying necessary attention to different localities according to their requirements.

Smt. B. Sarojini Pulla Reddy :—I want to know when they are going to take up construction of the market at Saidabad' What is that difficulty. I would like to know. I was Mayor long time back and it does not mean that a Mayor knows all the lanes etc.

Sri Ch. Subbarayudu :—We will take up the markets where the land is already available with us, and then the others. Where acquisition is concerned, we will take up measures in that direction.

## VOTING OF DEMANDS FOR GRANTS FOR 1975-76.

Demands : Agriculture, Forests, Co-operation, Fisheries, Animal Husbandry & Dairy Development (Granted) :

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :— అధ్యక్షా, 6 సూత్రాల పథకము అమలులో వుంటున్న ఈ రోజులలో ఐదుగురు మంత్రులు 6 డిమాండ్లను ప్రవేశ పెట్టారు, వాటిని గురించి క్లుప్తముగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసివుంది. 5-30 a.m.
1955–56 లో మన రాష్ట్రములో 33.9 లక్షల ఎకరాలు సాగు అయితే

1970-71 నాటికి 42.2 లక్షల ఎకరాలు, 1972-73 కి 35.7 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చినవి. దానివల్ల మనకు వచ్చిన ఆహార ధాన్యాల విషయము చూస్తే 1955-56 లో 56.7 లక్షల టన్నులు, 1971-71 లో 68.9 లక్షల టన్నులు, 1972-73 లో 67.1 లక్షల టన్నులు ఉత్పత్తి చేసుకొన్నాము. ఇక ఆయిల్ సీడ్స్‌కి సంబంధించి 1955-66 లో 12.12 లక్షల టన్నులు అయితే 1970-71 కి 12.7 లక్షల టన్నులు అయినది. 1972-73 లో 10.8 లక్షల టన్నులు మాత్రమే పండించుకొన్నాము. రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడుతున్నామని, ప్లాన్ స్కీము క్రింద. నాన్ ప్లాన్ స్కీము క్రింద ఎరువులు ఎక్కువగా సప్లయి చేస్తున్నామని, సాంకేతిక నిపుణులను కావలసినంతమందిని పెట్టి పోషిస్తున్నామని చెబుతూ ఉత్పత్తి మాత్రమే తగ్గే ప్రయత్నములోనే వున్నారు. హెచ్చించే ప్రయత్నం చేయడంలేదు. చొక్కారావుగారు మంత్రి అయిన తరువాత చాల జాగ్రత్తగా తిరగడములోను, అడ్డం బలవడంలోను బాగా తయారైనారు, పంటలను కూడ ఆ మాత్రం హెచ్చు చేస్తే బాగుంటుంది. ఎరువుల సరఫరాలో మంత్రిగారు చేసిన కృషి రాబీకి వర్తించినది కాని ఖరీఫ్ కాలంలో మంత్రిగారిని తిట్టని రైతు లేరు. ఖరీఫ్ కాలంలో ఎరువులు సకాలంలో అందక రైతులు ఎంతో యిబ్బంది పడినారు. దానివల్ల తక్కువ పండించవలసివచ్చింది. చొక్కారావుగారి పుణ్యమా అని యూరియా సంచులపైన చొక్కారావు ఎరువు అని పెట్టారు. 250 రూపాయల నుంచి 350 రూపాయల వరకు ఖరీదు పెట్టి యూరియా కొనుక్కొని వేసుకొనవలసివచ్చినది. ఆ రోజున ఎరువులు తక్కువగా వున్నాయా అంటే తక్కువగా లేవు. మిస్ మేనేజ్‌మెంటు వల్ల, ప్రభుత్వ మెషినరీ సక్రమంగా, సకాలంలో మనకు వచ్చిన అలాట్‌మెంటును కూడ రైతులకు ఇవ్వలేకపోవడంవల్ల జరిగింది. కార్డ్స్ కొన్ని నెలలు గడిపారు. కార్డ్స్ సిస్టమ్ పెట్టిన తరువాత కమిటీలను ఏర్పాటు చేశారు. కాని ఇప్పుడు ఆ కమిటీలను తీసివేసినా అవి వున్నట్లుగానే మంత్రిగారు తమ నోట్‌లో వ్రాసుకొన్నారు. ఈ కమిటీల వల్ల లాభము లేదని అర్థం చేసుకొని తీసివేసి డిపార్టుమెంటుకే కంట్రోల్ యిచ్చి కార్డులు ఇచ్చినవారికి శిస్తును బట్టి ఎరువులు సప్లయి చేయవలసిందిగా ఆదేశమిచ్చారు. మంత్రిగారికి ఇంకా ఆ కమిటీలమీద ప్రేమ వున్నట్లు వుంది. అవి ఇంకా వున్నట్లుగానే వారి నోట్‌లో పెట్టుకొన్నారు. ఎందుకు పెట్టుకొన్నారో తెలియదు. సీడ్ ఉత్పత్తికోసం డిపార్టుమెంటు క్రింద కొంత భూమిని కేటాయించారు. ఆ టార్గెట్ 1974-75 లో 3,638 ఎకరాలు వుంటే 3,845 ఎకరాలు శిస్తులోకి తీసుకొన్నారు. వరి చూస్తే 1974-75 లో 1887 ఎకరాలు, మిల్లెట్స్ 211 ఎకరాలు, పల్‌సెస్ 90 ఎకరాలు తీసుకొన్నారు. వీటిని తీసుకొన్న పద్ధతిని చూస్తే చాల తక్కువగా వుందని చెప్పక తప్పదు. 8000 ఎకరాల పైన శిస్తు చేయిస్తున్నాము. దాని క్రింద ఎరువులు వేయించాము, డబ్బు ఖర్చు పెట్టాము. 3, 4 వందలు మంది ఉద్యోగులను పెట్టి పోషించాము అని చెబుతున్నారు. కాని సామాన్య రైతులు సాగు చేసుకొనే పద్ధతిలో చూస్తే వీరు పండించిన పంట 740 ఎకరాలలో పండుతుంది. వీరు ఉత్పత్తి చేసిన సీడ్ కాకుండా ఇతర సీడ్స్‌ని

కూడ మార్కెటులోకి తీసుకువచ్చి రైతులకు అందించే దానికి 3, 4 వందల మంది ఉద్యోగులను దీనిలో చూపించారు. ఉన్ని గురించి శాసన సభలో ప్రతి సభ్యుడు ఎంత మంచిగా విమర్శిస్తున్నారో మీకు తెలియనిది కాదు. మంచి సీడ్ యిస్తున్నారా ? సకాలములో యిస్తున్నారా ? దేనివల్ల రైతుకు ఏమైనా లాభము కలుగుతున్నదా అంటే చాలవరకు తక్కువ అని చెప్పవలసి వుంటుంది. ఫెర్టిలైజర్స్ 1974–75 లో మన టార్గెట్ 3 లక్షల టన్నులు వుంటే అలాట్ మెంట్ 2 89,000 టన్నులు. మనము తీసుకొన్నది 0.93 లక్షల టన్నులు మాత్రమే నైట్రోజన్ ఎరువులు. ఫాస్ఫేటు ఎరువులు 1,10,000 టన్నులు టార్గెటు పెట్టుకొంటే 1 లక్ష టన్నులు అలాట్ అయినది. తీసుకొన్నది 44 వేల టన్నులు. ఈ రకముగా టార్గెట్స్‌కి కాస్త తక్కువగా మనకు అలాట్ మెంట్స్ వచ్చినప్పటికి ఎందుకు తీసుకొనలేకపోయారు ? వందల రూపాయలు ఖర్చు పెట్టి ఉద్యోగులను పెట్టుకొన్నా సకాలములో ఎరువులు ఖరీఫ్ కాలముల సప్లయి చేయ నందువల్ల పంట బాగా దెబ్బతిన్నదనేది కాదనలేరు కదా ఇకముందైనా ఖరీఫ్ టైము వచ్చిన తరువాత, పంట పెట్టిన తరువాత ఎరువులను యిస్తామని కాకుండా ఏ జిల్లాకు ఎంత యివ్వదలచుకొన్నారో ముందే తెప్పించి మే నెలలోగా పంపించాలని కోరుతున్నాను. మిగతా శాఖలు ఎట్లా వున్నా చొక్కారావుగారి శాఖ రాష్ట్రములోని ప్రతి రైతుకు సంబంధించినది. దాదాపు 27,000 గ్రామాలలోని వ్యవసాయానికి సంబంధించిన విషయములో ఉదాసీనత చేయకూడదు అప్పుడప్పుడు అడ్వైజరీ కమిటీలను వేస్తూవుంటారు. మేము చెప్పినవన్నీ వారు చాల జాగ్రత్తగా వింటారు ఆర్డర్స్ అక్కడే వేస్తారు. కాని అమలుకావడములేదు. నిజంగా మంత్రిగారి పైన చాలా నమ్మకం వుండినది. వారు గట్టిగా వెంటబడు 5-40 p. m. తారు. పని చేయిస్తారు, ఫర్టిలైజర్సు విషయంలో ప్రజలు పడుతున్న బాధలు తొలగించడానికి శ్రద్ధ తీసుకుంటారు చేస్తారని ఆశించాము, కాని ఆ ఆశ సఫలం కాలేదని విచారముతో చెప్పకతప్పడం లేదు. ఇంకొక ఘోరుణమైన విషయం వుంది. రెండు మాసాల క్రితం వరకు కూడా బస్తా ఎరువు యిస్తే దాని వెంట అమ్ముడుపోని జొన్నల ప్యాకెటు, 8.9 రూపాయల కె జి. ధర నిర్ణయం అయి నటువంటివి రైతులు మాకు అవసరము లేదని చెప్పినప్పటికి అంటకట్టారు. రెండు మూడు కే.జి.లు విధిగా యిచ్చి ఆ ఎరువులు యిస్తూ పోయారు. ఆ విషయం కమిటీలో మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. వెంటనే ఆర్డరు వేశారు, అట్లా జరగడానికి వీలులేదని. మరి ఆ ఆర్డరు పంపలేదా ? పంపినా వారు అలక్ష్యం చేశారా ? వారి వద్ద పూర్తి స్టాకు అయిపోయేవరకు అమ్మకం చేసారు. ఇంత పనికి మాలిన సరుకును మీరు ఎందుకు ఖరీదు చేయాలి ? ప్రజల మీద ఎందుకు రుద్దాలి ? ప్రజా ప్రభుత్వం అని అనిపించుకుంటున్న మీకు భావ్యమా అని ప్రశ్నిస్తున్నాను. కోరమండలు ఫ్యాక్టరీ వారు తొమ్మిది కోట్లు కేటాయిస్తే యిప్పటి ప్రొడక్షన్‌ను రెట్టింపు చేస్తామని చెప్పారు. అది సెంట్రల్ ఫ్యాక్టరీ మనకు సంబంధం లేదని మంత్రిగారు అంటారేమో. మనము అన్నింటికి సెంటరు మీదనే ఆధారపడుతున్నాము. మనకు వున్నది ఏమిటి ? ఆ కంపెనీవారు కోరిన

పద్ధతిలో మన ప్రభుత్వం సెంటరు మీద వత్తిడి తెచ్చి కనీసం 6 కోట్లు యిచ్చినట్లయితే ఆ ఫ్యాక్టరీ ఎక్కువగా వుత్పత్తి చేసి అందించడానికి వీలుంటుంది. దాని కొరకు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. రామగుండం ఫర్టిలైజర్సు ఫ్యాక్టరీ విషయములో మన ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటున్నది చెబుతూ వుంది, సంతోషం. కాని యితర రాష్ట్రాల ఫర్టిలైజరు ఫ్యాక్టరీస్‌కు ఏ ప్రకారముగా అయితే మిషనరీ, కావలసిన వస్తువులు అందుతున్నవో ఆ స్పీడుతో మన ఫ్యాక్టరీకి అందడం లేదు. ఇతర రాష్ట్రాలవారు గట్టి ప్రయత్నం చేసి తీసుకుపోతున్నారు. ఆ ప్రకారమే మనము ప్రయత్నం చేయవలసివుంది. అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి సన్నకారు రైతులకు 34 కోట్ల 40 లక్షలు 5 వ ప్లానులో కేటాయింపు చేశారు. దానిలో 50 శాతం సెంటరు యివ్వాలి, 50 శాతం మనము యివ్వాలి. ఆ పద్ధతి ప్రకారము 5 సంవత్సరాలలో సమానంగా పంచుకోవాలి. ఈ సంవత్సరానికి 2 కోట్ల 56లక్షలు మాత్రము మనముకేటాయించుకున్నాము. కేంద్రము ఆ మేరకు యిచ్చినవాడు ఆ సన్నకారు రైతులకు వుపయోగపడే రీతిగా వెచ్చించడానికి వీలుంటుంది ప్లానులో పెట్టిన ప్రకారము సంవత్సరానికి 7 కోట్లు కనీసం ఖర్చు పెట్టవలసి వుంటుంది. ఏడు కోట్లు గాకుండా 2.56 కోట్లు పెడితే అంతే సెంటరు యిచ్చినప్పటికి అయిదు సంవత్సరాలు గాకుండా యింకా రెండు మూడు సంవత్సరాలు పెంచుకోవలసి వుంటుంది. ఈ విషయములో ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కనీసం సంవత్సరానికి 7 కోట్లు వెచ్చించే ప్రయత్నం చేయడం అవసరం. పోతే 1958 లో స్థాపించిన గిడ్డంగి సంస్థ 31-3-1974 నాటికి 47 న్నర లక్షల షేడవ్ కేపిటల్‌తో వుంది. 16 సంవత్సరాలు దాని వయస్సు నిండినా యిప్పటికి అభివృద్ధి చెందలేకపోయింది. గిడ్డంగుల విషయములో సవతి తల్లి ప్రేమ చూపకుండా ఎక్కువ స్థాపించడానికి ప్రయత్నం చేయాలి. 75-76 లో తగినంత డబ్బు కేటాయించడం అవసరం. పోతే కాస్తో కూస్తో ప్రాజెక్టు దగ్గరలో వున్న ప్రాంతాలలో బుల్‌డోజర్సు వుపయోగం చాలా అవసరం. ఎగ్రో యిండస్ట్రీస్ నుండి తీసుకున్న వాటికి గంటకు 80 రూపాయలు ఛార్జి చేస్తున్నారు. పోతే బుల్‌డోజరు గడియారం 50 నిమిషాలకు గంట. అది ఎట్లా పెట్టారో లేక ఆ గడియారమును అట్లాగే తయారు చేశారో తెలియడం లేదు. అందువల్ల గంటకు 80 రూపాయలు అంటే సామాన్య మధ్య తరగతి రైతు వుపయోగించుకునే స్థితిలో లేదు. లేబరుకు ఎక్కువ ధర అవుతుందని ఏదో నాలుగైదు ఎకరాలు వున్న రైతు భూమిలో వున్న ఎత్తు భాగాలను చదను చేసుకోవాలని బుల్‌డోజర్సు కావాలనుకుంటాడు. అందుకని ఆ కిరాయ రేటును 80 రూపాయల నుండి 50 రూపాయలకు తగ్గించాలని కోరుతున్నాను. ట్రాక్టర్సు విషయం చెప్పడానికే లేదు. ప్రతి మూడు నెలలకు సెంటరు రేట్సు పెంచుతూ పోతుంది. దానివల్ల మధ్య తరగతి రైతుగాని క్రింద వున్న రైతుగాని వుపయోగించుకునే స్థితి లేదు. ప్రభుత్వమే సాధారణమైన రేట్సు మీద కిరాయ ఏర్పాటు చేసి వాటిని రైతులకు దుబాటుం అచేయాలి. ఎక్కడో జిల్లా

కేంద్రములోనే గాకుండా ప్రతి తాలూకా కేంద్రముతో కనీసం రెండు ట్రాక్టర్సు వుండేట్లు ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. పోతే స్టాఫ్‌ను గురించి చెప్పాలంటే, యీ శాఖకు అదనంగా చాలా స్టాఫ్ వుంది. స్టాఫ్ నుండి సరిగా పని తీసుకోవడం లేదని చెబుతున్నాను ఉన్న స్టాఫ్‌ను సక్రమంగా వుపయోగించకోడానికి ప్రయత్నం చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. వచ్చే సంవత్సరానికి అయినాఫర్టిలైజర్సులో లోపం సీడ్స్‌లో లోపం లేకుండా చూడాలని యీ డిమాండుకు సంబంధించినంతవరకు కోరుతున్నాను.

పోతే ఫారెస్ట్ విషయం. ఫిబ్రివరి నుండి యీ అసెంబ్లీలో ఫారెస్ట్ గురించి ఎంత గొడవ జరుగుతుందో తమకు తెలుసు. దానిని చక్కదిద్దడానికి తగినంత సిబ్బంది వుందా లేదా అని ఆలోచిస్తే వున్న దానికి పదింతలు ఎక్కువ చేసినా ఫారెస్ట్సును కంట్రోలు చేయలేదు. ఫారెస్ట్‌మీద ప్రతి గ్రామవాసి కూడా ఆధారపడి వున్నాడు. డిస్ట్రిక్షన్ జిల్లా బార్డర్స్‌లో ఎక్కువగా జరుగుతుంది. దానికొరకు, వెంగళరావుగారు హోం మినిస్టర్ గా వున్నప్పుడు నక్సలైట్స్ కొరకు పెట్టినట్లుగా, ఏదైనా పెడితే తప్ప యీ ఫారెస్ట్‌ను ఆపుజేయడం కష్టం. ప్రతి వారు ఫారెస్ట్ మీద ఆధారపడి బ్రతకడానికి ప్రయత్నం చేస్తున్నారు, దీని మీద వందలు, వేల మంది గ్రామాలలో ఆధారపడి దొంగతనంగా ఫారెస్ట్ కొట్టి బ్రతుకు తున్నారు, దీనిలో అఫిషియల్స్ కంట్రాక్టర్స్ కూడా యిన్‌వాల్వ్ అయి వున్నారు. అయితే అందరు అఫిషియల్స్ కంట్రాక్టర్స్ వున్నారని చెప్పడం కష్టం. బార్డర్స్‌లో ఎక్కువగా జరుగుతుంది. దాని గురించి మంత్రిగారు ఏదైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కమిటీని వేసి — సీనియర్ అఫిషియల్స్‌తో, పోలీసు అఫిషియల్స్‌తో వేసి — సాధ్యమైనంతవరకు కట్టుదిట్టాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తే తప్ప డిస్ట్రిక్షన్ అయిందని ఎవరినో తీసివేస్తాం. విచారణ చేస్తాం అంటే యిది ఆపబడదు. అందువల్ల ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే కఠినమైన చర్యలు తీసుకోడానికి చట్టములో అమెండుమెంటు తీసుకు రావాలి. ఆ విధంగా ఫారెస్ట్‌ను ప్రొటెక్ట్‌చేయాలి. ఎక్కడో ఎవరో తప్పు చేసి పట్టుబడితే ఆ ఉద్యోగి శిక్షించబడాలి, అయితే అతను పై అధికారి గురించి ఏదో ప్రచారం చేస్తే ఆఫీసు లోతుపాతులు చెబితే గోరంతలు కొండంతలు చేస్తే లాభం లేదు. అయితే తప్పు చేసినవారికి తప్పకుండా శిక్ష యివ్వాలి. ఏ ఆఫీసరు అయినా, చిన్నవాడు అయినా పెద్దవాడు అయినా తప్పకుండా గట్టి యాక్షన్ తీసుకోవాలి. మొగమాటానికి వెళ్లి యాక్షన్ తీసుకోకుండా వుండడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్ర పరిసరాలలో ఉన్న ఇతర రాష్ట్రాలలో ఉన్న అరణ్యాలక 4-50 p. m.
అభివృద్ధి చూస్తుంటె సంతోషంగా ఉంటోంది, మైసూరు, కేరళ రాష్ట్రాలలో కాఫీతోటలు, తేయాకుతోటలు, జీడిమామిడి తోటలు వేసి ఎక్కువగా పండించి కమర్షియల్‌గా అభివృద్ధిచెందుతున్నారు. మన దగ్గర చింతపల్లి ఏరియాలో 860 హెక్టారులలో కాఫీ తోటలు వేసి కాఫీ పండిస్తున్నారు. మనకు సిబ్బంది ఉంది. డబ్బు వుంది. మన ప్లానులో చూపించిన ప్రకారంగా రెండు లక్షల రూ.లతో

కాఫి తోటలు పెంచాలన్నప్పటికి ఆ మాత్రం అయినా కేటాయించవచ్చు. ఈ డిపార్టుమెంటు నుంచి ఆదాయం మూడు కోట్ల రూ.లు అని చూపించారు. ఆ డబ్బునుంచి ఇవి డెవలప్ చేసే ప్రయత్నం చేయాలి. అలాగయితే డబ్బు మనకు వస్తుంది, ఖర్చు అంతగా కాదు. అరకు వాలిలో మేము చూచాము. ఏలకులు, లవంగాలు దాల్చిన చెక్క అక్కడ పండె వాతావరణం ఉంది. కాని పోషించే వారు లేరని అక్కడి వారంటున్నారు అది ఫారెస్టు డిపార్టుమెంటు వారునుంచి తీసుకోని అగ్రికల్చురల్ డిపార్టుమెంటు వారు తీసుకున్నారు. అక్కడివారు నీరు సరఫరాకు పంపులు లేవు, మందులు చల్లడానికి పంపులు లేవు అంటున్నారు. అలాంటి నిరాధరణ పరిస్థితులు ఉండకూడదు. డబ్బు ఖర్చుచేసి రాష్ట్రానికి లాభం తేవడానికి ప్రయత్నం చేయాలి. మనకు సరుగుడు చెట్టు యూకిలిప్టస్ చెట్టు ఉన్నప్పటికి పందం రూ. ల లాభం వాటివలన తీయవచ్చు, చింతపల్లి ఏరియాలలో కాఫి తోటలు పెంచె వాతావరణం ఉంది. ఇప్పుడు సిలోన్ నుంచి 300 మందికాంది శీకులు వచ్చారు వారి పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం ఒక కోటి రూ.లు రుణంగా ఇచ్చారనేది ఉంది. కొన్ని కుటుంబాలకు 25 లక్షలతో కొన్ని ఇళ్లు కట్టాలి. మనకు ట్రయిబల్సు కొన్ని వేలమంది ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా కాకుండా అప్పుగా ఆ కాందిశీకుల పునరావాసానికి ఇచ్చారు. పది వాయిదాలలో తీర్చుకోమన్నారు. 900 మంది కుటుంబాలకు పునరావాసం కల్పించి కాఫి తోటలు పెంచి వారికి ఆ తరువాత అవి స్వాధీనం చేయాలన్నారు. మనం కాఫి తోటలద్వారా మన రాష్ట్రానికి సహాయం చేసుకునే పరిస్థితులలో లేము. కాని వారికి యీ ఏరియాలలో ఇవ్వాలంటె అసందిగ్ధ పరిస్థితిగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆ డబ్బు ఎయిడ్‌గా ఇవ్వాలి. కాని అప్పుగా ఇచ్చి తిరిగి చెల్లించమనడం బాగుండ లేదు. ముఖ్యమంత్రిగారు యీ విషయంలో చర్యలు తీసుకోవాలి.

ఇక బీడి ఆకుల విషయంలో ప్రభుత్వం అనుసరించె కొత్త పద్ధతి ప్రకారంగా ఎక్కువ రాబడి వస్తుంది. ఈ నాడు మన ఫారెస్టు డిపార్టుమెంటు అంచనా ప్రకారంగా చూస్తే 11,46,75,000 రూ.లు ఉంటె ఖర్చు 8,39,53,400 రూ.లు ఉంటె మిగులు 3,07,21,600 రూ.లు ఉంది, తరువాత ఫారెస్టు ప్రొడ్యూసు నుంచి 72 లక్షల రూ.లు రాబడి ఉంది. ఇంత ఫారెస్టు ఉండి ఇంత స్టాఫ్ ఉండి ఎనిమిది కోట్ల రూ.లు ఖర్చు చేస్తె పది కోట్లు రాబడి రాకపోతే యీ ఫారెస్టు డిపార్టుమెంటు ఉండి ఇంత స్టాఫ్ ఉండి ఏమి లాభము అని అడుగుతున్నాను. అందువలన యూకలిప్టస్ సరుగుడు చెట్ల పయిన ఖర్చు తగ్గించి తగ్గించనవసరం లేదు, ఎక్కడెక్కడ మైదానం ఉందో వాటికి నీరు అవసరం లేదు. కాబట్టి వర్షా కాలములో వేసి ఏ ఏ ప్రదేశాలలో డబ్బు ఎక్కువగా వచ్చేదో చూచి అక్కడ కాఫి తోటలు పండించాలి. ఎలకులు ఇప్పుడు వద్ది గ్రాములు 1-50 రూ.లు ఉంది. మనకు తగిన వాతావరణం అవి పెంచడానికి అనువుగా ఉంది. ప్రభుత్వం ఎందుకు కృషి చేయడం లేదు? అది డిపార్టుమెంటు లోపమా? మేము విచారణ చేస్తె రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇవ్వడం లేదన్నారు. లాభంగా ఉన్న వాటిపయిన ఖర్చు చేసి పండించాలి.

తరువాత ఘోరమయిన విషయం ఏమంటె కాగితం మిల్లుకు 700 ఎకరాల భూమి కౌలుకు ఇచ్చారు. ఎకరాకు పది నుంచి 30 రూ. లు తీసుకుంటున్నారు. ఇది ఘోరం. మనకు ఉన్న మూడు పేపరు మిల్సు కలిసి 55 వేల ఎకరాల భూమి కౌలుకు ఇమ్మంటున్నారు. అలాగయితె ఫారెస్టు డిపార్టుమెంటు అధోగతి పాలవుతుంది. ముఖ్యమంత్రిగారు యీ విషయం ఆలోచించాలి.

శ్రీ జె. వెంగళరావు :—వారి పెట్టుబడి రైజు చేయడానికి.

శ్రీ కె. రంగదాసు :—రైజు చేస్తున్నారు. దానిపయిన పది రూ.ల నుంచి 30 రూ.లు తీసుకుంటున్నారు పది రూ లు నుంచి 30 రూ.లు కౌలుకు తీసుకుంటె ప్రభుత్వముకు ఆదాయం రాదు. బాంబుస్ అంతా ఒక రకంగా ఉండదు. మీ డిపార్టుమెంటు బాంబుస్ కూడా వాటిలో చేరవచ్చు. ఈ మూడు పేపరు మిల్సును పోషించె బాధ్యత మనం తీసుకుని ఆ భూమి డిపార్టుమెంటు ద్వారా ఎందుకు చేయించరాదు అలాగ చెయాలని కోరుతున్నాను. తరువాత చట్టంలో ఉన్న రూల్సును మన రూల్సు చేసిన వారె ఉల్లంఘిస్తున్నారు, మేతకు రిజర్వు ఫారెస్టులో మేపుకోవాలంటె మేకకు అయిదు రూ.ల కంటె ఎక్కువ వసూలు చేయరాదన్నారు. కాని మేకకు పది రూ.లు వసూలు చేస్తున్నారు. ఈ రెంటికి ఇన్ని యీ రెంటికి ఇన్ని అని చేస్తున్నారు. ఆఫీసర్సుకు కొంత చెల్లించాలి. వారికి ఇవ్వాలి వీరికి ఇవ్వాలి అంతా కలిసి మేకుకు పది రూ.లు వరకూ కట్టాలి. అంటె సంవత్సరానికి మేకుకు 20—30 రూ.లు భరించవలసి వస్తోంది. అయిదు రూ.ల కంటె రిజర్వు ఫారెస్టులో ఎక్కువ ఉండరాదన్నారు. కాని మేకకు పది రూ.లు వసూలు చేస్తున్నారు. రశీదు మాత్రం అయిదు రూ.లకె ఇస్తున్నారు. కొన్ని సందర్భాలలో పది రూ.లుకు కూడా రసీదులు ఇస్తున్నారు. ఈ విధానం అరికట్టాలి. పెద్ద పెద్ద ఫారెస్టులలో పుల్లరులు నిర్ణయించాలి. నలగొండ మహబూబ్‌నగరులలో బ్లాక్సు ఉన్నాయి. ఈ పుల్లరులు ఉంటె ప్రభుత్వంకు 50 లక్షల రూ.లు ఆదాయం వచ్చె అవకాశం ఉంది. ఈ స్కీము గురించి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

తరువాత బెల్ కొడుతున్నారు. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు గురించిచెప్పాలి. మంత్రిగారు శ్రద్ధ తీసుకొని వీకర్ సెక్షన్స్ పేరు మీద పద్దైతే టార్గెట్ పెట్టారో 6-00 p. m. దానికంటె ఎక్కువ డబ్బు ఇచ్చారు. చాలా సంతోషం. మంత్రిగారు దీనిలో జరుగుతున్నటువంటి రభస గురించి విచారణ చేసి బయటకు తెస్తున్నారు. అది హర్షించవలసిన విషయం. కోఆపరేటివ్ డిపార్టుమెంటులో నాన్ అఫిషియల్స్ సక్రమంగా నడవడం లేదని ఎక్కడైతే స్పెషల్ ఆఫీసర్సును వేసారో అక్కడ వారు అంతకన్నా అధ్వాన్నంగా చేస్తున్నారు. డి. సి. ఎమ్. ఎస్‌ల గురించి అనేక సార్లు మీ ముందుకు వచ్చింది, ఒక్కొక్కరు 30, 40 వేలు మింగేసారు. రశీదులు కూడా లేకుండా మింగివేసారు. ఇటువంటి విషయాలలో మంత్రిగారు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఏ విషయం తలపెట్టినా త్వరలో, శీఘ్రగతిని విచారణ చేసి సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో ఇంకా స్పీడ్ అప్ చేసి హైదరాబాద్‌లో ఉన్నటువంటి సొసైటీ

అన్నింటిని అవసరమైతే ఒక కమిటిని వేసి పరిశీలన చేసి తగు చర్య తీసుకో వలసిందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. చొక్కారావు :—అధ్యక్షా, ఈ డిమాండు మీద 22 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ డిపార్టుమెంటు అభివృద్ధికి చాలా మంచి సూచనలు చేసారు. ఆ సూచనలన్నీ కూడా అమలులోకి తేవడానికి, వ్యవసాయోత్పత్తిని పెంచడానికి ప్రయత్నం చేస్తామని గౌరవసభ్యులకు నేను మనవిచేస్తున్నాను. చర్చను ముగిస్తూ శ్రీ రంగదాసుగారు ఉత్పత్తి తగ్గిందని చెప్పారు. 1973-74లో మన రాష్ట్రంలో 87 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయినది. 1970-71 లో 74 లక్షల టన్నులు ధాన్యం ఉత్పత్తి అయినది. గత 10 సంవత్సరాలలో సాధించినదానికన్నా ఎక్కువగా సాధించగలిగాము. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో రాకపోవడంవల్ల ఖరీఫు పంట చాలా చోట్ల దెబ్బతినడం జరిగింది. ఆ విషయం గౌరవసభ్యులందరికి తెలిసినదే. రబీలో వర్షాలు తరువాత పడినా దాని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రబీ ఉత్పత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసాము, గత సంవత్సరం కన్నా కూడా కొంచెము ఎక్కువ ఉత్పత్తి సాధించకలుగుతాము అనేటటువంటిది నేను మనవిచేస్తున్నాను

శ్రీ కె. రంగదాసు :—దాదాపు 5, 6 సంవత్సరాలలో సుమారు రెండు లక్షల హెక్టార్లు సాగులోనికి వచ్చిన విషయం మరచిపోయారనుకుంటాను. అది కూడా కలిపి చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :—1969-70 లో సాగులోనికి వచ్చినది పండలేదు. ఇప్పుడు పండుతున్నాయి.

శ్రీ జె. చొక్కారావు :—మన రాష్ట్రంలోని రైతాంగం యొక్క కృషిని వ్యవసాయశాఖ కృషిని నేను అభినందిస్తున్నాను. సుగర్ కేన్ కాని వేరుశెనగ కాని ప్రత్తి మొదలైనటువంటి కమర్షియల్ క్రాప్సు గత సంవత్సరంలో కన్నా యీ సంవత్సరంలో ఉత్పత్తి పెరిగింది. శ్రీ సి. వి. కె. రావుగారు మరికొందరు సభ్యులు సేద్యంయొక్క విస్తీర్ణత తగ్గిందని మనవిచేయడం జరిగింది. 1971-72, 1972-73లో కొంత తగ్గినమాట యదార్థం. 1970-71 లో 1959 కిలోల ధాన్యం ఉంటే 1973-74 లో 1653 కిలోల వరకు ఉత్పత్తి ఉంది. దీనిని చూసినప్పుడు కొంత ఆశాజనకంగా ఉంది. ఎరువుల విషయంలో కూడా సక్రమమైన పద్ధతు లలో పంపకం జరుగడానికి, రైతాంగానికి కావలసిన ఎరువులు అందజేయడానికి ప్రయత్నం చేసాము అది విజయవంతంగా సాధించాము. ఇది మన రాష్ట్రం లోని రైతాంగం కాని గౌరవసభ్యులు కాని అంగీకరిస్తున్న విషయం. ఖరీఫ్ లో ఎలాంటి లోటు జరుగకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. వచ్చే ఖరీఫ్ లో కూడా కేటాయించే దానిని గురించి నేను ఇదివరకు మనవి చేయడం జరిగింది. పంపకంలో ఇబ్బందులు ఉంటే జిల్లా కమిటీలు, సమితి కమిటీలలో కాని, జిల్లా అడ్మినిస్ట్రేషన్ లో కాని ఇంకా ఏదయినా సవరించాలంటే సూచనలు యివ్వండి. రేపు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకుంటే మన రైతాంగానికి సేవ చేసిన వారం అవుతాము. కన్సల్టెటివ్ మెంబర్సును పిలిచి క్షుణ్ణంగా చర్చిస్తాము.ఆ కమిటిలో

లేని సభ్యులు వ్రాతపూర్వకంగా ఇస్తే వారితో చర్చించడానికి సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తున్నాను. విత్తనాలు విషయంలో మనం ఇంకా ఎంతో అభివృద్ధి సాధించవలసిన అవసరం ఉంది అని గౌరవసభ్యులు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఇపుడు కేవలం విత్తనాలు ఒక డిపార్టుమెంట్ నుండి సప్లయి చేయటం జరగటం లేదు. డిపార్టుమెంట్ పక్షాన రైతుల దగ్గర నుండి, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ దగ్గర నుండి విత్తనాలు సప్లయి చేయటం జరుగుతున్నది. విత్తనాలు సప్లయి చేస్తున్నటువంటివి కొన్ని ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడ ఉన్నవి. కాబట్టి ఎక్కడయినా విత్తనాలు మొలచకపోతే వెంటనే చర్యలు తీసుకోవటానికి ముందు అటువంటి పొరపాట్లు జరగకుండా చూడటానికి ప్రయత్నం చేస్తున్నాము. దానికి ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంత శ్రద్ధ తీసుకొనటానికి మీరు చేసిన సూచనలతో ఏకీభవిస్తున్నాను. 69-70 లో 14.8 లక్షల ఎకరాలకు మనం ఎక్కువ దిగుబడి ఇచ్చే విత్తనాలు ఇస్తే, 72-73 లో 30 లక్షల ఎకరాలకు ఇస్తే—యీ సంవత్సరం 74-75 లో 63 67 లక్షల ఎకరాలకు ఇవ్వటం జరిగింది. దీనితో నేను సంతృప్తి పడటం లేదు. ఇంకా మనం ప్రతి ఎకరంలో ఎక్కువ దిగుబడి ఇచ్చే విత్తనాలు సమయానికి సరఫరా చేసి ఇంకా ఎక్కువ దిగుబడి రావటానికి మనం ఎక్కువ కృషి చేయవలసిన అవసరం ఉంది. దాని కొరకు రాష్ట్రంలో ఒక సీడ్ కార్పొరేషన్ కూడ కేంద్ర ప్రభుత్వం వరల్డ్ బ్యాంకు సహాయంతో ఏర్పాటు చేస్తున్నాము. దాని పని ప్రారంభం అయినది. ఇప్పటి నుండే వచ్చే సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు కావలసిన విత్తనాలు అవసరాలు తెలుసుకొని, ప్రతి జిల్లా నుండి ప్లాన్స్ తెప్పించి, ఏ ఏ జిల్లాలలో ఏ ఏ విత్తనాలు కావాలో తెలుసుకొని, సీజన్‌కన్నా ముందే సరఫరా చేయటానికి తగు జాగ్రత్త తీసుకోవటం జరిగిందని మనవి చేస్తున్నాను. సస్య సంరక్షణ విషయంలో—పెస్టిసైట్స్ విషయంలో కల్తీ ఉన్నదని దొరకటం లేదని, గౌరవసభ్యులు చెప్పారు. 6-10 p. m.
కల్తీ నిరోధకానికి సుమారు యీ సంవత్సరం వెయ్యి శాంపిల్స్ కూడ టెస్ట్ చేయించటం జరిగింది. 50 కన్నా పైన ఎక్కువ కేసులు పెట్టటం జరిగింది. పెస్టిసైట్స్ దొరకకపోవటం అన్న సమస్య కేవలం మన రాష్ట్రానికే కాదు, మొత్తం దేశంలో యీ యిబ్బంది ఉంది. రా మెటీరియల్—బయటి నుండి వచ్చే దానిని యీ ఫ్యాక్టరీలకు నేరుగా కేంద్ర ప్రభుత్వం వారు ఇస్తున్నటువంటి విధానం సరయినది కాదని, 50 పర్సెంట్ మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యివ్వాలనే మన రాష్ట్ర ప్రభుత్వ కోరిక వారిచేత ఒప్పించటం జరిగింది. దానివల్ల బ్లాక్ మార్కెట్ తగ్గటమే కాకుండా, కల్తీ నివారణ కూడా చాలా వరకు జరుగుతుందని మనవిచేస్తున్నాను. వచ్చే ఖరీఫ్‌కు ముందే జాగ్రత్తలు తీసుకోవటం జరుగుతుందని నేను మనవిచేస్తున్నాను. రైతుకు గిట్టుబాటు ధర ఉంటేనే ఎక్కువ ఉత్పత్తి చేసే అవకాశం కలుగుతుందని గౌరవ సభ్యులు మనవి చేయటం జరిగింది. అది అందరూ అంగీకరిస్తున్నటువంటి విషయమే. రైతుకు గిట్టుబాటు ధర కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. వారు దేశం మొత్తం దృష్టిలో పెట్టుకొని ఒక ధర నిర్ణయించడం జరిగింది. అదేరకంగా చెరకుకు కనీసధర కేంద్ర ప్రభుత్వం

నిర్ణయించినపుడు మన రాష్ట్రంలో అడ్ హాక్ ప్రెయిస్ 120 రూ. లు నిర్ణయిస్తే, నాన్ లెవీ సుగర్ అమ్ముకొంటే వచ్చిన ప్రాఫిట్‌లో 50 పర్సెంట్ రైతులకు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తే, 66 పర్సెంట్ రైతులకు యివ్వాలని మనం నిర్ణయించటం జరిగింది. అది కోఆపరేటివ్ పబ్లిక్ సెక్టారులో ఉన్న ఫాక్టరీలు ఇస్తున్నారు. ప్రయివేట్ వారు ఇవ్వకున్నా వారిని వత్తిడి చేస్తున్నాము. అందుకు శాసన రూపంగా మనం అధికారం తీసుకోవాలని, శాసనంలో మార్పు చేయాలని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలన చేస్తున్నది. ఆ పరిశీలనలో కేంద్రాన్నికూడ కొంత సంప్రతించవలసిన అవసరం వుంది. అవన్నీ పూర్తి చేసుకొని ఇపుడు యిదే శాసన సభలో దాని సవరణకొరకు శాసనం ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము. పొగాకు విషయంలో రైతు ప్రతినిధులను ట్రేడర్స్‌ను సమావేశపరచి ఒక నిర్ణయానికి వచ్చి అక్కడక్కడ గ్రేడ్‌లలో కొన్ని ఇబ్బందులు రైతులు పడుతున్నా జిల్లా కలెక్టర్ వెంట వెంటనే జోక్యం తీసుకొని చాలావరకు సహాయం రైతాంగానికి చేసే ప్రయత్నం జరుగుతున్నది. అయినా ట్రేడర్స్ అక్కడక్కడ రైతులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. ప్రతిరోజు జిల్లా కలెక్టర్ దానిమీద పర్యవేక్షణ చేస్తూ రైతులకు సహాయం చేయాలని చెప్పటం జరిగింది. ప్రత్తి విషయంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మార్కెట్‌లోకి రావాలి అని మొదటినుండి ఎంతో ప్రయత్నం చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం కొంత ఆలస్యం చేసినప్పటికి—ఈ వారం రోజులనుండి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుంటూరు ప్రకాశం జిల్లాలలో మార్కెట్‌లోకి వచ్చి కొనటం ప్రారంభించింది.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—వారు ఎంత ధరకు కొంటున్నారు? ఎన్ని వందల క్వింటాల్స్ కొన్నారో చెబుతారా?

శ్రీ జె. వెంగళరావు :—కొనటం ప్రారంభించింది అన్నారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఇపుడు ధర ఎంత పెట్టారు? ఎం.సి.వి. 5 కు ఎంత ధర పెట్టారు? గింజకు ఎంత ధర పెట్టారు? వరలక్ష్మికి ఎంతధర పెట్టారు? మీరు వాగ్దానం చేసినమేరకు ధర యిచ్చారా?

శ్రీ వి. శ్రీకృష్ణ :—గ్రోయర్స్‌కు ముఖ్యమంత్రిగారు వ్యవసాయశాఖ మంత్రిగారు 400 రూ. లు యిప్పిస్తామని వాగ్దానం చేశారు. ఇపుడు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 344 రూ. లకు కొంటున్నది. ఇపుడు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మార్కెట్‌లోకి వచ్చినందువల్ల ప్రయోజనం ఏమి ఉన్నదో ఆలోచిస్తారా? అవుట్ సైడర్స్ కొనేదానికంటె ఈ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎక్కువ ధర యిచ్చి కొనేటట్లు ఉండాలి. సెంట్రల్ గవర్నమెంట్‌కు టెలిగ్రాఫికల్‌గా చెప్పి రేటు పెంచకపోతే లాభంలేదు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఈ 344 రూ. లు కూడ ఫస్టు పికింగ్ తీసుకోరట. లాస్టు పికింగ్ తీసుకోరట. మధ్యలో ఉన్నది మంచిది—మీరు వేసుకొన్న చొక్కాలాగా బాగా తెల్లగా ఉన్నది మాత్రమే—యీ 344 రూ. లకు తీసుకొంటారట.

శ్రీ జె. చొక్కారావు :—గౌ. సభ్యులు చెప్పినట్లు ధర ఎక్కువ ఇవ్వటానికి వెంటనే కాటన్ కార్పొరేషన్ వారితో మాట్లాడుతాము. మేము కమర్షియల్ ఆర్గనైజేషన్ కనుక, మార్కెట్ దృష్టిలో పెట్టుకొని ఆ రేటున కొంటామని అనటం జరిగింది. మన వ్యవసాయశాఖ కార్యదర్శిగారు రెండు రోజులముందే ఢిల్లీకి వెళ్లి అక్కడ వున్న అధికారులతో చర్చించి రావటం జరిగింది. కాటన్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఆఫీసర్స్‌నుకూడ ఒకటి రెండు రోజులలో యిక్కడకు రమ్మనమని బొంబాయికి టెలిఫోన్ చేసి చెప్పటం జరిగింది. కాబట్టి అందుకు ప్రయత్నం చేయడం జరుగుతున్నది. గిట్టుబాటుధర ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుంది అని గౌ. సభ్యులు చెప్పినదానితో నేను ఒప్పుకొంటూ కేంద్రప్రభుత్వం మొత్తం దేశంయొక్క పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు నిర్ణయం తీసుకొంటారు అని చెబుతున్నాను. అయితే వారు ఆ నిర్ణయాలు తీసుకొనేటపుడు మనం మన దృష్టినికూడ వారికి చెప్పటం అన్నది మన రాష్ట్ర ప్రభుత్వంయొక్క బాధ్యత. ఆ బాధ్యతను మేము ఏమీ నిర్లక్ష్యం చేయటం లేదు. ఏ ఎరువులు దొరుకుతున్నాయి, ఏ ఎరువులు దొరకటం లేదు అన్నది రైతులు ఆలోచించుకోవలసిన బాధ్యత ఉన్నది. గౌ. సభ్యులు ప్రవేశపెట్టిన కట్ మోషన్స్‌ను ఉపసంహరించుకోవాలని కోరుతూ, ఈ డిమాండ్స్‌ను ఆమోదించవలసినదిగా ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— నేను చాల పాయింట్స్ రెయిజ్ చేశాను గాని రెండు పాయింట్స్‌కు రిప్లయి రాలేదు. ముఖ్యమైనవి ఏరి రెండు మాత్రం చెపుతాను. అగ్రికల్చర్ యూనివర్సిటీ రిజిష్ట్రార్ పోస్ట్‌కు రిటైర్డ్ ఆఫీసర్‌ను ఎందుకు వేశారు? మీరు అనవచ్చు. అది అటానమస్ బాడి. బోర్డ్ వేసినది అని. స్టాట్యుటరీ ప్రోవిజన్‌ను బోర్డు వాయిలేట్ చేస్తూఉంటే మీరు ఎట్లా ఓర్చుకున్నారు? 45 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని స్పష్టంగా వున్నది. గదా, మీరు ఎందుకు ఆమోదించారు? గ్రాంటు యిన్ ఎయిడ్ యూనివర్సిటీకి ఇస్తున్నారు గదా? స్టాట్యుటరీ ప్రొవిజన్ వాయిలేట్ చేసి రిటైర్డ్ అఫిషియల్‌ను వేస్తూఉంటే ఇది మంచి సాంప్రదాయం అని మీరు ఎందుకు ఊరుకున్నారు? కనీసం ఎందుకు గైడ్ చేయలేకపోయారు? ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ఈ సభలో అనేక దఫాలు చెప్పారు. ఎవరికి ఎక్స్టెన్షన్ ఇవ్వము, రీఅప్పాయింట్‌మెంట్ ఇవ్వము అని. ఎందువల్ల అంటే-యూత్ నాశనమైపోతున్నారు. ప్రమోషన్స్, అప్పాయింట్‌మెంట్స్ లేకుండా పోతున్నాయని చెప్పారు. అటువంటిది నిర్లక్ష్యం చేసి భిన్నంగా నడుచుకుంటూఉంటే చూస్తూ గమ్మునఉన్నారు. రెండవది, క్రిందటి నెల 25 వ తేదీ సాయంత్రం డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పి. ఎ. వెంకటేశ్వర్లు అనే ఆయన డిప్యూటీ డైరెక్టరుకు 4.45 పి. ఎమ్. కు ఫోన్ చేశాడు, కూడూరులో వన్ మన్త్ లీవ్ వేకెన్సీ అగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటర్ పోస్టు వుంటే అల్లూరు నుంచి ఒక ఆయనను ట్రాన్స్‌ఫర్ చేసి అక్కడకు పోస్టు చేయమన్నాడు. రాత్రికి రాత్రే ప్రొసీడింగ్సు యిస్యూ చేశారు. తెల్లవారే లోపల ప్రొసీడింగ్సు నెల్లూరుకు పోయినాయి. ఉదయం లేచి ఆయన గూడూరులో రెగ్యులర్ డిమాన్‌స్ట్రేటరుగా చేరాడు. మధ్యాహ్నం లోపల ఆయన జాయినింగు రిపోర్టు ఇచ్చి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మీటింగుకు పోయి 6-20 p. m.

వోట్ డౌన్ చేశారు. ఇక్కడ నుంచి టెలిఫోన్ పోవలసిన అవసరం ఏమి వచ్చింది? కన్‌సరన్డ్ మినిస్టర్‌గాని, ఛీఫ్ మినిస్టరుగాని ఇంటర్‌ఫియర్ అయి యినస్ట్రిక్టు చేసినట్లుగా దానిలో స్పష్టంగా కనపడుతున్నదిగదా? అల్లూరులో రెగ్యులర్ వేకెన్సి ఖాళీగా పెట్టి, వన్ మన్తు లీవ్ వేకెన్సీ ఫిలప్ చేసి ఎవరైతే ఎగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి డిఫీట్ అయినాడో, ఆ కాండిడేట్, స్వగ్రామస్థుడినే తీసుకుపోయి అక్కడ వేసి వారిద్దరిని జోడించి బడ్జెట్‌ను వోట్ డౌన్ చేశారు. నెల రోజులు కాలేదు అక్కడ ఎన్నిక అయి. ఓడిపోయిన కాండిడేట్ ఈ అఫియషిల్ సహాయంతో అక్కడ బడ్జెట్ వోట్ డౌన్ చేశారు. ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నారు? రేపు బడ్జెట్ మీటింగు అయితే ఈ రోజు సాయంత్రం యిక్కడ నుంచి టెలిఫోన్ కాల్ ఎందుకు పోయింది? డిప్యూటి డైరెక్టరు, 4.45 పి. ఎమ్. కు డైరక్టర్ పి. ఎ. యిక్కడ నుంచి ఫోన్ చేసినట్లుగా ప్రొసీడింగ్సులో కోట్ చేశారు. దాని విషయమై ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు? ఈ రెండు పాయింట్స్ క్లారిఫై చేయండి.

శ్రీ జె. చొక్కారావు:— అగ్రికల్చర్ యూనివర్శిటీలో ఉద్యోగులు అక్కడ రిటైర్ అయ్యే వయస్సు గడువు 60 సంవత్సరాలు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అక్కడ రిటైర్‌మెంట్ వయస్సు 60 సంవత్సరాలు అంటున్నారు అది వేరే విషయం. ఇంకోచోట రిటైర్ అయిన వ్యక్తిని రెండు సంవత్సరాల తర్వాత మీరు రీఅప్పాయింట్ చేశారు. ఎక్స్‌టెన్షన్ కూడ కాదు. ఇక్కడ వాగ్దానం చేసిన మాటలకు భిన్నంగా నడుచుకొన్నారని నేను ఆరోపణ చేస్తున్నాను.

శ్రీ జె. చొక్కారావు :— వ్యవసాయ శాఖకు సంబంధించిన వారిని అగ్రికల్చర్ యూనివర్శిటికి ఎలాట్ చేయడం, వారు అక్కడ ఎలాట్ అయిన తరువాత, కొంతమంది ఉద్యోగులు మేము మా ఆప్షన్ యివ్వలేదు కనుక మేము ఈ డిపార్టుమెంట్‌కే వర్తిస్తాము అని కోర్టుకు వెళ్లడం జరిగింది. అది అందరి ఉద్యోగులకు సంబంధించిన విషయం. కాని యిప్పుడు ఈ రిజిస్ట్రారుగా పనిచేస్తున్న అతను, గౌరవ సభ్యులు చెప్పిన తరువాత అన్ని వివరాలు తెలుసుకుంటే అతడు డిప్యూటి డైరక్టర్. పరిశోధన దానిమీద పనిచేస్తున్నాడు. అతను రిజిస్ట్రార్ అయినా కాకున్నా 60 సంవత్సరాల వయస్సు వరకు పనిచేసే అవకాశం యూనివర్శిటి యిచ్చినది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— 2 సంవత్సరాల క్రిందట రిటైర్ అయినాడా, లేదా? 55 సంవత్సరాలకు రిటైర్ అయినాడా, లేదా? 57వ సంవత్సరంలో రీ అప్పాయింట్‌మెంట్ యిచ్చినది. ఎక్స్‌టెన్షన్ అంటే ఒప్పుకోలేను. యధార్థం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు :— కోర్టులో ఉన్న కేస్ డిసైడ్ అయినాక దాని విషయంలో తెలుస్తుంది. రిటైర్ అయిన అతనిని రీ ఎప్పాయింట్‌మెంట్, రిజిస్ట్రారుగా

చేసినారని గౌరవ సభ్యులు చెప్పిన తరువాత నేను ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తే- నా దగ్గర ఉన్న విషయం- అతడు 55 సంవత్సరాల అయినా, 60 సంవత్సరాలు ఉండాలి అని యూనివర్శిటి పొడిగించడం జరిగింది అతను డిప్యూటి డైరెక్టర్. పరిశోధనలో ఉన్నటువంటి ఉద్యోగి. అది రిజిస్ట్రార్ పోస్టుకు ఈక్వల్ పోస్టు, అక్కడ యూనివర్శిటీవారు అర్హుడు అయినమనిషి ఉండాలని యితనికి ఆ అర్హత ఉన్నది అని యూనివర్శిటీ మంచికొరకు నియమించుకొనడం జరిగింది. అది యూనివర్శిటికి సంబంధించిన విషయం. ఇంకో ఎక్‌స్టెన్ ఆఫీసర్. వారు నాకు కూడ లెటర్ పంపారు. నేను మార్కెటింగ్ మినిష్టర్ వారికి పంపించడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—వారు ఒక పాయింట్ రెయిజ్ చేశారు. స్టాట్యూటరి ప్రొవిజన్ 45 సంవత్సరాల వయస్సున్న వారిని మాత్రమే అపాయింట్ చేయమని యున్నది. University has violated this statutory provision. Grants in aid యిస్తున్నప్పుడు ఆ రెస్పాన్స్యాకు పోయి స్టాట్యూటరి ప్రొవిజన్ యింప్లిమెంట్ చేయాల్సిన బాధ్యత గవర్నమెంట్ మీద ఉన్నది గదా? ఎందుకు ఆ స్టాట్యూటరి ప్రొవిజన్‌ను వాయిలెట్ చేశారని అడిగారు ? Whether it is a fact; if it is so, what action does the Government propose to take?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇక్కడ చెప్పేమాటలు, బైటచేసే మాటలు ఒకటికాదు. ఇక్కడ చెబితే దానిని పాటిస్తారా లేదా అని అడుగుతున్నాను. రిటైర్ పర్సన్స్‌కు ఛాన్స్ యివ్వము అని వెంగళరావుగారు, వేరే మినిస్టర్స్ కూడ చెప్పారు. అటువంటిది రిటైర్ అయిన తరువాత రియిన్‌స్టేట్ ఎందుకు చేశారు ?

శ్రీ జె. వెంగళరావు :—మేము ఇవ్వడంలేదు. గవర్నమెంటులో ఇక్కడ ఏమి ఎస్యూరెన్స్ యిచ్చామో అది యింప్లిమెంట్ అవుతుంది. ఈ పర్టికులర్ కేస్ నేను చూస్తాను.

శ్రీ నలపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇది ఈజీగా తీసుకునే విషయంకాదు. మీరుచెప్పేది ఒకటి చేసేది ఒకటి. మీరు గ్రాంట్ యిన్ ఏయిడ్ యిస్తున్నారా లేదా ? 45 సంవత్సరాల లోపు వ్యక్తినే రిజిస్ట్రారుగా వేయాలని స్టాట్యూటరి ప్రొవిజన్ యున్నది. వారు దానిని వాయిలెట్ చేశారు. చొక్కారావుగారు మిస్‌లీడ్ చేస్తున్నారు. అక్కడ ఉద్యోగిగా లేడు. రిటైర్ అయిన వ్యక్తి. రిటైర్ అయిన వ్యక్తులు ఎంతోమంది ఉన్నారు. వీరికి ఉండే విజ్ఞానం, వివేకం అన్నీ చూచి రిఎప్పాయింట్ చేసుకొన్నాము అంటే ఇంత కన్న గొప్ప వాళ్లు ఉన్నారు. అటువంటి కన్‌వెన్‌షన్ మళ్లీ ప్రారంభించే పని అయితే ఒక్కటి క్రొత్త ఉద్యోగం దొరకదు. ఒక్కరికి ప్రమోషన్ రాదు. ఘోరమైన పరిస్థితి క్రియేట్ చేస్తున్నారు. ఇది డవ విషయం స్పష్టంగా చెపుతు న్నాను. మీరు శత్రు సంహారానికి ప్రయత్నించారు. గూడూరు నా నియోజక వర్గం. ప్రతి పక్ష నాయకుడి నియోజకవర్గంలో మొందురోజు సాయంత్రం టెలి ఫోన్‌తో ఒక డిమాన్‌స్ట్రేటర్‌ను పంపించి బడ్జెట్‌ను వోట్ డౌన్ చేయించారు.

దానిని విచారణ చేయిస్తున్నానని కేవలం మాటుతో చెపుతున్నారు. నేను ఈ రెండు విషయాలమీద అసమ్మతి తెలుపుతూ వాక్ అవుట్ చేస్తున్నాను.

(At this stage, Sir N. Srinivasul Reddy staged a walk-out.)

శ్రీ జె. చొక్కారావు :—ఇది యూనివర్శిటి యిచ్చినటువంటిది. ఇచ్చిన మాట నిలుపుకోలేదని ప్రభుత్వం మీద యింత ఆగ్రహంతో నింద పెట్టడం సరైనది కాదు. గవర్నమెంటుకు సంబంధించిన దానిలో ఎక్స్టెన్షన్ యివ్వలేమని నిర్ణయము తీసుకొన్నాము గాని యూనివర్శిటి ఒక అటానమస్ బాడి. ఇతర కార్యక్రమాలలో ఎక్కడైనా అని ఉంటే దానిని మీకు చూపించి మా మీద నింద పెట్టాలి గాని, యింత ఘనమైన నింద పెడితే ఎట్లా చెప్పండి. నిజంగా మా వల్ల తప్పు అయితే నిలబెట్టి అడగండి. తప్పు లేనప్పుడు కూడ యిట్లా విసిరితే ఎట్లా చెప్పండి ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—తప్పు ఉన్నదో లేదో చూస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంక తప్పు లేదని క్లారిఫై చేయవలసిన అవసరం లేదుగదా ? ఆ టాఫిక్ క్లోజ్ చేయండి. అవసరంలేదు.

శ్రీ జె. చొక్కారావు :— నేను ఏమైనా ముఖ్యమంత్రిగారు చెప్పిన దాని మీద మాట్లాడానా ? పెద్దలు కొండా లక్ష్మణ్ గారు యిట్లా అంటే ఎట్లా చేయాలి. ఈ ఒక్క కేస్ విషయం మాట్లాడ లేదు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— ఈ మంత్రివర్గానికి బాగా హేలనగా మాట్లాడే అలవాటు యున్నది. గౌరవసభ్యులు అందరు హేళనగా నవ్వుతున్నారు. అది వారు ప్రశంస క్రింద లెక్కేస్తారు. అటువంటి ట్రెండ్ అతనిది. అతను గమనించాలి. వాయిలేట్ అయిందని చాలెంజ్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు నేను వాయిలెట్ అయినదో లేదో చూస్తాను అన్నారు. అన్న తరువాత అది యిండిపెండెంట్. గవర్నమెంట్ బాధ్యత లేదని చెప్పడం-అంటే, ఫైండింగ్ ముఖ్యమంత్రిగారి కంటె పూర్వం వారు యిచ్చినట్లు అర్థం కాకపోతే యింకేమీ యున్నది ? ముఖ్యమంత్రిగారి పేరు తీసుకోవలసిన అవసరం ఉన్నదా ? గుంభ్రం గుంభ్రం త్రిప్పి మాట్లాడే అలవాటు వదులుకోండి. మంత్రి అయి ఉండి రెస్పాన్సిబిలిటిగా మాట్లాడండి.

శ్రీ జె. చొక్కారావు :— పెద్దలు చెప్పినది నేను విన్నాను. దానికి సమాధానం చెప్పకుండా వారినే ఆలోచించుకోమని మనవి చేస్తున్నాను. మార్కెట్ కమిటి విషయంలో............

6-30 p. m. Sri Syed Hasan:—They are trying to act according to the maxim — "Head I win, tail you lose". They say the University is an autonomous body and therefore they could not interfere. There is the same autonomy for the Muslim Wakf Board and in their own interests they wanted extension of term of the Secretary but the Government said that their policy is not to give extension. What is it ?

Sri J. Vengal Rao :—Even to-day that is the policy of the Government; there is no question of extension or reappointment. I already assured the House I will examine this particular case.

శ్రీ జె. చొక్కారావు :—కాబట్టి, దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు విచారణ చేస్తామన్నారు. మొన్న నేను చెప్పిన దానిపైన నిన్న యూనివర్సిటీ నుంచి వివరాలు రావడం, దానిపై నేను సమాధానం చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీనివాసుల్ రెడ్డి గారు ఒక ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విషయమై చెప్పారు. వోటింగు విషయం చెప్పారు, అక్కడ ఆ విధంగా ఎన్నికలు. వోటింగు వుంటుందనే విషయం నాకు తెలియదు. అటువంటిదేమైనా వుంటే, దానిని గురించి తప్పకుండా విచారిస్తాము. అందువలన, దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా మనవిచేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్షా, ఈ రోజుల్లో ఇంటర్నేషనల్ మార్కెట్లో షుగర్ ధర బాగా పెరిగింది. బెల్లం కూడా పర్చేజ్ చేసి షుగర్గా కన్వర్ట్ చేసి ఎక్స్పోర్టు చేయడం గురించి ఎగ్జామిన్ చెయ్యాలని మంత్రిగారికి మనవిజేస్తున్నాను. ప్రైవేట్ ఫ్యాక్టరీస్ కాకపోయినప్పటికి, నైజాం షుగర్ ఫ్యాక్టరీ వంటివి వున్నాయి. నిజామాబాత్, జహీరాబాద్ వంటి చోట్ల ఎక్కువగా షుగర్ కేన్ వుంది, బెల్లం తయారీ కూడా వుంది కాబట్టి పర్చేజ్ చేసి ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ జె. చొక్కారావు :—గౌరవసభ్యులకు తెలుసు. నేను యీ విషయంలో నిజాం షుగర్ ఫ్యాక్టరివారిని, నేషనల్ షుగర్ ఇన్స్టిట్యూట్ వారిని కూడా సంప్రదించి, కేంద్ర ప్రభుత్వంతో వివరాలు సేకరించి దీనిని చేపట్టాలని చెప్పడం జరిగింది. వారు దాని కొరకు అన్ని వివరాలూ తెలుసుకుని అందుకు ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—ఈ హౌస్లో సంవత్సరం క్రిందట బొబ్బిలి అగ్రికల్చర్ డిమాన్స్ట్రేటర్ ఒక లారి ఫెర్టిలైజర్ పోయిందని పోలీసుకు రిపోర్టు యిచ్చాడని తెలియజేయడం జరిగింది. అది పోలేదని వారు ఫైండింగ్ యిచ్చారు. ఆ విషయమై ప్రశ్న వేస్తే మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా తప్పకుండా దీనిని విచారణలో పెడతామని చెప్పారు. మంత్రిగారు యీ ఆఫీసర్ను వెంటనే సస్పెన్షన్లో పెడతామని యీ హౌస్లో ఎస్యూరెన్స్ ఇచ్చారు రెండు మూడు సార్లు నేను వ్రాసినా, కలిసినా ఏమీ చెప్పరు. ఆయన ఇప్పటికీ అక్కడనే ఖుషీగా వున్నారు. ఏమీ చర్య తీసుకోలేదు. దీనిని గురించి మంత్రిగారు ఏమి చెబుతారు ?

శ్రీ జె. చొక్కారావు :—ఈ విషయంలో నేను ఒక ఫైల్ వస్తే కూడా సెక్రెటరీగారితో కూడా చర్చించి, ఆ విషయమై డీప్గా స్టడీ చేసి సరియైన చర్య తీసుకోమని చెప్పడం జరిగింది. తప్పకుండా, చర్య తీసుకుంటారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—చాలా సీరియస్ ప్రాబ్లెం ఒకటి వున్నది, ముఖ్యమంత్రిగారు, వ్యవసాయశాఖ మంత్రిగారు కూడా అది గమనించాలి. పది కోట్ల

రూపాయలు విలువగల టొబాకో నిలవవున్నదని, అది ఎవరూ కొనడం లేదని, దానివలన చాలా నష్టం వస్తుందని చర్చ జరిగింది. పెద్ద కంపెనీల వారు చేస్తున్నా యీ పనిని చాలా సీరియస్‌గా ముఖ్యమంత్రిగారు, వ్యవసాయశాఖా మంత్రిగారు దృష్టిలోకి తీసుకుని, దీనిలో ఇంటర్‌వీన్ అయి దీనిని పరిష్కరించవలసి వున్నది. అలాగే కాటన్ విషయం కూడా వుంది. లక్షల ఎకరాలలో వేస్తున్నారు. దీనికి సంబంధించి కూడా జరుగుతున్న దానిలో, రైతులకు అన్యాయం చేయాలని చేస్తున్న దాని విషయంలో కూడ దృష్టిలోకి తీసుకుని చెప్పవలసి వుంది. ఆ మూడు జిల్లాలు నేను తిరిగి వచ్చాను. దానిపై స్టేటుమెంటు ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు :— ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం గురించి శ్రీకృష్ణగారికి కూడా తెలుసు. దీనిపైన నేను ప్రత్యేకంగా ఇప్పుడు చెప్పేదేమీ లేదు. ప్రభుత్వం యీ విషయంలో ప్రయత్నం చేస్తున్నది.

ఒక గౌరవ సభ్యుడు :—ఇంతకుముందు నేను చెప్పిన విషయానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. సీడ్ ప్రొడక్షన్ విషయం, దాని గురించి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ జె. చొక్కారావు :—డైరెక్టర్ యీ అంశాలన్ని చర్చించి, ఒకటి రెండు రోజులలో దీని గురించి ఒక నిర్ణయం తీసుకుని, రైతులకు అన్ని విధాలా సహాయం చేసే ప్రయత్నం చేయడం జరుగుతుందని మనవిజేస్తున్నాను. ఆ విత్తనాలు మీ నుంచి తీసుకుని ఇతర రైతులకు కూడా ఇవ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీ యం. నాగిరెడ్డి :— రేటు ఎంత ?

శ్రీ జె. చొక్కారావు : — దాని గిట్టుబాటు ఎంతో పరిశీలించాలి, రైతులకు కూడా ఇబ్బంది లేకుండా నిర్ణయం జరగాలి. ఆ విషయం పరిశీలనలో వుంది.

6-40 p. m. శ్రీ సి.వి.కె. రావు:—అధ్యక్షా. ఈ బడ్జటు సెషనుకు వచ్చేముందు మా జిల్లాలోని ఒక గ్రామంలో ఎరువుల అమ్మకం విషయంలో కుంభకోణం జరుగుతున్నదనీ, బ్లాకు మార్కెటులో అధిక ధరలకు అమ్ముతున్నారనీ నేను మంత్రిగారికి బయట చెప్పాను. ఆయన వివరాలు యివ్వమని అడిగారు, నేను యిచ్చాను. ఈ డిమాండుమీద నేను మాట్లాడినాను. ఇప్పటికి వారికి చెప్పి సుమారు ఒక నెల అయింది. ఇంతవరకూ దానిమీద ఎటువంటి విచారణకూడా జరిపించలేదు. మంత్రిగారు తమ పదవిని యీ విధంగా నిర్వహిస్తుంటే యిక ప్రజల గతి ఏమి కావాలి? ఈ డిమాండుమీద మాట్లాడేటప్పుడు యీ విషయం వారి దృష్టికి తెచ్చాను. వారు ఏమి చర్య తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు:—గౌరవ సభ్యులు చెప్పడం, విజ్ఞాపన పత్రం యివ్వడంకూడ జరిగింది, వెంటనే డిపార్టుమెంటుకు పంపించి, జిల్లా కలెక్టరును

వెంటనే విచారణ చేయమని తెలపడం జరిగింది. జిల్లా కలెక్టరునుంచి యింకా ఏమీ రాలేదు. ఇప్పుడు అక్కడ బ్లాకు మార్కెటుగానీ, మరొకటిగానీ లేదు.

శ్రీ సి.వి.కె.రావు:— నేను వారికి యిచ్చి నెల రోజులైనప్పటికీ జిల్లా కలెక్టరు దగ్గరనుంచి రాలేదంటే యీ పద్ధతిలోనేనా వారు తమ డ్యూటీ నిర్వహించేది? నేను చెప్పినదానిమీద ఎంక్వయిరీ లేదు సరికదా, యిప్పుడంతా బాగానే వున్నదని వారి డిపార్టుమెంటుకు ఒక సర్టిఫికెట్ యిచ్చేయడం అగౌరవ పరచడమే అవుతుంది. ప్రభుత్వంలో బాధ్యత పొందిన మంత్రులు యీ విధంగా లెక్కలేనట్లుగా వ్యవహరించేటట్లయితే, విచారణ చేయకుండానే, అక్కడి పరిస్థితులు బాగున్నాయని చెప్పడం అగౌరవకరమైనటువంటిది. దీనికి నేను నిరసన తెలుపక తప్పదు. నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను. రాష్ట్రమంతటాకూడ బ్లాకు మార్కెటు జరుగుతోందంటున్నాను. ప్రతి బస్తాకు 4-6 రూపాయలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. మేము ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ మంత్రులు చర్యలు తీసుకొనే శక్తి లేకుండా ఉన్నారా? ఎరువుల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయి.

శ్రీ జె. చొక్కారావు:— వారు చెప్పిన కంప్లయింటుమీద నేను విచారణ చేయిస్తాను అన్నాను. ఉన్న పరిస్థితి బాగున్నదని నేనే కాదు అందరూ ఏకీభవించినదే. ఈ నాడు రబీకే కాదు, ఖరీఫ్‌కుకూడా యివ్వాలంటున్నాము. ఎక్కడైనా బుద్ధి తక్కువవాడు తప్పుచేస్తే విచారణ చేయిస్తాము. మొత్తంమీద పరిస్థితి బాగున్నదనేది అందరూ ఏకీభవించినదే.

శ్రీ సి.వి.కె.రావు:— నేను వారికి యిచ్చి నెలరోజులైంది. వారు పి.ఏ.కి యిచ్చారు. ఇప్పుడు ఏదో సాకు చెప్పి మభ్యపరచడానికి పూనుకొంటున్నారు. మంత్రిగారు తగిన చర్య తీసుకోవడంలేదు. కాబట్టి నేను వాకౌట్ చేయక తప్పదు. చేస్తున్నాను.

(శ్రీ సి. వి. కె. రావు సభనుంచి నిష్క్రమించెను)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— నా నియోజకవర్గం ఎల్లారెడ్డిలో పబ్లిక్ మీటింగులో ముఖ్యమంత్రి గారు, యితర మంత్రులు కూడా చాలామంది వుండగా ఫర్టిలైజర్సు ఊరూరుకి పంపిస్తామని చెప్పడం జరిగింది. అది ఎంతవరకూ వచ్చింది ?

శ్రీ జె. వెంగళరావు :— నేను ఎల్లారెడ్డి వెళ్ళాను. సమితి ప్రసిడెంటును అడిగాను. రబీ ప్రోగ్రాముకు బాగా వాడ్చాయని నాతో చెప్పారు. వారి నియోజకవర్గములో నేను రెండు ఊళ్లు తిరిగాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— సుగర్ ఇండస్ట్రీ చాలా ప్రోఫిటబుల్ ఇండస్ట్రీ. దీనిని ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటే డీల్ చేస్తోంది. రాజ్యాంగంలో యూనియన్ లిస్టులో గానీ, కాంకరెంటు లిస్టులో గాని సుగర్ సబ్జక్టు లేదు. ఇది స్టేటు సబ్జక్టు. ఇంత లాభం వచ్చే యీ సబ్జక్టును మన రాష్ట్ర ప్రభుత్వమే ఎందుకు నిర్వ

హించకూడదు ? ఇది పాలసీ మాటరు. దీనిని గురించి వారు సమాధానం చెప్పడం లేదు.

శ్రీ జె. వెంగళరావు :—ఇది కాంకరెంటు సబ్జక్టు. మన ఇష్టం వచ్చినట్లు చేయడానికి లేదు.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :—నేషనల్ సీడ్ కార్పొరేషన్‌లో ఏ సీడ్ కావాలంటే ఆ సీడ్ దొరుకకుండా వుంటోంది. స్టేట్ సీడ్ కార్పొరేషను ను పెడతామన్నారు. అదివేగంగా ప్రారంభిస్తారా ? నేషనల్ సీడ్ కార్పొరేషన్‌లో దొరకలేదని ప్రయివేటుగా కొంటే హైబ్రిడ్ మెయిజ్ 6 కె. జి. లకు 5 న్నర కె. జి. లే యిస్తాడు. ఫిర్యాదు చేస్తే యిది నేషనల్ సీడ్ కార్పొరేషనుది కాదని జవాబు పంపారు. దీనిని గురించి మంత్రి గారు ఏమి చెబుతారు ?

శ్రీ జె. చొక్కారావు :—ఇటువంటి లోపాలుంటే సరిచేసి మంచి విత్తనాలు సప్లయి చేయాలని ప్రయత్నము చేస్తున్నాము.

Chairman :—Now the Minister for Marketing will reply.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈ డిమాండు మూవ్ చేసినది చొక్కారావు గారు. ఇప్పుడు వీరు ఎందుకు జవాబు చెబుతారు ?

శ్రీ వి. మహేంద్రనాథ్ (అచ్చంపేట ఎస్. సి.) :—అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం వారు యీ బడ్జెటు రూపొందించడంలో బడ్జెటు పర్‌ఫార్మెన్స్ పేరుతో ఒక పద్ధతి ప్రవేశపెట్టారు. ఆ పద్ధతి ననుసరించి గవర్నమెంటు ఫంక్షనింగును గ్రూప్పుగా విభజించే ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సూచనల ననుసరించి మార్కెటింగు వ్యవహారాలను వ్యవసాయ శాఖలో అనుబంధ శాఖగా నిర్మాణం చేయడం జరిగింది. అందువల్ల, ఇతర రాష్ట్రాలలో వలెనే ఇక్కడ కూడా మార్కెటింగు వ్యవసాయ డిమాండులో చేర్చడం జరిగింది, గౌరవ సభ్యులు దీనిని గురించి వేరే అభిప్రాయపడకూడదని మనవి చేస్తున్నాను.

మార్కెటింగు వ్యవహారాల గురించి గౌరవ సభ్యులు అనేక విషయాలు చెప్పారు. అగ్రికల్చరు మంత్రిగారు జవాబు చెప్పిన తరువాత మార్కెటింగుకు సంబంధించి చెబుదామని నేను లేచాను. ఒకవేళ గౌరవసభ్యులు ఈ విషయాలు వినవలసిన అవసరం లేదనుకుంటే నేను కూర్చుంటాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, నేను ఆనాడే ఈ అబ్జక్షన్ రెయిజ్ చేశాను. ఈ డిమాండును మూవ్ చేసిన చొక్కారావు గారు సభలో వున్నారు. వారు మూవ్ చేసినప్పుడు మార్కెటింగు మినిస్టరు కూడా సభలోనే వున్నారు. అప్పుడు మీరు కూడా చెప్పారు. మరి యీ రెండు రోజులలో వలెనే నేను రిప్లయి యిస్తానని వీరు అంటున్నారు. ఈ గొడవలన్నీ ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు :—మార్కెటింగు విషయాల గురించి మంత్రి గారు సమాధానం చెప్పాలని లేచారు. ఆల్ ఇండియా సిస్టములో యీ విషయం వ్యవసాయంలో వస్తుందని చెప్పారు. వారిని జవాబు చెప్పవద్దంటే మానేస్తారు.

కానీ గౌరవసభ్యులు చెప్పిన విషయాల మీద వారు సమాధానం చెబుతారు. ఓపికగా వినాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అధ్యక్షా, మార్కెటింగు వ్యవహారాలకు సంబంధించి 6 గురు గౌరవసభ్యులు మాత్రం మాట్లాడినారు. వెంకటరత్నం గారు మార్కెటింగు వ్యవహారాలకు సంబంధించిన శాసనం చాలా లోప భూయిష్ట ముగా వుందనీ, ఇందులో కొన్ని మార్పులు అవసరమనీ, యాక్టుననుసరించి నిర్మాణం చేయబడ్డ కమిటీలలో అధిక సంఖ్యాకులు నామినేట్ చేయబడుతున్నా రనీ, కొద్దిమంది మాత్రమే ఎన్నిక చేయబడడం జరుగుతున్నదనీ, యాక్టును సవ రించవలసిన అవసరమున్నదనీ చెప్పారు. శ్రీనివాసులురెడ్డి గారు యీ వ్యవ సాయ మార్కెటింగు కమిటీలలో కొంతమంది అధికారులను నామినేట్ చేయడం సమంజసం కాదు, దానిని గురించి ఆలోచించవలసిన అవసరమున్నది అని చెప్పారు. భాస్కరరావు గారు రైతులకు సదుపాయాలు కల్పించే నిమిత్తం యీ మార్కెటింగు వ్యవస్థను చైతన్యవంతం చేయాలని చెప్పారు. కాసా నారాయణగారు యీ సహకార మార్కెటింగు సంస్థలు కొనుగోలు చేసే వ్యవ సాయోత్పత్తుల ధరలను స్థిరీకరించే ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, రాబోయే ఏప్రిలు మాసాంతంలోగానే ఒక రాష్ట్రస్థాయి చర్చా గోష్ఠి ఏర్పాటు చేయబోతున్నాము. అందులో శాసనసభ్యులు, మార్కె టింగు కమిటీల అధ్యక్షులు, వర్తక సంఘాల ప్రతినిధులు, అనుభవజ్ఞులైన పెద్దలు పాల్గొనేటట్లుచేసి అందులో వారు వెలిబుచ్చే అభిప్రాయాలు, యిప్పుడు సభ్యులు అంద చేసిన సూచనలూ తీసుకుని కూలంకషంగా చర్చించి యీ యాక్టుకు సంబంధించిన రూలులో అవసరమైన మార్పులు చేయడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను 6-50 p. m. ఈ సూచనలు చేసిన సభ్యులందరూ రాష్ట్రస్థాయి చర్చా గోష్ఠిలో పాల్గొని తగు రీతిగా విజయవంతం చేయాలని కోరుతున్నాను. కొంతమందికి అవకాశం ఉందో లేదో, అందులో పాల్గొంటారో లేదో, అని అతి తొందరగా ఒక ప్రశ్నావళిని రూపొందించడం జరుగుతోంది. దానిని సభ్యులందరికి అందచేస్తున్నాము గోష్ఠిలో పాల్గొనలేని సభ్యులు కాని మార్కెటింగు కమిటీ అధ్యక్షులు కాని వర్తక సంఘ ప్రతినిధులు కాని తమ అభిప్రాయాలను అందచేస్తే ఈ రూపంలో ఈ సమస్య చర్చించడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. ఎమ్. నాగిరెడ్డిగారు, శ్రీనివా సులురెడ్డిగారు, వెంకటరత్నంగారు పోగాకు, ప్రత్తి ఉత్పత్తుల అమ్మకంలో మార్కెటు ఫీజు వసూలు చేస్తున్నారు కాని దానికి తగినన్ని సదుపాయాలు కలి గించడం లేదని చెప్పారు. ఇప్పుడు అమలులో ఉన్న పొగాకు మార్కెట్లలోను ప్రత్తి మార్కెట్లలోను సదుపాయాలు కల్పించబడ్డాయి. ఇంకా మరికొన్ని సదు పాయాలు కల్పించవలసిన అవసరం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోడం జరుగుతోంది. ఫీజు విషయంలో హైకోర్టులో అనేక మైన రిట్లు వేయడం జరిగింది. హైకోర్టు ప్రభుత్వ చర్యను సమర్థించడం జరిగింది. మార్కెటు ఫీజు కలెక్షన్ న్యాయ సమ్మతం కాదని చెప్పడం న్యాయం కాదు. ఐనప్పటికి ఇంకా ఇందులో చర్చించవలసిన, అర్థం చేసుకోవలసిన అంశాలుంటే అతి

తొందరలో జరుగనున్న చర్చా గోష్ఠిలో ఈ సమస్యలను సమగ్రంగా చర్చించుకో వచ్చునని మనవిచేస్తున్నాను. పొగాకు, ప్రత్తి ధరలను గురించి ఇప్పుడే వ్యవ సాయ మంత్రి గారిని అడిగారు. 7-3-75 వరకు నాకు అందిన సమాచారాన్ని తెలియచేస్తాను. 1974 లో గుంటూరులో ప్రత్తి కనిష్ట ధర రు. 300 ఉంటే ఇప్పుడు రు. 320 లు ఉన్నది. గరిష్ట ధర 1974 లో రు. 550 ఉంటే ఇప్పుడు రు. 350 ల వరకు ఉంది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— ఇవి ఎప్పటి ధరలు ? క్రితం సంవత్సరానివా ?

శ్రీ పి. మహేంద్రనాధ్ :— మీకేమైనా ధరలు తెలుసునా అని అడిగారు. 7-3-75 నాటికి ఉన్న ధరలు గురించి మాకు అందిన సమాచారం చెబుతున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— మేము అదే అంటున్నాం. మంత్రిగారు చెప్పిన ధరలు ఈ సంవత్సరానికి క్రితం సంవత్సరం కంటె తక్కువగానే ఉన్నాయి, ఖర్చులు పెరిగాయి.

శ్రీ పి. మహేంద్రనాధ్ :— రైతులకు నష్టం లేకుండా చేయాలని ప్రభుత్వ స్థాయిలో సెక్రటరీ గారిని ఢిల్లీకి పంపి అన్ని విధాలా కృషి చేస్తున్నాము. వ్యవసాయ శాఖా మంత్రి గారు కూడా సెలవిచ్చారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— క్రితం సంవత్సరం ప్రత్తికి రు. 550 లు రేటు ఉంది అంటున్నారు కదా.

శ్రీ పి. మహేంద్రనాధ్ :— మాకు అందిన సమాచారం చెబుతున్నాను. పొగాకుకు సంబంధించిన ధరలు బాగానే ఉన్నట్లు సమాచారం అందచేయబడింది. 1975లో పొగాకు గ్రేడ్ 15కు కనీస ధర రు. 800 లు, గరిష్ట ధర 850 లు. గ్రేడ్ 25కు కనీస ధర రు. 550లు, గరిష్ట ధర రు. 600లు. గ్రేడ్ 35కు కనీస ధర రు. 330 లు, గరిష్ఠ ధర రు. 350 లు. గ్రేడు 55 కు కనీస ధర రు. 240లు, గరిష్ఠ ధర రు, 300 లు. గ్రేడు 85కు కనీసధర రు. 70లు. గరిష్ట ధర రు. 120 లు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఏ సాయిల్‌కు చెందిన ధరలు ఇవి ?

శ్రీ పి. మహేంద్రనాధ్ :— సాయిల్ విషయం లేదు. గ్రేడింగ్ బట్టి.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— కొద్దిగా వివరణ చెబుతాను. బ్లేడర్సుకు రైతులకు—

శ్రీ జె. వెంగళరావు :— సాయిల్ సంగతి వ్యవసాయ మంత్రి గారు చెబుతారు. మార్కెటింగ్ కమిటీలు, రేట్లు ఈయన చెబుతారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— లైట్ సాయిల్‌కు మిగతా వాటికి రేట్లలో తేడా ఉంటుంది.

శ్రీ పి. మహేంద్రనాధ్ :— గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, నేను మార్కెటింగ్ వివరాలు మాత్రమే చెప్పగలుగుతాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ధరలు రేడియో చదివినట్లు చదువుతారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—రేడియోలు రోజూ వినేదే. వాటిని చెప్ప వలసిన అవసరం లేదు: పొగాకు కొనే కంపెనీలు మార్కెటులోనికి వచ్చాయి. 21.65 మిలియన్ల కేజీలు కొనుగోలు చేయడం ఇప్పటికే జరిగింది. మిగతా కొనుగోలు దారులు మార్కెటులోనికి వస్తున్నారు. అందువల్ల పొగాకు విషయం పెద్దగా భయిపడవలసినఅవసరం లేదు. ఇటీవల భారత ప్రభుత్వంవారు పార్లమెంటులో ఒక బిల్లును ప్రవేశపెట్టి మార్కెటింగు బోర్డు నిర్మాణం గురించిశాసనం చేయడం జరిగింది. బహుతొందరగా పొగాకు మార్కెటింగు బోర్డు వారు ముందుకు వచ్చి రైతులను కాపాడతారని ఆశించడం జరుగుతోంది. శ్రీనివాసులు రెడ్డిగారు ఒక ఆక్షేపణ చేసారు. ఒక విస్తరణాధికారి గూడూరు మార్కెటింగు కమిటీలో బడ్జెటును వోట్ డౌన్ చేసారని వారు చెప్పారు. ఈ విషయమై 6-3-75న ప్రభుత్వానికి రిపోర్టు అందింది. వెంటనే డైరక్టరు స్థాయిలో చర్యలు తీసుకోడం జరిగింది. డిప్యూటీ డైరక్టరు గారిని విచారించి రిపోర్టు పంపాలని కోరడం జరిగింది. వారి నివేదిక రాగానే శాసన రీత్యా తగు చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను. ఈశ్వరీబాయిగారు రైజ్ చేసిన ఒక పాయింటుకు మొదట్లోనే సమాధానం చెప్పాను. వారు మరొక మాట అడిగారు. మార్కెటింగ్ డిపార్టుమెంటు వద్ద ఏవైనా వ్యవసాయ ఉత్పత్తుల గురించి సర్వే చేసిన నివేదికలున్నాయా అన్నారు. అధ్యక్షా, ఉన్నాయి. పూలు, బంగాళాదుంపలు, ద్రాక్ష, ఆముదాలు వీటిని గురించి తగు విధంగా పరిశోధన చేసిన తరువాత నివేదికలు సిద్ధం చేయడం జరిగింది. అచ్చువేయబడ్డాయి. గౌరవ సభ్యులకు కావాలంటే అందించే అవకాశం ఉంది. వెంకటరత్నం గారు మరొక మాట చెప్పారు. మార్కెటు ఫీజు కలెక్ట్ చేయడం గురించి చెప్పారు. దానికి ఇప్పుడే సమాధానం చెప్పాను. తరువాత శ్రీ కె. నారాయణగారు గొర్రెల అమ్మకానికి మార్కెటువసతి 7-00 p.m.
లేదన్నారు. మునిసిపల్ మార్కెట్లు అంబర్ పేటలోను, జియాగూడలోను, ఉన్నవి. మార్కెటింగు డిపార్టుమెంటు తరఫున అలాంటి చర్య తీసుకోలేదు. ఈ విషయం ఆలోచిస్తానని మనవిచేస్తున్నాను. భాస్కరరావుగారు యార్డులకు స్థల సేకరణలో ఆలస్యం అవుతోందన్నారు. స్థల సేకరణలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకుంటాము. అంతేకాకుండా అక్కడక్కడ మార్కెటింగు కమిటీలలో కొన్ని అక్రమ పద్ధతులున్నవి వాటిని అరికట్టాలన్నారు. ఈ విషయం కూడా తగు చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను. ఇంతకంటె చెప్పవలసిన అంశాలు ఏమీ లేవు. నిర్మాణాత్మకమైన సలహాలు యిచ్చినందుకు గౌరవసభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ డిమాండును బలపరచాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, మార్కెటు సెస్సు అనేది ఫెసిలిటీస్ కలిగించినందుకు వసూలు చేస్తారు. కాని టుబాకోకి సంబంధించినంతవరకు అది అసలు మార్కెటుకే రాదు. వారు చేసే సదుపాయం ఏమీ లేదు. దానిమీద సెస్సు వసూలు చేయడం యిల్లీగల్. హైకోర్టు యిచ్చిన జడ్జిమెంటు

ప్రభుత్వానికి అనుకూలంగా ఉందన్నారు. అది సరి కాదు. వారు జడ్జిమెంటు చదవలేదనుకుంటాను. సర్వీసు చేస్తుంటే సెస్సు వసూలు చేయవచ్చునని, సర్వీసు చేస్తున్నారా లేదా అనేది క్వశ్చన్ ఆఫ్ ఫ్యాక్ట్ కనుక లోవర్ కోర్టు డిసైడ్ చేయాలనీ తీర్పు యిచ్చారు.

శ్రీ జె. వెంగళరావు :—ఆంధ్రి ఏరియాలో మార్కెటింగు కమిటీలు చాలా బాల్య దశలో ఉన్నవి. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు తెలంగాణాలో మంచి ఫెసిలిటిస్ ఉన్నవి. ఆంధ్రి ఏరియాలో ఎరేంజిమెంట్సు చేస్తున్నారు. సర్వీసు చేస్తే సెస్సు వసూలు చేస్తారు, లేకపోతే లేదు. మార్కెటింగ్ యార్డుకి తేవడానికి అలవాటు చేయాలి.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—టొబాకో మార్కెటు యార్డుకి రావడంలేదు. అది ముఖ్యమంత్రిగారికి తెలుసునా?

శ్రీ జె వెంగళరావు :—నాకు తెలుసును, పోవడంలేదని. కాని ఆక్టు ప్రకారం పోవాలి. ఫెసిలిటీస్ అన్నీ చేయాలి. అక్కడికి పోయి తీరాలి. అది చేద్దాం. మాట్లాడుదాం.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ఫెసిలిటీస్ యిచ్చేవరకు సెస్సు వసూలు చేయకుండా ఉంటారా?

శ్రీ జె. వెంగళరావు :—లాస్టియర్ ఇబ్బందిఉంటే తీసివేశాము. ఇప్పుడు ఆలోచిస్తాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—వసతి లేదన్నారు. గుంటూరులో నాలుగు యార్డ్సు ఉన్నవి.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— వారు చెప్పినది కరెక్టుకాదు. అక్కడ గొడౌన్సు మిర్చికి సంబంధించినవే కాని టుబాకోకి కావు. లేవని ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు.

శ్రీ జె. వెంగళరావు :—వారు అడిగింది చూస్తాము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—సమాచారం కొంత కాల్ అటెన్షన్ మోషను వచ్చినప్పుడు తెప్పించాను. కౌన్సిలులో వచ్చినప్పుడు ఆఫీసరు ధృవీకరణ చేసి రిపోర్టు యిచ్చారు కనుక అది నూటికి నూరు పాళ్లు నిజం.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—అక్కడ టుబాకోకి సంబంధించినంతవరకు ఫెసిలిటీస్ లేవని చెప్పాను. ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకున్నారు.

శ్రీ జె వెంగళరావు :—మీరు ఎప్పుడో అడిగిన దానికి ఫోగట్టా తెప్పించారని చెప్పారు. గౌరవసభ్యులు చెప్పినది చూస్తానని చెప్పాను కదా.

Sri Ibrahim Ali Ansari :—Sir, I am very much thankful to several Hon'ble Members who participated in the discussions on Forests and gave some very valuable suggestions and made constructive criticism.

I would like to assure the Hon'ble Members that we would do our best to improve and take up the afforestation on a very large scale, as suggested by several Hon'ble Members.

Sri Nagi Reddy suggested inspection of areas with a view to take a decision on the reservation of those areas which are fit for cultivation. I would like to mention that long back in the year 1972, all such areas which had no forest growth and fit for cultivation were jointly inspected by the Conservators of Forests, D R.O. and Collector. They have submitted a Report to the Government. On receipt of that Report Government has already taken action for afforestation of 1,80,000 acres. I would request the Hon'ble Members not to press it further.

Srimati J. Eswari Bai has also suggested the same thing ; and my reply is same to her.

Sri Syed Hasan mentioned a slapping incident by D.F.O. Adilabad This matter was enquired into and has been found 'not correct'. Another thing mentioned by him was about the construcrion of pillars to boundary. An enquiry was conducted and action is being taken.

Sri Appana Dora wanted that the Departmental activities of the Forest Department should be stepped up and deforestation should be taken up. This would deprive of huge money. Therefore, I say it would be proper.

Sri Raja Shekara Reddy suggested forming of a Forests Corporation Very soon this will be done. As regards the revision of the pay scales of subordinate services, I may say that the proposals are pending with the Pay Commission. Once a decision is taken by the Commission, we would be able to do something. He also wanted to nationalise the Timber Trade. We have already taken steps in that direction, and Departmental people are being trained throughout the State. To start with 3-4 Divisions would come up.

Sri Damodhar Reddy asked that uneconomic plantation should not be taken up in Karimnagar. He mentioned of a plot which was taken up and which proved uneconomical Actually, this was taken up under the Drought Relief Programme-naturally then something had to be taken up to provide relief and employment. All the same it may be said that it was not so very uneconomical.

Sri Gopayya pointed out of a 800 acres area of reserve forest which had no trees, and wanted that this could be deforested in favour of Tribals. I do not think we could agree to that.

Only one Hon'ble Member, Sir Ranga Dass was very considerate towards us and gave some very valuable suggestion for the improvement of forests and better training of officials. We welcome this suggestion and try to work on it. He has also suggested amendment of the Forest Act. If necessary, that may be done. He has also mentioned about Araku and Chintapally, where there is great potential for coffee plantation. We have already taken up coffee plantation and it is done to the extent of nearly 21,500 acres. We also want to take up another area which is a suitable one. A Scheme has already

been submitted to the Government of India for their assistance. As soon as this Scheme is approved we will be able to take up another 2,090 acres-

7-10 p.m. श्रीमती जे. ईश्वरी बाई :— मैंने पहले भी कहा है कि आपले डिपार्टमेंट में बहुत करपशेन है । लोग झाड काट कर खा जाते हैं । गवर्नमेंट का लाखों रुपया नुकसान हो रहा है ।

شری محمد ابراهیم علی انصاری!— مجھے پہلی دفعہ معلوم ہوا کہ انسان بھی جھاڑ کھاتے ھیں -

శ్రీ జె. వెంగళరావు :—కరప్షన్ వుంది. కాని అంత స్వీపింగ్ రిమార్క్స్ ఫలానా వారి గురించి అనకూడదు. దాని కోసము ఫ్లయింగ్ స్క్వాడ్స్ వేశారు. కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. స్వీపింగ్ రిమార్క్స్ మంచిది కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సి. సి. యఫ్. గా 13 సంవత్సరములుగా వారినే ఎందుకు వుంచారు ? ఆదిలాబాదు పోయి చూడండి అని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు —వారు చెప్పిన పాయింట్ వరకు ఒప్పుకొన్నాము. అట్లాం స్వీపింగ్ రిమార్క్స్ చేస్తే ఎట్లా ?

Sri Syed Hasan :—In the course of speech, I mentioned a fact I had written to the Government about the corruption of a Joint Secretary of the Forest Department and the Chief Secretary has written to me that enquiry has been instituted about one year back. No reply has been given on that.

Sti Mohd, Ibrahim Ali Ansari :—I am not in the know of it.

Sri Syed Hasan :—I could not follow you.

Sri Mohd. Ibrahim Ali Ansari :—I am not in a position to say bacause Hon. member has written directly to the Chief Secretary and what action the Chief Secretary has taken, I don't know.

Sri Syed Hasan :—It is a mattrr to know. It is necessary for you to find out.

(No reply)

Sri D. Venkatesam :—Hon. Minister was kind enough to inform this House and it is the first time to know that the Forest Department are eating the trees. In this connection we have requested the Government to allow the goats and have the pullerage, because you are encouraging to book the penalties. Your Flying Squad want only fixes some quota to each Ranger and each D.F.O. Knowing fully well that the goats are being reared in the forest and knowing fully wrll that they are squeezing the blood of the ryots by fixing the quota for the officials to book the cases, Why should not the Government allow the goats and have the pullerage ?

Sri Mohd. Ibrahim Ali Ansari :—It is impossible for us

to allow the goats to graze in the forest, because there is no generation left.

Sri D. Venkatesam:—Does he know as per the census how many lakhs of goats are rared in this region, specially in our State? As per our conception, there are nearly some 60 lakhs of goats. These are reared in our forests. The Mamuls that are being paid by the ryots are shared by the departmental people. So in this connection, why the Government is not so considerate to see that these goats are allowed in the plots where eucalyptus, plantation and other plantations are not touched by the goats. Is there any consideration by the Government?

Sri Mohd. Ibrahim Ali Ansari:—We have set apart one or two areas only for goat grazing. Beyond that it is impossible for us to allow the goats to graze.

Mr. Speaker:—Now the Minister for Co-operation will reply.

శ్రీ బి. సుబ్బారావు :—అధ్యక్షా, సహకార పద్దుపైన గౌరవ సభ్యులు చాల మంచి సలహాలను యివ్వడం జరిగింది. వారందరిని హృదయ పూర్వకముగా అభినందిస్తున్నాను. కో ఆపరేటివ్ మూవ్‌మెంటు అనేది పవిత్రమైన నాన్ అఫిషియల్ మూవ్‌మెంట్, పీపుల్స్ మూవ్‌మెంట్. మన రాజ్యాంగములో పెట్టుకొన్నాము. సోషలిస్ట్ సమాజ స్థాపనకు, వెల్ ఫేర్ స్టేటు నిర్మాణము కోసము పునాది వంటిది. ఉన్నవారికి లేనివారికి మధ్య వున్న అగాధమును పూడ్చి ఎకనామిక్ సోషల్ జస్టిస్‌ని తీసుకురావడానికి ఇంతకంటే మరొక సాధనము లేదని మనవి చేస్తున్నాను. The Co-operative movement is the only effective instrument to economic and social justice for weaker sections. అందుచేత ఇది పవిత్రమైన మూవ్‌మెంటు. ఇది జయప్రదము కావడానికి ఆఫీషియల్స్ కాని, నాన్ అఫీషియల్స్ కాని చిత్త శుద్ధితో పని చేయాలి. నీతి నిజాయితీతో పని చేయాలి. నిస్వార్థ దృష్టితో పని చేయాలి. అప్పుడే మనము సాధించదలచుకొన్న లక్ష్యాలను సాధించగలుగుతాము. We want both officials and non-officials to work with a high sense of honesty, integrity, and service. అప్పుడే మనము ఆర్జించదలచుకొన్న లక్ష్యాలను సాధించగలుగుతాము. కో ఆపరేటివ్ సంస్థలు ఒకప్పుడు రైతులు తమ పాత బాకీలను తీర్చుకొనడానికి ఋణాలు యివ్వడానికి వున్న మూవ్‌మెంటు. ఈ మూవ్‌మెంటు ఆర్థిక వ్యవస్థలో ప్రగతి సాధించినది. మార్కెటింగ్, ప్రొసెసింగ్, కన్‌స్యూమర్స్, హౌసింగ్, ఫార్మింగ్, వీకర్ సెక్షన్స్ ఇన్ని రంగాలలో ఈ సహకార ఉద్యమము వ్యాపించినది. ఇన్ని రంగాలలో వ్యాపించినప్పటికి బ్యాంకింగ్ యాక్టివిటీ అగ్రికల్చరల్ క్రెడిట్‌గా వుండిపోయింది. మన రాష్ట్రము వ్యావసాయిక రాష్ట్రము. నూటికి 80 మంది వ్యవసాయముపైన ఆధారపడివున్నారు. అగ్రికల్చరల్ ఎకానమీ స్ట్రాంగ్‌గా వుంటే కాని మన దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టముగా వుండదు. కష్టపడి, భూమి దున్ని పంటలు పడించే రైతులకు షార్ట్ టరమ్, మీడియం టరమ్ లోన్స్ అవసరమైనపుడు, సకాలములో కావలసిన క్రెడిట్ అందించే బాధ్యత, పూచి ప్రభుత్వము మీద వుంది. సుమారు 15,000 ప్రైమరీ సొసైటీలు వున్నాయి. దాని ద్వారా

రైతులకు షార్టుటరమ్ క్రెడిట్‌ని ప్రొవైడ్ చేస్తున్నాము. ఏవరేజిన చూస్తే గత 5 సం.లలోను 25 కోట్ల వరకు యిచ్చాము. రైతులకు కావలసిన మొత్తము రిక్వైర్‌మెంటులో ఇది చాల తక్కువే అని చెప్పక తప్పదు. దీనిని రెవ్యూ చేయడం జరిగింది. పాతకాలపు ప్రొసీడ్లను, పాలసీలను మార్పు చేశాము. బ్యాంక్స్ యొక్క ఎఫిషియెన్సీని పెంచడము జరిగింది. దానివల్ల 1974-75 లో 40 కోట్ల వరకు షార్టుటరమ్ లోన్‌గా ఇవ్వడం జరిగింది. నాగార్జునసాగర్, పోచంపాడు, కృష్ణా, గోదావరి డెల్టా ఏరియాస్‌లోను, ఇతర ప్రాంతాలలోను రబీ సీజనులో యివ్వడం జరిగింది ప్రొడక్షను పెంచవలసిన అవసరము వుంది .దాని కోసము ఈ షార్టుటరమ్ క్రెడిట్ ఇచ్చాము. రాబోయే సంవత్సరాలలో ఇంకా ఎక్కువ క్రెడిట్ యివ్వాలనే దానికి కార్యక్రమమును రూపొందించడము జరుగుతున్నది. షార్టు టరమ్ క్రెడిట్ రైతులకు చాల దగ్గరగా వుండవలసిన అవసరము వుంటుంది మన రాష్ట్రములో 195 తాలూకాలు వున్నాయి. ప్రతి తాలూకా కవర్ చేయాలనే ఉద్దేశ్యములో వున్నాము. ఇప్పటికి 140 తాలూకాలు కవర్ అయినవి. తక్కిన తాలూకాలు డిసెంబరులోగా కవర్ అవుతాయి. 50 శాతము క్రెడిట్ స్మాల్ ఫార్మర్స్‌కి ప్రొవైడ్ చేశాము. అగ్రికల్చరల్ ఆపరేషన్స్‌కి షార్ట్ టరమ్ లోన్స్ ఎంత అవసరమో భూమి బాగుచేసుకొనడానికి లాంగ్ టరమ్ కూడ అంత అవసరము. మన రాష్ట్రములో 184 యల్. యమ్. బి.లు వున్నాయి. దాని ద్వారా భూముల మరమ్మత్తుకు, ఆయిల్ ఇంజన్స్‌కి, ఎలక్ట్రిక్ మోటార్స్. పంప్ సెట్స్. తోటల పెంపకానికి లాంగ్ టరమ్ లోన్స్ యిస్తున్నాము. మనదేశము వ్యావసాయిక దేశమైనప్పటికి రైతులు వ్యవసాయముపైన ఆధారపడితే ఎకనా

7-20 p. m. మిక్‌గా వుండదు. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులలో పంటలుపండక యిబ్బంది పడుతూవుంటారు. అందువల్ల దీనికి సబ్సిడరీ వృత్తులు వుండడం అవసరం. డైరీ ఫార్మ్స్, పౌల్ట్రీ, పిగ్గరీలాంటి అనుబంధ వృత్తులకు లాంగ్ టర్మ్ ఫైనాన్షియల్ క్రెడిటు యివ్వాలనే నిర్ణయం తీసుకోబడింది. ముందు కాలములో అనుబంధ వృత్తులకు లాంగ్ టర్మ్ క్రెడిటు ప్రొవైడ్ చేయబడుతుంది. ఏదైనా అప్లికేషన్ పెట్టుకుంటే డిలే యిన్ ది డిస్పోజల్ అనే లోపం వుంది. మూడు నెలలవరకు ప్రొవైడ్ చేయలేకపోతున్నారు. లెంథీ ప్రొసీజరును షార్టెన్ చేయడం జరుగుతోంది. నెలరోజులలో యివ్వడం జరుగుతుంది. పోతే లాంగ్ టర్మ్‌గాని షార్టు టర్మ్ క్రెడిట్ గాని చిన్నవారికి దొరకడంలేదనే క్రిటిసిజం లేకపోలేదు. అందుకని ఎల్. ఎం. బి. లాంటి వాటినుండి వచ్చే డబ్బులో 50 శాతం స్మాల్ ఫార్మర్సుకు మార్జినల్ ఫార్మర్సుకు యివ్వాలని యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం 50 శాతం వారికి యివ్వడం జరిగిందని మనవిచేస్తున్నాము. స్మాల్ ఫార్మర్స్‌కు యికముందు అవసరమైతే 75, 80 శాతం యివ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను. షార్టుటర్మ్‌కుగాని లాంగ్ టర్మ్‌కుగాని రైతులు ఒకచోటనుండి మరొక చోటకు పోయే అవసరం లేకుండా రైతుకు కావలసిన ఎరువులు, పనిముట్లు ఒకే ఏజన్సీద్వారా పెట్టాలని ఫార్మర్సు సర్వీసెస్ సొసైటీస్ అని ఎక్స్‌పెరిమెంటల్‌గా పెట్టడం జరిగింది. నాలుగు జిల్లాలలో పెట్టాం. అది సక్సెస్ అయితే మొత్తం రాష్ట్రములో పెట్టడానికి వీలుంటుంది,

వ్యవసాయంమీద ఆధారపడే స్మాల్ ఫార్మర్సు, మార్జినల్ ఫార్మర్సు, వ్యవసాయ కూలీలు, వీకరు సెక్షన్స్ వీరందరిని కూడ యింటెన్సివ్ మెంబర్‌షిప్ డ్రైవ్ పెట్టి కో ఆపరేటివ్ ఫీల్డ్‌లోకి తీసుకురావడానికి ప్రభుత్వం చూస్తున్నది. సీజనల్ అగ్రికల్చరల్ ఆపరేషన్సుకు షార్టు టర్మ్, కేపిటల్ యిన్వెస్ట్‌మెంటుకు లాంగ్ టర్మ్ ఎంత ముఖ్యమో రైతు కష్టపడి పండించిన పంట మిడిల్‌మెన్ చేతిలో పడకుండా గిట్టుబాటు ధర రావడానికి చూడవలసిన అవసరం కూడ అంత వుంది. రైతులకు న్యాయమైన ధరకు ఫర్టిలైజర్సు, పెస్టిసైడ్స్ పనిముట్లు ప్రొవైడ్ చేయవలసిన అవసరం వుంది, దానికొరకు డి. సి. యం. ఎస్, మార్కెటింగ్ సొసైటీలు, స్టేటు లెవెలులో మార్కెటింగ్ ఫెడరేషన్ వుంది ఇంకా వాటిని స్ట్రెంథన్ చేసుకోవలసిన అవసరంవుంది. మార్కెటింగు సొసైటీస్ కేవలం మార్కెటింగు యాక్టివిటీస్ చేపట్టడమేగాదు, ప్రొడ్యూసింగ్ యాక్టివిటి చేపట్టాలి. అందుకని ఎస్. సి. డి. సి. సహాయముతో స్టేటు గవర్నమెంటు సహాయముతో పదికోట్లతో ఫెడరేషన్‌వారు వారి అనుబంధ ప్రొడ్యూసింగు యూనిట్సు పెట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. మార్కెటింగు ఫెడరేషను అయిదారు పండ్ల నాడు కోటి రూపాయల టర్నోవరుతో ఏర్పడింది. యీ నాడు 12 కోట్ల టర్నోవరుకు వచ్చి గత సంవత్సరము 50 లక్షల లాభం తెచ్చింది. ప్రజలకు కావలసిన నిత్య అవసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నవి. వాటిని అదపులో పెట్టి సరసమైన ధరలకు కల్తీ లేని సరుకులను కరక్టు వెయిట్స్‌తో అమ్మించాలని ప్రభుత్వం పాలసీగా పెట్టుకుంది. ఆ పాలసీని పురస్కరించుకొని రాష్ట్రం అంతా చైన్ అఫ్ కంజ్యూమర్ స్టోర్సు ఆర్గనైజ్ చేసి ఫైనాన్సియల్ ఎసిస్టెన్స్ ప్రొవైడ్ చేయగం జరుగుతుందని మనవి చేస్తున్నాను. దీనిని ప్రతి తాలూకాకు తీసుకుపోవాలని ప్రభుత్వ వుద్దేశం.

ఇప్పటికి 68 తాలూకాలు కవరు అయింది. మార్చిలోపల 84 తాలూకాలకు తీసుకుపోవాలని కావలసిన డబ్బు ప్రొవైడ్ చేయడం జరిగింది 1975-76, 76-77 యీ రెండు సంవత్సరాలలో మొత్తం తాలూకాలు కవరు అవుతాయని మనవి చేస్తున్నాను. జనరల్ పబ్లిక్‌కు కంజ్యూమర్ స్టోర్సు. ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు కోపరేటివ్ స్టోర్సు ఆర్గనైజ్ చేయడం, కాలేజీలలో చదువుకునే విద్యార్థులకు కంజ్యూమరు స్టోర్సు ఆర్గనైజ్ చేస్తున్నాము. ఎంప్లాయీస్ కొరకు కూడా కంజ్యూమర్ స్టోర్స్ ఆర్గనైజ్ చేయబడుతుందని మనవి చేస్తున్నాను. ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు నేను కలిసి సూపరుబజార్సు కంజ్యూమర్స్ స్టోర్సు వర్కింగు రెవ్యూ చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రజలకు కావలసిన వస్తువులను ప్రొడక్షన్ సెంటర్సు నుండి కొని దాచి యీ స్టోర్సు ద్వారా పంపకం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హరిజనుల, గిరిజనుల ల్యాండ్‌లెస్ పూర్ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి ఫీల్డ్ లేబర్ సొసైటీస్ రిజిస్టరు చేయడం జరిగింది. 15 వేల సొసైటీస్ వున్నవి. 90 వేల ఎకరాల బంజరు, లంక భూములు వున్నవి. 1973-74 లో 13 లక్షల ఫైనాన్సియల్ ఎసిస్టెన్స్ యివ్వడం జరిగింది. ఇకముందు 15 లక్షలు యివ్వడం జరుగుతుంది. ఫార్మర్సు సొసైటీస్, ఫీల్డు లేబరు సొసైటీస్ కలక్టివ్ ఫార్మింగు సొసైటీలలో చాలా సాధకబాధకాలు వున్న మాట వాస్తవం. కొన్ని చోట్ల సరిగా జరగడం లేదనే మాట, విమర్శ వుంది. వారి భూములు మరమ్మత్తు చేసుకోడానికి వ్యవసాయ పెట్టుబడులకు ప్రభుత్వం యిచ్చే

డబ్బు చాలని కారణం చేత వారు సబ్ లీజు చేయడం జరుగుతుంది. ఈ విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన సహాయం చేయడానికి మాజీ ఎం. ఎల్. ఏ. శివయ్యగారి అధ్యక్షతన కమిటీ వేయడం, వారు మన రాష్ట్రమే గాక యితర రాష్ట్రాలు తిరిగి ఒక చక్కటి రిపోర్టు యిచ్చారు, ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తున్నది. ఈ సొసైటీస్‌ను స్ట్రెంథన్ చేయడానికి ప్రభుత్వం ఎంత సహాయం చేయాలో అంత చేస్తుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మనం శ్రేయో రాజ్య స్థాపన మన ధ్యేయంగా పెట్టుకున్నాం. అది మన జాతీయ పాలసీ. అది రావాలంటే బలహీన వర్గాల సంక్షేమం జరిగి తీరాలి అది జరగని నాడు వెల్ఫేరు స్టేటు నిర్మాణం గాదు. బలహీన వర్గాలవారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడము కొరకు కష్టపడే వారికి నేరుగా ఫలితం అందడానికి మిడిల్ మెన్‌ను ఎలిమినేట్ చేసి కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు ద్వారా పైకి తీసుకురావాలని, రిక్షాపుల్లర్స్, టాక్సీ డ్రైవర్సు, లారీ డ్రైవర్సు ఎన్నో సొసైటీస్ రిజిస్టరు చేయించి ఫైనాన్సియల్ ఎసిస్టెన్స్ ప్రొవైడ్ చేయడం జరుగుతోంది. సాంఘికంగా, రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిన రజకులు, బార్బర్సు కొరకు ప్రత్యేకమైన సొసైటీస్ రిజిస్టరు చేయించి ఫైనాన్సియల్ ఎసిస్టెన్స్ ప్రొవైడ్ చేస్తున్నాం. వారి పనిముట్ల కొరకు యిప్పటివరకు 200 రూపాయలు యివ్వడం జరిగింది. కాని దానిని యిప్పుడు 350 రూపాయలకు పెంచడం జరిగింది. మిడిల్ మెన్‌ను ఎలిమినేట్ చేసే వుద్దేశముతో లేబరు కంట్రాక్టు సొసైటీలను ప్రారంభించడం జరిగింది. వారికి ఫైనాన్సియల్ ఎసిస్టెన్సు ప్రొవైడ్ చేస్తున్నాం. ఇంతవరకు పదివేల వరకు టెండర్సులేకుండా యివ్వడం జరిగింది, యిప్పుడు పాతిక వేల వరకు టెండర్స్ లేకుండా యివ్వడానికి ప్రభుత్వం ఆలోచనలో వుందని మనవిచేస్తున్నాను. సమాజములో దిక్కుమొక్కు లేకుండా వున్న స్త్రీలకొరకు వారికి వుపాధి కల్పించడానికి ఎన్నో సొసైటీస్ రిజిస్టరు చేయడం జరిగింది. వీకరు సెక్షన్సు కొరకు యిన్ని సొసైటీలు యిదివరకు ఎప్పుడు రిజిస్టరు చేయబడలేదు. రిజిస్ట్రేషన్‌తో పాటు యిదివరకు చాలా తక్కువ ఎసిస్టెన్సు వుండేది, యీ నాడు 50 లక్షలు ప్రొవైడ్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా యీ విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని మనవిచేస్తున్నాను వీకరు సెక్షన్సుకు సంబంధించి ఎవరైన మాకు సొసైటీ రిజిస్టరు చేయుమని ముందుకు వస్తే ఏ విధమైన ఆలస్యం లేకుండా బాధలు పెట్టకుండా రిజిస్టరు చేసి ఫైనాన్సియల్ ఎసిస్టెన్స్ కొరకు ప్రభుత్వానికి పంపించండి అని యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. నేను వెళ్ళిన చోటల్లా వీకరు సెక్షన్సుకు సంబంధించిన వాటిని రివ్యూ చేయడం జరుగుతుంది. చాలా మంది గౌరవ సభ్యులు వీకరు సెక్షన్స్ గురించి మాటలలో చెప్పడం గాదు, ఆచరణలో చూపించాలి, 50 లక్షలు చాలదు, యింకా పెంచాలి అన్నారు. సంతోషమైన విషయం. దాని గురించి ముందే మనవిచేశాను. ముఖ్యమంత్రిగారు కూడ సుముఖంగా వున్నారు. అవసరమైతే వీకరు సెక్షన్స్‌కు ఎక్కువ డబ్బు యివ్వాలని ప్రభుత్వ ఆలోచన వుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా నాగిరెడ్డిగారు, ఈశ్వరీబాయి గారు, హసన్‌గారు మిస్ ఎప్రోప్రియేషన్ గురించి చెప్పారు. యీ సందర్భంగా వారికి మనవిచేసేది యీ విషయానికి సంబంధించి

నంతవరకు ఎవరు చేసినా, ఎంత పెద్దవారు చేసినా, ఏ పార్టీవారు చేసినా, తన వారు పైవారు అనే విచక్షణం లేకుండా అందరి మీద కఠినమైన చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను పట్టుబడిన కేసుల్లో ప్రభుత్వం వితౌట్ ఫియర్ ఆఫ్ ఫేవర్ కఠినమైన చర్య తీసుకుంటుంది. అలాంటి కేసుల్లో నిర్భయంగా నిర్మొహమాటంగా యాక్షన్ తీసుకోవాలని మా ఆఫీసర్లకు చెప్పడం జరిగింది ప్రతి 15 రోజులకు ఒక సారి రిపోర్ట్సు తెప్పించుకొని రెవ్యూ చేయడం జరుగుతున్నది ఎక్కడైనా ఆఫీసర్లు యాక్షన్ తీసుకోవడములో డిలే చేసిన సందర్భాలు వుంటే దానికి ఎవరు రెస్పాన్సిబుల్ అయి వున్నారో వారి మీద యాక్షన్ తీసుకుంటామని మనవిచేస్తున్నాను. అంతేకాదు. వీటికి ప్రివెంటివ్ ఏక్షనుగా టైమ్‌లీ ఆడిట్ ఇన్‌స్పెక్షను చేయాలి అని ఉంది టైమ్‌లీ ఆడిట్ ఎవరయినా చేయకపోతే వారి పయిన చర్యలు తీసుకుంటున్నాను. ఈశాఖ నేను చేపట్టిన తరువాత ఎవరికి స్టే ఆర్డర్సు ఇవ్వలేదు. ఉన్న స్టేలు అన్ని వెకేట్ చేశాము. కలక్టర్సుకు రిజిస్ట్రార్సుకు కూడా స్టేలు వెకేట్ చేయాలని చెప్పాము. మిస్ అప్రాప్రియేషను జరిగిన చోట్ల నిర్భయంగా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని చెప్పాము. యీ మిస్ అప్రాప్రియేషను సందర్భంలో ప్రభుత్వం నిర్భయంగా నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుందని మనవి చేస్తున్నాను. రికవరి విషయంలో చాలా ప్రోగ్రెస్ ఉంది. కలక్టర్సుకు రిజిస్ట్రార్సుకు రికవరి చేయడంలో ఎవరయినా ఆలస్యం చేస్తే వారిపయిన కఠినమయిన చర్యలు తీసుకోవాలని చెప్పాను. తరువాత డి. సి. యమ్. యస్. గురించి రంగదాసుగారు చెప్పారు. నాగిరెడ్డిగారుకూడా చెప్పారు. డి.సి యం.యస్. గురించి తరో ఇన్‌వెస్టిగేషను జరుగుతోంది. కలక్టరు రిపోర్టులు వచ్చాయి. ఇంకా పోలీసు రిపోర్టులు రాలేదు ఆ రిపోర్టు వచ్చిన తరువాత పరిశీలించి బాధ్యులయినవారిపయిన కఠినంగా నిర్భయంగా చర్యలు తీసుకుంటాము. ఈ కోఆపరేటివ్ ఉద్యమము చాలా పవిత్రమయినది. ఈ కోఆపరేషనుద్వారా బలహీన వర్గాలకు సహాయం చేయాలి. స్మాల్ ఫార్మర్సును, వీకర్ సెక్షన్సును ఇంటెన్‌సివ్ మెంబర్‌షిప్ పెట్టి వారందరిని కోఆపరేటివ్‌లోకి తేవాలని ఉంది. ఇది నాన్ అఫిషియల్ మూవ్‌మెంటు, ప్రజల మూవ్‌మెంటు ప్రజల సహకారము, సభ్యుల సహకారములు కావాలి. నేను గౌరవ సభ్యుల సపోర్టు వారి గైడెన్సు ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ కట్ మోషన్సు విత్‌డ్రా చేసుకుని సభ్యులు యీ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. 7-30 p.m.

శ్రీ యం. నాగిరెడ్డి :—బలహీన వర్గాలకు సంఘాలు పెడుతున్నారు. రిక్షా పుల్లర్సుకు రిక్షాలు సప్లయి చేస్తున్నారు. బాంకులనుంచి లోన్సు కూడా ఇస్తున్నారు. కాని లోకల్‌గా పోలీసు సూపరింటెండెంటు వారికి ఇవ్వడం లేదు. పెద్దవారికి వారి కూతుళ్ల పేరనో మనుమరాలు పేరనో మైనర్సు పేరనో ఒక్కొక్కరికి 20-30 రిక్షాలు యిస్తున్నారు. ఈ విషయంలో హోం డిపార్టుమెంటు కో ఆర్డినేషను ఎలాగ ఉంది ? తరువాత లారీలు కూడా ఇస్తున్నారు. బాంక్సు లోన్సు ఇస్తున్నాయి. పదిశాతం ప్రభుత్వంనుంచి ఇచ్చే సహాయం ఎన్నిలారీలకు ఇచ్చారు ? మీరు ఇచ్చే డబ్బు తక్కువగా

ఉంది. వారికి అందడం లేదు. దానికి ఏమిచేస్తున్నారు? ఇంటర్ స్టేట్ లారీ ట్రాన్స్‌పోర్టు పర్మిటు లేకపోతే వారికి లాభంలేదు, టాక్సు ఎక్కువగా ఉంది. ఇంటర్ స్టేట్ లారీ ట్రాన్స్‌పోర్టు విషయంలో కో-ఆపరేటివ్ సెక్టారులో ఎంతమందికి ఇచ్చారు? ప్రయివేటు వారికి ఎంతమందికి ఇచ్చారు?

శ్రీ జె వెంగళరావు:—రిక్షా లైసెన్స్‌ల విషయంలో కలెక్టరుతో మాట్లాడాము. రిక్షా పుల్లర్స్‌కే ఇస్తున్నారు. ఒక గుంటూరులో మాత్రం ఇబ్బంది వచ్చింది. అది ప్రభుత్వం ఆలోచిస్తూంది. మీరు ఎందుకు అడిగారో నాకు తెలుసు. గుంటూరు విషయం ప్రభుత్వం పరిశీలిస్తూంది. లారి వారికి పది శాతం ఇస్తున్నారు. కాని చాసిస్ దొరకడం లేదు. అది ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు, కో-ఆపరేటివ్ మంత్రిగారు చూస్తున్నారు. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌పోర్టుకు పర్మిషన్ ఇచ్చేటప్పుడు కూడా వారికి ప్రిఫరెన్స్ ఇస్తున్నారు. తమరు బలహీన వర్గాలకు ప్రభుత్వం సహాయపడుతున్నది అన్నందుకు సంతోషం.

శ్రీ మహ్మద్ రజబాలి (ఖమ్మం):— మిస్ అప్రాప్రియేషన్ గురించి చర్యలు తీసుకుంటామన్నారు. వారు ఈ పోర్టిపోలియో స్వీకరించిన తరువాత యీ సంవత్సరకాలంలోను,వారు వచ్చిన మొదట్లోను స్పెసిఫిక్ చార్జెస్ చెప్పాము. వారిచ్చిన హామీ కూడా అమలు చేయడం లేదు ఖమ్మం డి. సి యం. యస్. గురించి అది. అదే కాకుండా రాష్ట్రం అంతాకూడా పదెనిమిది కేసులున్నాయి. ఇంతకాలమయినా అవి యింతవరకు ఎందుకు కప్పిపుచ్చారు?

శ్రీ బి. సుబ్బారావు:—72-73, 73-74 లో యీ డి. సి. యం. యస్. లాస్ లో ఉన్నాయి. యీ రెండు సంవత్సరాల నుంచి లాభంలో ఉన్నాయి. డి. సి. యం. యస్. గురించి ఇన్‌వేస్టిగేట్ చేస్తున్నారు. పోలీసు రిపోర్టు ఇంకా రాలేదు. అది వచ్చిన తరువాత ఎగ్జామిన్ చేసి బాధ్యతగల వారి పయిన చర్యలు తీసుకుంటాము. ప్రభుత్వం టాలరేట్ చేయదు. చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. యల్లారెడ్డి (ఇందుర్తి):—వ్యవసాయ పరపతి సంఘాలలో అధ్యక్షులు కార్యదర్శులు అప్పులుతెచ్చి వారే స్వాహా చేస్తున్నారు. వసూలు మాత్రం సభ్యులనుంచి చేస్తున్నారు. వారి ఆస్తులుకూడా జప్తుచేసి వసూలు చేస్తున్నారు. ఎవరిపేరు పయిన లోను ఉందో వారినుంచే వసూలు చేయాలికాని సభ్యులనుంచి వసూలు చేస్తున్నారు. దానిగురించి ఏమి చేస్తారు?

శ్రీ బి. సుబ్బారావు:—యీ విషయాలు ప్రభుత్వ నోటీసుకువస్తే చర్యలు తీసుకుంటాము. డబ్బు ఎవరిపేరుతో తీసుకుంటే వారే బాధ్యులు. ఎవరి పేరున లోను ఉంటె వారి నుంచి వసూలు చేయాలి. యీ బినామి లోన్స్ అరికట్టడానికి చెక్కు రూపంలో నేరుగా పార్టీకే పంపించాలనేది పెట్టాము. బ్యాంకుస్లలో లోను సాంక్షన్ అయితే ఆ పార్టీకి నీకు ఇంత సొమ్ము మంజూరయిందని ఇంటిమేట్ చేసే పద్ధతి ఉంది. గ్రామ సొసైటీలలో ఒక లిస్టు కూడా ఎవరెవరికి ఎంతడబ్బు మంజూరయిందో లిస్టు పెట్టాలనే నిబంధన కూడా ఉంది. ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోను యీ సిస్టము వుంది. తరువాత శ్రీనివాసులురెడ్డిగారు ఎలక్షన్స్ గురించి చెప్పారు. ప్రభుత్వం యీ ఎలక్షన్స్ ఆపి వారి మనుష్యులను వేయాలని

చు స్తుందన్నారు. అది సరయిందికాదు. టు టరమ్స్ అయిన తరువాత వారు ఎలిజిబిల్ కాదు. వెంటనే ఎలక్షన్సు జరిపించడానికి కొంత ఇబ్బంది ఉంది. యీ అసెంబ్లీలోనే ప్రభుత్వం అమెండుమెంటు తెస్తుంది. అమెండుమెంటు తెచ్చి వెంటనే ఎలక్షనులు జరిపిస్తాము.

శ్రీ కె. వి ఆర్. ఎస్. పద్మనాభరాజు (శృంగవరపుకోట) :- అధ్యక్షా, మిస్ ఎప్రోప్రియేషన్సు విషయంలో మంత్రిగారు తగు శ్రద్ధతో వారి డ్యూటీసును నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం బడ్జెటు సమావేశంలో లకవరపుకోట మార్కెటింగు సొసైటీ అధ్యక్షులు 2 లక్షల రూ.లు తినివేసారని నేను చెప్పాను. అప్పుడు వెంటనే సి. ఐ. డిని ఎంక్వయిరీకి పంపించారు. ఇప్పటికి 6, 7 రీమైండర్సు మినిస్టరుగారి దగ్గరనుంచి వెళ్లినా కూడా అక్కడున్నటువంటి డిపార్టుమెంటు అఫీషియల్సు చర్య తీసుకునే పరిస్థితి లేదు. అప్పుడే ఒక సంవత్సరం అయిపోయింది సి. ఐ. డి రిపోర్టు కూడా ఫైనలైజు కాలేదు. 2 లక్షల రూపాయలు తినేసినట్లు రికార్డులలో ప్రూవ్ అయినది. అయినా ఈవేళటివరకు ప్రోసిక్యూషను ఫైలు చేయని పరిస్థితులున్నాయి. అటువంటి వాటిలో మంత్రిగారు సరైనటువంటి ఆర్డర్సు పంపిస్తారా ? 7-40 p. m.

శ్రీ బత్తిన సుబ్బారావు :—గౌరవసభ్యులు ప్రభుత్వం నోటీసుకు తీసుకొని వచ్చిన వెంటనే అటు పోలీసువారికి ఇటు సివిల్ సైడువారికి వ్రాయడం జరిగింది. వారు యాక్షను తీసుకోనడం జరిగింది. సివిల్ సైడున అతని మీద దావా చేయడం డిక్రీ పొందడం జరిగింది. క్రిమినల్ సైడున పోలీసువారి దగ్గరనుంచి అతని మీద ప్రయిమాఫసీ కేసు లేదని రిపోర్టు రావడం జరిగింది. సివిల్ సైడున అతని ఆస్థిని పట్టుకొనడం, డిక్రీ పొందడం కూడా జరిగింది.

Sri Syed Hasan;-I appreciate the efforts of the Minister which are ·ull of zeal,zest and sincerity. This is a Cooperation Department,and it needs cooperation from the whole Department. The question is wehther the Minister is getting full cooperation fiom his Officers?

Next, whether the various Officers of his Department have the efficiency, drive and dynamism, as is needed by this Department?

శ్రీ బత్తిన సుబ్బారావు:--ప్రభుత్వం ఎంతో గట్టిగా చేస్తున్నది. పెద్దవారు మిస్ ఎప్రోప్రియేషను చేయకుండా చూస్తున్నాము. బలహీన వర్గాలవారికి ఆర్థికంగా సహాయం పడడానికి ప్రభుత్వం రెండు ప్రక్కలా పని చేస్తున్నదని మనవి చేసాను.

Sri Syed Hasan:—I do not agree with this. You do not have control on your own Registrar. He is not cooperating with you. You have issued orders for the transfer of a particular person on the basis of corruption. It was about two months back, but those instructions have been shelved and not impiemented. This goes to prove that you have no control over this man and the Department, and during the ffioce hours the Registrar is found on the race course.

* * * *

శ్రీ బత్తిన సుబ్బారావు :—ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్సును డిపార్టుమెంటల్ హెడ్స్ ఇంప్లిమెంటు చేయకపోవడం కాని అవి అమలు చేయకపోవడం కాని ఏమీ

**Expunged as orders by the Chair.

జరుగులేదు. అటువంటిది ఏదైనా ఉంటే మానోటీసుకు తీసుకొని వస్తే తప్ప కుండా యాక్షను తీసుకుంటాము.

శ్రీ డి. వెంకటేశం :—ఇప్పుడు అగ్రికల్చరల్ మార్కెటింగు సొసైటీలను తాలూకాలలో పెట్టాము ఈ తాలూకాలలో ఉన్నటువంటి పశు సంతలన్నింటిని ఈ మార్కెటింగు సొసైటీలకు మనం తీసుకున్న తరువాత పంచాయితీ బోర్డులలో ఏ మాత్రం అభివృద్ధి పనులు జరగడం లేదు. అటువంటప్పుడు యాక్టును అమెండు చేసి మళ్ళీ పంచాయతీలకు ఆ పశు సంతలను అప్పగించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :— మంత్రిగారు కోఆపరేషనుమీద చాలా పవిత్రమైన స్టేట్మెంటు ఇచ్చారు. చాలా ధన్యవాదాలు. లేబరు కాన్ట్రాక్టు సొసైటీలు రిజిస్టరు చేస్తున్నమాట వాస్తవం. అయితే డిపార్టు మెంట్సు కొందరు రేటుకు ఇచ్చినటువంటి ఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. ఏ డిపార్టుమెంటు దానిని రికగ్నైజు చేయడం లేదు. ఊరికే అప్లికేషను పడ వేస్తున్నారు. అటువంటివి నా దృష్టిలోకూడా ఉన్నాయి. నేను చాలా డిపార్టుమెంటులు చూసాను, వారు వాటిని ఇగ్నోరు చేస్తున్నారు. దీనిని ఇంప్లిమెంటు చేసే బాధ్యత కోఆపరేటివ్ మినిస్టరుగారికే కాకుండా ఎన్టైర్ క్యాబినెట్కు ఉందని మనవిచేస్తున్నాను. కాబట్టి అన్ని డిపార్టుమెంట్లకు ఇనస్ట్రక్షన్సు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఫీల్డు లేబరు కోఆపరేటివ్ సొసైటీలకు ఇప్పుడు ఒక సంవత్సరం లీజు మాత్రమే ఇస్తున్నారు. ఒక సంవత్సరం లీజువల్ల బయటనుంచి అప్పు తెచ్చుకోడానికి వీలులేదు. బ్యాంకులు ఇవ్వడంలేదు, ఎవరూ ఇవ్వడం లేదు. అందుచేత అవి అభివృద్ధి కావడం లేదు. అందుచేత ఆ లాండ్సు ఆ సొసైటీలకు ఎసైన్ చేయండి. లేకపోతే లాంగ్ లీజు అయినా ఇప్పించండి.

( Mr. Speaker in the Chair )

శ్రీ బత్తిన సుబ్బారావు :— లేబర్ కాన్ట్రాక్టు సొసైటీలకు కొన్ని డిపార్టుమెంట్లు సహాయం చేయని మాట వాస్తవం. అందువల్ల ఇకముందు ఎక్కడైనా కోఆపరేటివ్ బేసిస్లో రిజిస్టరు అయిన సొసైటీలకు తప్పకుండా ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్ని డిపార్టుమెంటులకు ఇన్స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. అవి అమలు జరిగేట్లు చూస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డరు సర్. మీరు వచ్చేముందు జరిగినటువంటి చర్చలలో కొన్ని అసభ్యకరమైన మాటలు ఉన్నాయి. కాబట్టి వాటిని ఎక్స్పంజ్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—తమరు ఇందాక చైర్లో లేరు. ఆ వర్డ్సును రికార్డునుంచి ఎక్స్పంజ్ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—రేపు చూస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సూపర్ బజార్లలో అవకతవకలు జరుగుతున్నాయని మీ దృష్టికి తీసుకొని వచ్చాము. మినిస్టరుగారు ఫైల్సుమీద వ్రాసిన తరువాత కూడా ఆ పని జరగడం లేదు. అటువంటప్పుడు అఫిషియల్సుయొక్క కోఆపరేషను మీకు ఉందా?

శ్రీ బత్తిన సుబ్బారావు :—కో-ఆపరేషను లేకపోవడం అనే ప్రశ్న లేదు. గవర్నమెంటు ఆర్డర్సు వేస్తే క్రింది ఉద్యోగస్థులు తప్పకుండా ఒబే చేస్తారు. చేయకపోతే మేము చర్య తీసుకుంటాము. వారు ఒబే చేస్తున్నారని కూడా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఎన్నికల విషయంలో కొన్ని మార్పులు చేయాలని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు 2 టరమ్సు కంటె ప్రెసిడెంటుగా ఉండడానికి వీలులేదని ఉంది. ఇప్పుడు ఈ మంత్రివర్గం మీద ప్రెషర్ తీసుకొని వచ్చి ఎన్నాళ్లు అయినా ఉండడానికి వీలు కల్పించాలని అంటున్నారని బయట అంతా అనుకొంటున్నారు. అది ఏమీ లేకుండా ఇంతకుముందు ఉన్నది ఉన్నట్లుగా చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు :—హైకోర్టు ఎలక్షను సెక్షను స్ట్రైక్ డౌన్ చేసింది. అది ఒక్కటే అమెండుమెంటు వస్తుంది. మిగతాది ఏమీ రాదు.

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, ఇపుడు కోపరేటివ్ డిపార్టుమెంటులో ఉన్న చిన్న ఉద్యోగులు, పెద్ద ఉద్యోగులు కొన్ని సొసైటీలలో బాగా డబ్బు కాజేసినందువల్ల వారిమీద యాక్షన్ తీసుకొని వారిని ట్రాన్స్ఫర్ చేసినా, వారు వెళ్లటానికి సిద్ధపడక ఇక్కడ కరపత్రాలద్వారా, పేపర్స్ ద్వారా హై అఫిషియల్స్‌ను మినిస్టర్స్‌ను లెక్క చేయకుండా ప్రచారం చేసే అలవాటు అయిపోయింది. హైదరాబాదులో ఇట్లాంటి సొసైటీలు 80, 90 పర్సెంట్ డబ్బు కాజేయబడ్డ సొసైటీలు, ఏమీ చేయకుండా ఉన్న సొసైటీలు ఉన్నవి. ప్రత్యేకంగా హైదరాబాదు కొరకు ఒక కమిటీని వేసి, ఇవన్నీ పరిశీలింపజేసి ఎందుకు యాక్షన్ తీసుకోకూడదు? ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెబుతారా?

శ్రీ బత్తిన సుబ్బారావు :—రంగదాస్‌గారు చెప్పిన విషయం గురించి వారు వేరే కాల్ఎటెన్షన్ ఇచ్చారు. అది రేపు వస్తుంది. రేపు సమాధానం చెబుతాను.

శ్రీ కె. రంగదాసు :—కాల్ ఎటెన్షన్ ఒక సొసైటీగురించి ఇచ్చాను. నేను జనరల్‌గా హైదరాబాదులోని సొసైటీలగురించి చెబుతున్నాను. వారి విషయంలో కమిటీ వేయవలసిందని చెప్పాను.

శ్రీ జె. వెంగళరావు .—కమిటీ ఎందుకు? అవసరం అయితే, ప్రత్యేకంగా వాటి కొరకు స్పెషల్ ఆఫీసర్స్‌ను వేసి ఎంక్వయిరీ చేయిద్దాము.

* శ్రీ డి. మునుస్వామి :—అధ్యక్షా, మత్స్యశాఖ పద్దుపైన సుమారు 11 మంది గౌ. సభ్యులు వారి అమూల్యమైన సలహాలు ఇచ్చారు. వారి సలహాలకు నా హృదయపూర్వకమైన వందనాలు సమర్పిస్తున్నాను గౌ. సభ్యులు శ్రీ ఎం. నాగిరెడ్డిగారు మాట్లాడుతూ కాకినాడ హార్బర్‌లో మెకనైజ్డు బోట్స్ నిలపటానికి స్థలం లేదని, చాలా ఓవర్ కౌడెడ్‌గా ఉన్నదని వెలిబుచ్చారు. వారికి నేను చాలా

సంతోషకరమైన వార్త వినిపిస్తున్నాను. ఈనెల మూడవ తేదీన కేంద్ర ప్రభుత్వం వారు విశాఖ హార్బర్ ను ఏర్పాటుచేసుకోవాలని 324 లక్షల రు.లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ చేసినారు. శాంక్షన్ చేయటమే కాకుండా, 50 లక్షల రు.లు రికరింగ్ గ్రాంటు ఇన్ ఎయిడ్ అనే మొత్తం క్రింద రిలీజ్ చేసినట్లు మన ముఖ్యమంత్రిగారికి యీ నెల మూడవతేదీన ఆర్డర్ వచ్చింది. ఇది యీ డిపార్టుమెంటుకు, ఇపుడు ఉన్న ప్రభుత్వానికి పెద్ద ఎఛీవ్ మెంటు అని చెబుతున్నాను. కాకినాడలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయిడానికి కూడా ఇంతవరకే చర్యలు తీసుకొన్నాము. ఈ మధ్యనే Pre-investment survey institute of India which is now residing at Bangalore, that is, Head office వారు వచ్చి సర్వే చేశారు. సర్వే చేసిన తర్వాత మన సి.ఇ రోడ్స్ అందు బిల్డింగ్స్ వారు ఇచ్చినసలహా మేరకు ఒక ప్లాను ఎప్రూవ్ చేసి సుమారు 30,35 లక్షల రూ.లకు ఎస్టిమేట్ వేసి సెంట్రల్ గవర్నమెంటువారికి పంపించారు. అది 74 సెప్టెంబరులో జరిగింది. దాని మీద తీవ్రమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటుంది. తొందరగా శాంక్షన్ చేయ వలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాము. ఈ మధ్యనే వరల్డుబ్యాంక్ టీమ్ కూడా వచ్చింది. అది 1-9-74 లో వచ్చింది. ఈ టీమ్ విశాఖపట్నం, కాకినాడ నిజామ్‌పట్నం, నర్సాపూర్ స్థలాలను చూశారు. ఆ స్థలాలు ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయటానికి చాలా అనుకూలమైన స్థలాలు అని వారు నిర్ణయించారు.

7-50 p.m. ఆ వచ్చిన టీము ప్రిలిమినరీ టీము Kolleru Development, New Fish farms; mechanised boats అనే విషయాన్ని కూడ వారు మాకు చెప్పారు. కాబట్టి దేవుడు మేలుచేస్తే తప్పకుండా ప్రపంచబ్యాంకు నుండి కొంత మొత్తం వచ్చి మనకు యీ ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటు చేసుకొనటానికి అవకాశం ఉంది. ఆ పని తప్పకుండా నెరవేరుతుందనే అభిలాష ఉంది. గౌ. సభ్యులు నాగిరెడ్డి గారు మెకనైజుబోట్స్‌కు ఇచ్చిన డబ్బు 8 లక్షల రూ.లు చిల్లర యీ పద్దులో తక్కువ అయినదని చెప్పారు. దానిని నేను ఒప్పుకుంటున్నాను. ఈ తూరి పద్దులో 1.90 లక్షలు మేము కొల్లేరు డెవలప్ మెంట్ కొరకు టోకెన్ ఎమౌంట్‌గా ఇచ్చాము. న్యూ ఫిష్ ఫారమ్స్ ఏర్పాటు చేయటానికి కొంత ఎమౌంట్ ఇచ్చాము. అందువల్ల మెకనైజు బోట్స్‌కు ఇచ్చే ఎమౌంట్ కాస్త తక్కువ చేసుకోవలసిన అవసరం ఏర్పడింది అని గౌ. సభ్యులకు మనవి చేస్తున్నాను. చాలా మంది సభ్యులు యీ టాంక్స్‌పైన పంచాయితీల సూపర్ విజన్ గురించి చెప్పారు. ఈ విషయంగురించి నేను పంచాయితీరాజ్ డిపార్ట్ మెంటు అధికారులతో, పంచాయితీరాజ్ మంత్రిగారితో చర్చించాను. దాని ఫలితం ఏమిటంటే పంచాయితీ రాజ్‌కు వచ్చే రెవిన్యూ పోగొట్టకుండా, ఫిషర్ మెన్ సొసైటీకి ఉండే హక్కు తొలగింపకుండా, మధ్యగా ఏదైనా ఒక మంచి సలహాను అనుసరించి ఒక రూలునో, జి.ఒ నో తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నాము. అది తొందరలో జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. గౌరవనీయ సభ్యులు సత్యనారాయణ గారు Provision of 4 lakhs of rupees for new fish farms is inadequate for production of seed అని చెప్పారు. న్యూ ఫిష్ ఫారమ్‌కు 4 లక్షలు ఇచ్చాము. ఓల్డ్ ఫిష్ ఫారమ్‌కు 3 లక్షలు ఇచ్చాము. మొత్తము 7 లక్షలు

ఇచ్చాము. ఇదే కాకుండా తుంగభద్రడామ్ దగ్గర అంటే కర్నాటక ప్రాంతానికి సంబంధించిన ప్రాంతంలో యీ సీడ్ ఏర్పాటు చేసుకొనటానికి జాయింట్ వెంచర్‌తో ఒక స్కీము ఉన్నది. అక్కడి నుండి మనం సీడ్ తీసుకోడానికి చాలా అవకాశం ఉన్నది. తీసుకొంటున్నాము కూడ. తూర్పు గోదావరి జిల్లాలో బాలభద్రపురంలో ఉన్నది—అది ఇదివరకు స్టేటు గవర్నమెంట్ స్వాధీనంలో ఉండేది. ఇపుడు కేంద్ర ప్రభుత్వం వారు తీసుకొన్నారు. ఇక్కడ కూడ మేము సీడ్ తయారుచేస్తున్నాము కాబట్టి సీడ్ విషయంలో యీ రాష్ట్రంలో ఎట్లాంటి కొరత లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. శ్రీమతి ఈశ్వరీబాయిగారు తమ ఉపన్యాసం ప్రారంభిస్తూ-మంత్రుల ఇండ్లకు చేపలు పోతున్నాయి, చేపలు దొరకడం లేదని చెప్పారు. చేపలు ఎవరికి ఉచితంగా ఇవ్వటం లేదు. చేపలు ఎవరు డబ్బు ఇస్తే వారికి ఇస్తున్నారు. ప్రత్యేకంగా డైరక్టర్ ఆఫ్ ఫిషరీస్ డిపార్ట్‌మెంటులో సేల్స్ సెక్షన్‌లో ఉదయం రెండుగంటలు, సాయంత్రం 2 గంటలు చేపలు విక్రయానికి మేము ఏర్పాట్లు చేశాము. ఫిషింగ్ కార్పొరేషన్ వారు బేగంబజారులో చేపలు విక్రయానికి సదుపాయాలు చేశారు. కాబట్టి గౌ. సభ్యులు ఎట్లాంటి కష్టాలు లేకుండా చేపలు తెచ్చుకోటానికి వీలు ఉన్నది. ఉచితంగా ఎవరూ ఇవ్వరు. శ్రీనివాసులురెడ్డి గారు యీ పద్దులో నైలాన్ విషయంలో మీకు సబ్సిడీ చాలా తక్కువ కనపర్చారు అని చెప్పారు. దీనికి నేను ఒక మాట సెలవిస్తున్నాను. ప్రత్యేకంగా యీ మత్స్య శాఖకు ఇచ్చిన డబ్బు చాలా తక్కువ. అది ఒప్పుకోకతప్పదు. ఎందుకంటె వనరులుబట్టి కేటాయించవలసిన డబ్బు అంతే. ఇంకా ఎక్కువ డబ్బు కేటాయిస్తే చాలా సంతోషమే. ఈ సందర్భంలో చిన్న సామెత చెబుతాను. **Cut the coat according to cloth.** మీరు యీ పద్దులో రిసీట్స్ సంఖ్య చూడండి. మనం ప్లాన్ క్రింద, నాన్‌ప్లాన్ క్రింద ఎంత వెచ్చిస్తున్నాము అన్నది చూసినట్లయితే మనం ఇచ్చినటువంటి డబ్బు సద్వినియోగ పరచుకొని యీ శాఖను అభివృద్ధి చేసుకొనటానికి ఎంతైనా కృషిచేయవలసిన అవసరం యీ ప్రభుత్వం మీద ఉన్నది. ఆ కృషికి తగు సలహాలు ఇచ్చే సభ్యులమీద కూడ దాని అభివృద్ధి ఆధారపడి ఉన్నది. శ్రీనివాసులు రెడ్డిగారు నైలాన్ చక్కగా దొరకటం లేదని సెలవిచ్చారు. ఆంధ్ర ఫిషర్‌మెన్ సెంట్రల్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్, ఆంధ్ర ఫిషర్‌మెన్ సెంట్రల్ కోపరేటివ్ కాకినాడ, ఫిషర్‌మెన్ కార్పొరేషన్—యీ మూడు సంస్థలు యీ నైలాన్ ప్రతి జిల్లాలో ఒక డిపో ఏర్పాటుచేసి పంచటానికి ప్రయత్నం జరుగుతున్నది. ఈ ప్రయత్నం దాదాపు అన్నీ ఫైనలైజ్ అయినవి. ఈ డిపోలు ఏర్పాటుచేసి సక్రమంగా విక్రయానికి వచ్చినపుడు—యీ నైలాన్ దొరకటం అన్నది కష్టంగా ఉండదు. ఈశ్వరీబాయిగారు యీ డిపార్ట్‌మెంట్‌లో 10 పర్సెంట్ ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి సంబంధించిన వారికి ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం ఉన్నదని చెప్పారు. దానికి సంబంధించి జి.ఓ. 184 జి. ఎ. డి. డేటెడ్ 27-1-70 ఉంది. ఆ జి.ఓ. ప్రకారం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్—వారికి సంబంధించినటువంటి యీ రిజర్వేషన్ 10 పర్సెంట్ తప్పక జరిగినది. అయితే విచారకరమైన విషయం ఏమిటంటే-ఆరేడు సంవత్సరాలనుండి యీ డైరక్టు రిక్రూట్‌మెంట్ మనం చేయలేక పోయాము కాబట్టి యీ పర్సంటేజ్

ఇంప్లిమెంట్ చేయలేక పోయాము. ఇపుడు వచ్చే వేకెన్సీస్‌లో తప్పకుండా యీ 10 పర్సెంట్‌ను అమలు పరుస్తామని గౌ. సభ్యురాలికి మనవిచేస్తున్నాను. 8-00 p.m. ఈశ్వరీబాయిగారు, లక్ష్మణరావుగారు, అప్పుడు దొరగారు మొదలగు సభ్యులు అంతా ఫిషర్ మెన్ కమ్యూనిటికి కొన్ని సోషల్ ఎమినిటీస్ కలిగించాలని చెప్పారు. ప్రస్తుతానికి ఫిషర్ మెన్ కమ్యూనిటికి — It will come under backward list. మన రాష్ట్రంలో సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు డీల్ చేస్తున్నటువంటి యాక్టివిటీస్‌లో 25 పర్సెంట్ బాక్‌వర్డు క్లాస్ వారికి ఎమినిటీస్ యిస్తున్నాము. కాబట్టి ఈ ఎమినిటీస్ వారికికూడ వర్తించేటట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద యున్నది. అదికూడ మేము చూస్తున్నాము. కాని దీనిని సక్రమంగా వారు ఉపయోగించుకోలేక పోతున్నారు. మమ్మల్ని ఎస్. టి. కమ్యూనిటిలో చేర్చినట్లయితే వారికి యిచ్చే వసతులన్నీ మాకుకూడ యివ్వడానికి అవకాశం ఉంటుందని వారు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు. (యింటరప్షన్) ప్రత్యేకంగా శాసనసభ్యులు ఈ కమ్యూనిటికి చెందిన గౌరవసభ్యులు శ్రీ సత్యనారాయణ గారు, లక్ష్మణరావుగారు ఈ విషయంలో తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ మధ్యనే మన ముఖ్యమంత్రిగారు సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాశారు. ఇప్పటికి తెలిసిన వార్త. దృఢమైన వార్తకాదు అనుకోండి. పార్లమెంటు ఎదురుగా బిల్లు యున్నది అని, ఆ బిల్లులో ఈ కమ్యూనిటీస్‌ను ఎస్. టి కమ్యూనిటీస్‌లో చేర్చాలనే ప్రతిపాదన ఉన్నదని తెలిసినది. ఒకవేళ అది జరగకపోయినా ఈ ప్రభుత్వమే వారిని ఎస్. టి. కమ్యూనిటీలో చేర్చేందుకు కృషి తప్పకుండా చేస్తుందని ఈ సభకు మనవిచేస్తున్నాను. మిత్రులు లక్ష్మణరావుగారు యింకో విషయాన్ని దృష్టికి తీసుకువచ్చారు. తీర ప్రాంతంనుంచి పట్టణానికి 7 కిలో మీటర్లు, 8 కిలో మీటర్స్ దూరంలో ఉన్న చేపల వారియొక్క నివాస స్థలాలన్నీ బాక్‌వర్డు ఏరియా క్రిందకి తీసుకువచ్చి, వారికి బాక్‌వర్డు ఏరియాస్‌లో ఏ ఫెసిలిటీస్ కలిగిస్తారో అన్నీ వారికి కలిగించాలని చెప్పారు. ఈ విషయాన్ని మొట్టమొదట మేము స్టేట్ ప్లానింగ్ కమిటి దృష్టికి తీసుకురావాలి. తీసుకువచ్చిన తరువాత, వారు పరిశీలించిన తరువాత ప్రభుత్వం ఫైనల్ డెసిషన్ తీసుకోడానికి అవకాశం ఉంటుంది. గౌరవ సభ్యులు రాజశేఖర రెడ్డిగారు ఆలంపురంలో తుంగభద్రానదిలో దాటేనాడు పడవలను మత్స్య శాఖ వారు నడుపుతున్నారు. వారిపైన పంచాయితీ వారు సుంకం వేస్తున్నారని, అటువంటి సుంకం వేయకుండా వారికి ఏదైనా సహాయం చేయవలసిందిగా కోరారు. ఆ విషయాన్ని తప్పకుండా మేము పరిశీలన చేసి వారికి కావలసిన సదుపాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు శ్రీనివాసులురెడ్డిగారు పులికేట్ సరస్సు గురించి చెప్పారు. పులికేట్ సరస్సులో 2/3 భాగం తమిళనాడు వారికి చేరి యున్నది. దీనిలో ఉండే రొయ్యలు చేపలు ఎక్స్‌ప్లాయిట్ చేయవలసిన అవసరం ఎంతో యున్నది. దీనిని గురించి యిన్‌వెస్టిగేషన్ చేసి తొందరగా రిపోర్టు యివ్వమని అడిగాము. రిపోర్టు తయారు అవుతున్నది. రిపోర్టు తయారైన వెంటనే తమిళనాడు గవర్నమెంటుతో సంప్రదించి ఫైనల్ ఆర్డర్స్ తీసుకోడానికి వీలు ఉంటుంది. తప్పకుండా ఈ విషయంలో జాగ్రత్తపడి కావలసిన చర్య తీసుకుంటామని

గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. మిత్రుడు శ్రీనివాసులురెడ్డిగారు యింకో విషయం చెప్పారు. వారు సభలో లేరు. వారికి ఉండే రుచిని చెప్పారు.

Mr. Speaker:—Here is an announcement. The remarks passed by Smt. Sarojini Pulla Reddy and Sri Syed Hasan against each other are expunged from the proceedings

శ్రీ డి. మునుస్వామి :—సి. వి. కె. రావుగారు ఒక చిన్న సజెషన్ యిచ్చినారు. మేము ఈ సభలో చెప్పిన విషయాలన్నీ మీ డిపార్టుమెంట్ ఏర్పాటు చేసే కన్‌సల్‌టేటివ్ కమిటీస్‌లో తీసుకువచ్చి, అక్కడకూడ బాగా చర్చించి డిపార్టుమెంట్ అభివృద్ధికి కృషి చేయవలసిందిగా వారు కోరారు. వారికి నా ధన్యవాదాలు. ఈ కట్ మోషన్స్ అన్నీ విత్ డ్రా చేసుకొని ఏకగ్రీవంగా ఈ పద్దును పాస్ చేయవలసిందిగా సభ్యులను ప్రార్థిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆంధ్రలో బోట్స్ ఉన్నాయి. ఒక లక్ష రూపాయలు యిస్తున్నారు. రూ. 40,000 సబ్సిడీ యిచ్చేలాగా ఉన్నారు. ఇక్కడ బోట్స్ లేవు ఫామిలీస్ ఉన్నాయి, ఆ ఫామిలీస్‌కు సహాయం చేస్తే బాగా ఉంటుంది.

శ్రీ జె. వెంగళరావు :—ఆంధ్రలో సముద్రం ఉన్నది. తెలంగాణాలో సముద్రం లేదు. బోట్ ఎలా వస్తుంది ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అదే అడుగుతున్నాను. ఇక్కడ బోట్స్ లేవు. కాబట్టి వారి ఫామిలీస్‌కు సహాయం చేసినట్లయితే బాగా ఉంటుందని చెపుతున్నాను. నైలాన్ దారానికి వారిదగ్గర హెవిగా చార్జి చేస్తున్నారు. ఆ ఫెసిలిటీస్ యిక్కడ లేవుకాబట్టి వారికికూడ సహాయం చేయాలి. హౌస్ సైట్స్‌కూడ వారికి యివ్వాలని చెప్పాను. ఆ విషయం చెప్పలేదు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :— మంత్రిగారు సమాధానం చెపుతూ వైజాగ్ పోర్టుకు రూ. 4 కోట్లో, 3 కోట్లో వస్తున్నాయి, సంతోషం అన్నారు. అది ఇన్నర్ పోర్టు డెవలప్ చేస్తాము అన్నారు. దానికొరకా ? ఇక్కడ ఫిషింగ్ 50 కోట్లకంటె ఉండడానికి వీలుకాదని ఉన్నది. దీనివల్ల అది పెరుగుతుందా ? 200 మంది ట్రెయిన్డ్ పర్సనల్ ఉన్నారు. రు. 8.5 లక్షలు కేటాయించినారు. దానికి వచ్చేది 5 మాత్రమే బోట్స్ వస్తాయి, ఇప్పుడు ఉన్న ధరలబట్టి. దానికి ఏమి ఏర్పాటు చేస్తున్నారు ? కాకినాడ ఒకటి చెప్పినారు. నిజామ్‌పట్టణం ఇవన్నీకూడ దీనిలో అభివృద్ధి చేయాలి అన్నారు. ఫిషింగ్‌కొరకు కాకినాడలో యిప్పటికే ఎక్కువ అయిపోయి, చేపలు లేకుండా అయిపోయినాయి. చేపలు, రొయ్యలు అన్నీ ఎక్కువ పట్టడంచేత, ఏరియా ఆఫ్ ఆపరేషన్ ఎక్కువ అయ్యేటప్పటికి అయిపోయినాయి.

శ్రీ జె. వెంగళరావు :—సి.వి.కె. రావుగారిని అడిగి తెలుసుకోండి. అయిపోయినాయో, ఉన్నాయో, లేదో.

శ్రీ మహమ్మద్ రజబాలీ :—సి.వి.కె. రావుగారిని వెంగళరావుగారి మంత్రివర్గంలో ఎప్పుడు చేర్చుకున్నారు, వారు సమాధానం చెప్పడానికి ?

శ్రీ ఎం. నాగిరెడ్డి :—సి.వి.కె. రావుగారిని మేము అడగమనలేదు. వారు వాక్ అవుట్ చేసి వెళ్లిపోయారు. నిజామ్‌పట్టణం మిగతా ముఖ్యమైన రేవులలో ఫిషింగ్‌కు అవకాశం ఏర్పాటు చేస్తున్నారా? వైజాగ్‌లో 50 కంటె ఎక్కువ పెంచుతారా? అదికూడ చెప్పాలి. 200 మంది ట్రెయిన్డ్ పర్సనల్‌కు ఏమి యివ్వబోతున్నారు?

శ్రీ సి. దాస్ (సత్యవేడు ఎస్.సి.) :—తడలో కప్పలు, రొయ్యలు, టిన్‌లో పాక్‌చేసి ఎగుమతి చేస్తున్నారు. ఇప్పుడు అది నిలిపివేసినారు. దానికి యిచ్చిన డబ్బు అంతా ప్రైవేటు పార్టీ కాజేయడంవల్ల నిలిపివేశారు. బిల్డింగ్ యున్నది, మెషినరీ యున్నది. ముఖ్యమంత్రిగారు, చేపలమంత్రిగారు కృషి చేసి ఆ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని ప్రభుత్వం నడిపేదానికి ప్రయత్నిస్తుందా?

శ్రీ డి. వెంకటేశం:—పులికాట్ లేక్ విషయంగా 1967 సంవత్సరం నుంచి మద్రాసు ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని చెపుతున్నారు. దీని గురించి యిదే సమాధానం వస్తున్నది. ముఖ్యమంత్రిగారు, కాన్‌స్టిట్యూట్ చేయునటువంటి కార్పొరేషన్స్‌లో రిటైర్డు ఆఫీసర్స్‌ను వేయనని హామీ యిచ్చారు. ఫిషరీస్ కార్పొరేషన్స్ స్టార్టుచేసిన తరువాత రిటైర్డు పర్సన్‌ను అప్పాయింట్ చేశారు. ఈ విధంగా కాంట్రడిక్ట్ చేస్తూ ఉంటే ఏమి బాగా ఉన్నది?

శ్రీ జె. వెంగళరావు : — అప్పాయింట్‌మెంట్ కాదు. చైర్మన్‌ను నామినేట్ చేసేది. అప్పాయింట్‌మెంట్‌కు దీనికి సంబంధంలేదు.

శ్రీ డి. వెంకటేశం:—రిటైర్డుకు ఆఫీసర్స్‌ను వేయవలసిన అవసరం లేదు. మేము వేయము అని చెప్పిన హామీలు ఉన్నాయి. కార్పొరేషన్స్‌లో చైర్మన్స్‌గా వేసే అవకాశం తీసుకుంటున్నారా?

శ్రీ జె. వెంగళరావు:—కార్పొరేషన్‌కు గవర్నమెంట్ అప్పాయింట్‌మెంట్‌కు సంబంధం ఏమిటి?

8-10 p.m. శ్రీ యం. మునుస్వామి:—మిత్రులు దాస్‌గారు చెప్పిన విషయం గురించి, మేము యీ మధ్యనే ఫిషింగ్ కార్పొరేషన్‌కు ఆర్డర్స్ ఇచ్చాము. ఆ తడ ఇన్‌స్టిట్యూట్‌ను వారుచేపట్టి అక్కడ సరిచేయాలని వారికిచెప్పాము. నాగిరెడ్డిగారు చాలా ప్రశ్నలు వేశారు. 200 మంది ట్రెయిన్డ్, మెకనైజు వారికి ఏమి కలగజేస్తున్నారు, ఇచ్చిన 8 లక్షల చిల్లర 6 కోట్లు సరిపోతుంది అన్నారు. సాధ్యమైనంతవరకు వారికి ఉద్యోగాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈశ్వరీబాయమ్మగారు వారికి ఇళ్లస్థలాలు యివ్వమని, ఇతర సదుపాయాలు కల్పించమని చెప్పారు. ఈ మధ్యనే నిజామాబాదు జిల్లాలో నా చేతులతో నేను స్వయంగా యీ కమ్యూనిటీకి చెందినవారికి బంజరు భూముల పట్టాలు యిచ్చాను. సాధ్యమైనంతవరకు, ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ, ప్రభుత్వం వారికి తప్పకుండా సహాయం చేస్తుందని మనవిజేస్తున్నాను.

శ్రీ యస్. వెంకట్రామరెడ్డి :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా సూచనలు చేశారు. వాటినన్నింటినీ దృష్టిలో వుంచుకుని, మా కార్యక్రమాలు రూపొందిస్తూ, అమలు జరుపుతామని మనవిజేస్తున్నాను.

చాలామంది గౌరవసభ్యులు హాస్పిటల్‌లో మందులు తక్కువగా ఉన్నాయని చెప్పారు. పెద్ద హాస్పిటల్స్‌కు సంవత్సరానికి రు. 2500 ల చొప్పున, చిన్న హాస్పిటల్స్‌కు—పి.వి.డిస్, యం.వి.డిస్‌కు రూ. 1200 ల చొప్పున ఇస్తున్నాం. ఇతర హాస్పిటల్స్‌కు రు. 700 ల చొప్పున ఇస్తున్నాం. గత నాలుగు సంవత్సరాల అంకెలు చూస్తే, దీనికి సంబంధించి, ప్రతి సంవత్సరం మూడు లక్షల చొప్పున ఎక్కువచేస్తూ రావడం జరుగుతున్నది. మనవద్ద లైవ్ స్టాక్ పాప్యులేషన్ 51.7 మిలియన్ ఉన్నది, హ్యూమన్ పాపులేషన్ 43 వున్నది. మన ఫైనాన్షియల్ రిసోర్సెస్ దృష్ట్యా చూస్తే యింత సంఖ్యకు హెల్త్ విషయం చూడడం అంటే చాలా కష్టసాధ్యమైన విషయం. కొద్దిపాటిగా దీనిని హెచ్చు చేయాలన్నప్పటికీ లక్షల రూపాయలు అవుతుంది. అందుకొరకు పంచాయితీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుంచి ఈ హాస్పిటల్స్‌కు మందులు సరఫరా చేయడంకొరకు డిపార్టుమెంటువారిని, పంచాయితీరాజ్‌వారిని పర్స్యూ చేసి. రూ. 500 లు ప్రతి హాస్పిటల్‌కు యివ్వవచ్చునని ఆర్డర్స్ యిస్యూ చేయడం జరిగింది.

ఇంక, మాంసం, గుడ్లు, పాలు కావాలన్నప్పుడు కాటిల్ డెవలప్‌మెంట్ చాలా ముఖ్యమైనది. ప్రత్యేకంగా స్మాల్ ఫార్మర్స్‌కు, మార్జినల్ ఫార్మర్స్‌కు, వీకర్ సెక్షన్స్‌కు ఎక్కువ అవకాశం కల్పించాలని ఆవిధంగా కాటిల్ డెవలప్‌మెంటు చేయడంకొరకు మేము కార్యక్రమాలు రూపొందించుకుంటున్నాము.

లైవ్ స్టాక్ ఫారమ్స్ విషయం వచ్చినప్పుడు ఒక సంతోషకరమైన విషయమేమంటే—యీమధ్యనే ఇండో-స్విస్ ప్రాజెక్టు ఒకటి, దాని ఎగ్రిమెంటుపైకూడ సంతకం చేయడం జరిగింది; 75 లక్షల ఖర్చుతో ఆ ప్రాజెక్టు విశాఖజిల్లాలో ప్రారంభించబడుతున్నది. త్వరలోనే కార్యక్రమం మొదలు పెట్టబోతున్నారు. అలాగే ఇండో-డానిష్ ప్రాజెక్టు ఒకటి—బనవాసి ఫారమ్—75 లక్షల ఖర్చుతో, ఎక్స్‌పర్టు టీమ్ వచ్చింది. ఎగ్రిమెంటుపై యింకా సంతకం కావాలి. అలాగే బనవాసిలో ప్రొజనీటెస్టింగ్ స్కీము, రూ. 40 లక్షల ఖర్చుతో చేస్తున్నాం. సెంట్రల్లీ స్పాన్సర్డు స్కీము. లామ్‌లో ఒక లాక్టేషన్‌లో 2 వేల లీటర్సు పాలు యిచ్చే ఆవును పెంపొందించాలని అక్కడ కార్యక్రమం మొదలుపెట్టడం జరుగుతున్నది. స్టేట్ గవర్నమెంట్ కంట్రోలులో 10 ఫారమ్స్ ఉన్నాయి. అందులో 1400 పశువులు ఉన్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్యూర్ ముర్రా బ్రీడ్ కావాలంటే యివాళ ఇవ్వలేని పరిస్థితిలో వున్నాం. ఆ దృష్టితో యిప్పుడు కొత్తగా కొన్ని ఫారమ్స్ పెట్టాలని ఆలోచిస్తున్నాం. ఈ మధ్యనే అశ్వారావుపేటలో గవర్నమెంటు లాండ్ వుంటే, మహబూబ్‌నగర్‌లో కూడ గవర్నమెంటు లాండ్ ఉన్నది, అక్కడకూడ ప్యూర్ బ్రీడ్ డెవలప్‌చేసి ప్రజలకు అందుబాటులో వుంచాలని కార్యక్రమం చేబడుతున్నాం.

ఇది గాకుండా ఐ. సి. డి. బ్లాక్సు గూర్చి మనవిజేస్తున్నాను. ఇదివరకు 3 బ్లాక్సు వున్నాయి, 410 సెంటర్సుతో. అదేగాక, పోయిన సంవత్సరం 4 సెంటర్సు పెట్టాము. దానిలో 325 సబ్-సెంటర్సు వస్తున్నాయి. ఈ మధ్యనే ఢిల్లీలో డెయిరీకి సంబంధించి ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్స్ జరిగింది. అందులో అంతా దీని గురించి అంగీకరించారనే సంతోషకరమైన వార్త సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇంక, కీ విలేజెస్ స్కీమ్సుకూడా ఉన్నాయి. ఇంటెన్సివ్ కాటిల్ డెవలప్‌మెంట్ స్కీమ్సు చిన్న ఏరియాస్‌లో ఆపరేట్ చేస్తున్నాం. ఈ మధ్యనే స్పెషల్ స్కీమ్సు క్రింద పది స్కీమ్సు ఇవ్వడం జరిగింది. అదనంగా యీ సంవత్సరం కూడా ఇస్తున్నారు.

పౌల్ట్రీ డెవలప్‌మెంటు విషయమున్నది. ఈ కార్యక్రమాలు చూడడానికి చిన్నవిగా కనబడినప్పటికి, సామాన్యప్రజలందరికీ అనుగుణంగా, అధికలాభాలను సమకూర్చేవిధంగా కార్యక్రమాలు తీసుకుంటున్నాం. అయితే, గుడ్డు ధర తగ్గిపోతున్నది, ఫీడ్ ధర పెరిగిపోతున్నదనే విషయంకూడా ఉంది. ధరలను స్థిరీకరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కార్పొరేట్ సెక్టర్‌లోగాని, లేక ఎగ్ మార్కెటింగ్ ఫెడరేషన్ – సెంటర్ లెవెల్‌లో లేదు కాబట్టి – ఆ విధంగా ఏర్పాటుచేసి అటువంటి చర్యలద్వారా ధరలను స్థిరం చేయడానికి ఆలోచిస్తున్నాం.

షీప్ డెవలప్‌మెంట్ గురించి చెప్పాలంటే– యీ మధ్యనే మా కన్‌సల్టేటివ్ కమిటీ మెంబర్సును, ఇతర సభ్యులను మామిడిపల్లి ఫారమ్‌కు తీసికెళ్ళాం. అక్కడ వారు స్వయంగా చూశారు. అది అక్కడ మన పరిస్థితులకు అనుగుణముగా రూపొందుతున్నది. ఇంకా రెండు పెద్ద ఫారమ్స్ అనంతపూర్‌లో, మహబూబ్‌నగర్‌లో వున్నాయి. ఈ ఎగ్జోటిక్ కారిడర్ బ్రీడ్‌ను ఎక్కువగా పెంపుదలచేసి రైతులకు పంచిపెట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే ఈ 1974 డిశంబర్ ఎండ్‌కి 70 వేల గొర్రెలను పేదవారికి అప్పుక్రింద యిప్పించడం జరిగింది. మిల్చ్ కాటిల్ గురించి కూడా గౌరవసభ్యులు చెప్పారు. 5 వేల పశువులు సన్నకారు రైతులకు, బీదవారికి, వ్యవసాయ కూలీలకు యివ్వడం జరిగిందని మనవిజేస్తున్నాను.

